بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَ الَّذِیۡ بَعَثَ فِی الۡاُمِّیّٖنَ رَسُوۡلًا مِّنۡهُمۡ یَتۡلُوۡا عَلَیۡهِمۡ اٰیٰتِهٖ وَ یُزَکِّیۡهِمۡ وَ یُعَلِّمُهُمُ الۡکِتٰبَ وَ الۡحِکۡمَۃَ ٭ وَ اِنۡ کَانُوۡا مِنۡ قَبۡلُ لَفِیۡ ضَلٰلٍ مُّبِیۡنٍ ۙ﴿۳﴾

అనువాదం: నిరక్ష్యరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ భోదించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడి వుండిరి.

**(జుముఅ: 03)**

**సంపుటి: 11. సంచిక : 10-11. సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్ , ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్. వార్షిక చందా: 600/-రూ॥**
**తేది: 05- 12 మార్చి 2026 క్రీ, శ. 15-22 రమజాన్ 1447 హి,ఖ. 05 - 12 అమాన్ 1405 హి, శ.**

## మహా ప్రవక్త (స) ప్రవచనాలు : మసీహ్ ఆగమనం, ఇమాం మహ్ది రాకడ, ఇస్లాం ధర్మ పునరుద్ధరణ శుభవార్త.

قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡهِ وَسَلَّمَ وَالَّذِیۡ نَفۡسِیۡ بِیَدِهٖ لَیُوۡشِکَنَّ اَنۡ یَّنۡزِلَ فِیۡکُمُ ابۡنُ مَرۡیَمَ حَکَمًا عَدۡلًا فَیَکۡسِرَ الصَّلِیۡبَ وَیَقۡتُلَ الۡخِنۡزِیۡرَ وَیَضَعَ الۡجِزۡیَۃَ وَیَفِیۡضَ الۡمَالُ حَتّٰی لَا یَقۡبَلَهٗ اَحَدٌ حَتّٰی تَکُوۡنَ السَّجۡدَۃُ الۡوَاحِدَۃُ خَیۡرًا مِّنَ الدُّنۡیَا وَمَا فِیۡهَا۔ **(సహి బుఖారి, అధ్యాయం 13, కితాబుల్ అన్బియా, బాబ్ నుజూలే ఇసా బిన్ మరియం )**

**అనువాదం:** ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: నా ప్రాణాలు తన అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! అతి త్వరలోనే మీలో ఇబ్నే మరియం న్యాయబద్ధుడైన ధర్మకర్తగా మీలో అవతరించును. అతడు సిలువను పగలగొట్టును, పందులను వధించును. జిజయాను రద్దు చేయును. ధనమును ఎంతగానో పంచిపెట్టును కాను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారు. వారిలో కాలంలో ఒక సజ్దా (సాష్టాంగము ) ఇహపరలోకాలకు అత్యంత శ్రేష్టమైనదై యుండును.

عَنۡ اَبِیۡ هُرَیۡرَۃَ عَنِ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡهِ وَسَلَّمَ قَالَ یُوۡشِکُ مَنۡ عَاشَ مِنۡکُمۡ اَنۡ یَّلۡقٰی عِیۡسَی ابۡنَ مَرۡیَمَ اِمَامًا مَّهۡدِیًّا وَحَکَمًا عَدۡلًا فَیَکۡسِرَ الصَّلِیۡبَ وَیَقۡتُلَ الۡخِنۡزِیۡرَ وَیَضَعَ الۡجِزۡیَۃَ وَتَضَعَ الۡحَرۡبُ اَوۡزَارَهَا۔ **(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పేజి 411)**

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ఎవరైతే ఆ సమయం వరకు సజీవంగా ఉంటారో వారు ఈసా బిన్ మరియంను కలుసుకుంటారు. వారే ఇమాం మహ్ది మరియు న్యాయబద్ధమైన ధర్మకర్త కూడ. (అనగా ముస్లిం సమాజంలోని వర్గాల మధ్య ఉన్నటు వంటి సమస్యల పరిష్కారం కొరకు న్యాయబద్ధమైన తీర్మాణంను ఇచ్చేదరు) అతడు సిలువను పగలగొట్టును, పందులను వధించును. జిజయాను రద్దు చేయును. (వారి కాలంలో ) యుద్ధాలు వాటి ఆయుధాలను ప్రక్కన పెట్టును. అనగా మతపరమైన యుద్ధాలు అంతమొందును.

عَنۡ اَبِیۡ هُرَیۡرَۃَ رَضِیَ اللّٰہُ عَنۡهُ قَالَ کُنَّا جُلُوۡسًا عِنۡدَ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡهِ وَسَلَّمَ فَاُنۡزِلَتۡ عَلَیۡهِ سُوۡرَۃُ الۡجُمُعَۃِ وَاٰخَرِیۡنَ مِنۡهُمۡ لَمَّا یَلۡحَقُوۡا بِهِمۡ قَالَ قُلۡتُ مَنۡ هُمۡ یَا رَسُوۡلَ اللّٰہِ فَلَمۡ یُرَاجِعۡهُ حَتّٰی سَاَلَ ثَلٰثًا وَفِیۡنَا سَلۡمَانُ الۡفَارِسِیُّ وَضَعَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡهِ وَسَلَّمَ یَدَهٗ عَلٰی سَلۡمَانَ ثُمَّ قَالَ لَوۡ کَانَ الۡاِیۡمَانُ عِنۡدَ الثُّرَیَّا لَنَالَهٗ رِجَالٌ اَوۡ رَجُلٌ مِّنۡ هٰۤؤُلَآءِ۔

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఇలా తెలిపారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంలో కూర్చొని ఉన్నాము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై జుమా అధ్యాయపు వ ఆఖరీన మిన్హుం లమ్మా యల్హఖూ బిహిం అనే సూక్తి అవతరించినది. కావున నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ అల్లాహ్ ప్రవక్త (స)! మీరు ఇప్పుడు ప్రస్తావించిన ఈ ప్రజలు ఎవరు?. నేను ఈ ప్రశ్నను మూడుసార్లు అడిగాను. మా మధ్యలో హజ్రత్ సల్మాన్ ఫారిసి రజియల్లాహు అన్హు కూడ కూర్చొని ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతిని హజ్రత్ సల్మాన్ ఫారిసి రజి భుజముపై వేసి ఇలా అన్నారు. ఒకవేళ విశ్వాసం కృతికా నక్షత్రం వరకు వెళ్ళినా కూడ (దూరంను తెల్పడం జరుగుతుంది) వీరిలో నుండి ఒక వ్యక్తి లేదా కొంత మంది దానిని తిరిగి తీసుకవచ్చెదరు.

**(బుఖారి కితాబుతఫ్సీర్ బాబ్ జుమాఅ)**

## ఖత్మేనభువ్వత్ సిద్ధాంతం, ఇస్లామీయ ధర్మశాస్త్ర సంపూర్ణత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య ప్రకటన.

### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: “ మన ధర్మం యొక్క సారాంశం, ముఖ్యాంశం, ఉద్దేశం లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్. హజ్రత్ సయ్యదినా వ మౌలాన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ మరియు ప్రవక్తలందరిలో శ్రేష్టులు, వారి ద్వారనే ధర్మం సంపూర్ణతకు చేరుకున్నది. అల్లాహ్ తాలా వరకు చేరుకొనుటకు మానవుడు అవలంభించే సన్మార్గపు అనుగ్రహములు కూడ వాటి స్థాయి పరంగా పరిపూర్ణతకు చేరుకున్నాయనే విశ్వాస సిద్ధాంతముతోనే మనము ఈ ప్రాపంచిక జీవితాన్ని జీవిస్తాము మరియు ఈ సిద్ధాంతము తోనే అల్లాహ్ తాలా అనుగ్రహం, కృప వలన ఈ ప్రపంచాన్ని వీడి పరలోకమునకు ప్రయాణిస్తాము. అదే విధముగా ఖుర్ఆన్ షరీఫ్ కూడ దైవగ్రంథాలన్నింటిలో ఖాతముల్ కుతుబ్ అని, అందులోని ఏ ఒక్క చుక్క, బింధువు, విధానం, నిబంధన, మంచి చెడలకు చెందిన ఆదేశాలు వంటివి ఏవియును హెచ్చింప బడవు, తగ్గించబడవు అని, అంతే గాకుండా ఇట్టి స్పష్టమైన దైవగ్రంథపు ఆదేశాలను సవరించు నట్టి, రద్దు చేయునట్టి, ఏదేని ఆదేశాన్ని మార్చునట్టి, సరికొత్త ఆదేశం వెలువడునట్టి ఎలాంటి దైవవాణి గాని, దివ్యసందేశం గాని ఏదియు అల్లాహ్ నుండి ఇకపై అవతరించదనే విషయాన్ని పూర్తి నమ్మకంతో విశ్వసించుతున్నాము. ఒకవేళ ఎవరైన ఇందుకు భిన్నముగా ఆలోచించినచో, మా దృష్టిలో అలాంటి వారు విశ్వాసుల సమాజం నుండి వెలివేయ బడినవారు, అవిశ్వాసులు, ధర్మభ్రష్టులుగా పరిగణించబడుదురు.”

**(ఇజాలే అవహామ్, రూహాని ఖజాయిన్, సంపుటి 3, పేజి 169-170)**

బరేల్వికి చెందిన ఒక వ్యక్తి అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి ఇలా ఒక లేఖ వ్రాసారు. “ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్‌లలో శుభవార్తను ఇచ్చినటువంటి మసీహ్ మౌవూద్ నిజంగా మీరేనా?” అల్లాహ్ తాలాపై ప్రమాణం చేస్తూ ఇందుకు సమాధానం ఇవ్వండి. అందుకు హుజూర్ అన్వర్ ప్రమాణం చేస్తూ ఇలా వ్రాసారు:

**(7వ పేజితో చదువుము)**

### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!

*(ఆమీన్)*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِهٖ وَاَمۡرِهٖ۔

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا إِلٰهَ إِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

# దైవవాణి ఆధారముగా న్యాయ, ధర్మ బద్ధమైన తీర్మాణములు:

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు వాగ్దాత మసీహ్ మరియు మహ్దీలను గూర్చిన శుభవార్తను అందిస్తూ ఇలా అన్నారు. వారు సమాజంలో ఒక న్యాయ, ధర్మ బద్ధుడిగా అవతరించెదరు. అట్టి హదీస్ పదాలు ఈ విధముగా ఉన్నాయి.

يُوشِكُ مَنْ عَاشَ مِنْكُمْ أَنْ يَلْقَى عِيسَى ابْنَ مَرْيَمَ إِمَامًا مَهْدِيًّا وَحَكَمًا عَدْلًا، فَيَكْسِرُ الصَّلِيبَ، وَيَقْتُلُ الْخِنْزِيرَ

**(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పేజి 411, ప్రచురణ మిసర్, కథకుడు హజ్రత్ అబూహురైరహ్ రజి)**

అనగా: అతి సమీపంలో మీలో సజీవంగా ఉన్నవారు ఈసా ఇబ్నే మరియంను కలుసుకుంటారు. వారు ఇమాం మహ్దీ మరియు న్యాయ నిర్ణేత, ధర్మ బద్ధులు. సమాజంలో ఉన్నటు వంటి విభేధాలను పరిష్కరించుతారు. వారు సిలువను పగల గొట్టుదురు, పందులను హతమార్చుదురు.

పైన పేర్కొనబడిన హదీస్‌లో మసీహ్ మౌవూద్ న్యాయ నిర్ణేత, ధర్మ బద్ధుడు అని పేర్కొనడం జరిగింది. దీని స్పష్టమైన అర్థమేమనగా, వారి కాలంలో ముసల్మానులు అనేక వర్గాలుగా విభజించబడి ఉంటారు. ఆయా వర్గాల మధ్యలో విభేదాలు ఉంటాయి. వారు ఇస్లామీయ సిద్ధాంతాలు మరియు ఆదేశాలను అర్థం చేసుకోవడంలో ఎంతగా పొరబడుతారనగా, చివరికి ఉలమాలు కూడ ఆ విభేదాలను పరిష్కరించలేక పోతారు. అప్పుడు దేవుని వైపు నుండి ఇమాం మహ్దీ అవతరించి, దైవవాణి ఆధారంగా ఆయా విభేదాలను పరిష్కరించుతారు.

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను అల్లాహ్ తాలా ఇమాం మహ్దీగా మరియు మసీహ్ మౌవూద్ గా అవతరింపజేస్తూ, వారిని న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడి స్థానంలో నియమించారు. అప్పటికి ముసల్మానుల వర్గాలలో పరస్పరం అనేక విభేదాలు పొడచూపాయి. సాధారణ ముసల్మానులను ప్రక్కన పెట్టినచో, ఉలమాలు కూడ వాటి పరిష్కారం కోసం తలలు బాదుకునేవారు. తాము రూపొందించుకున్న సిద్ధాంతాలను వదిలి వేయడానికి బదులుగా, ప్రత్యర్థులకు అర్థమయ్యే విధముగా నచ్చజెప్పుటకు బదులుగా, ముసల్మానులుగా పిలువబడే వారు, ముసల్మానులు అనబడే వారు పరస్పరం ఖడ్గాలతో జిహాద్ చేయడంలో మునిగిపోయారు. నేటికి కూడ చిన్న చిన్న విషయాలలో ఒకరు మరొకరిని ధర్మభ్రష్టులని ప్రకటిస్తూ తలలు తీసుకుంటున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశంతో, దైవవాణి ఆధారంగా చేసిన సవరణలను ప్రస్తావించుటకు ముందు, ముసల్మానులలో నాటుకపోయిన మరియు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మవూద్ అలైహిస్సలాం పరిష్కరించిన కొన్ని తప్పుడు సిద్ధాంతాల గురించి మీ ముందు ప్రస్తావించుతాను. ముసల్మానులు క్రైస్తవుల పాలనలో ఉండడం వలన, ఈసా అలైహిస్సలాం తమ శరీరంతో పాటు సజీవంగా ఆకాశంపైకి వెళ్ళినట్లు, వారే ముసల్మానులను సంస్కరించుటకు మరల ఆకాశం నుండి పాత శరీరంతోనే ఆకాశం నుండి అవతరిస్తారు అని ఖుర్ఆన్ మరియు అహదీస్‌లకు భిన్నమైన ఈ తప్పుడు సిద్ధాంతం ముసల్మానులలో పాతుకపోయింది. అల్లాహ్ తాలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఖుర్ఆన్‌లో 30 ఆధారాలను నేర్పించాడు. వాటి ద్వారా అల్లాహ్ తాలా ఈసా అలైహిస్సలాంను సిలువపై మరణించకుండ కాపాడినాడని, ఆ తరువాత వారు ప్రస్థానం చేస్తూ, తప్పిపోయిన బనీ ఇస్రాయీల తెగలను అన్వేషిస్తూ సుమారు 120 సంవత్సరాలు జీవించి కశ్మీర్‌లో వారు మృతి చెందారని, శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి ఉన్నదని ఎంతో స్పష్టముగా నిరూపించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 30 ఖుర్ఆన్ సూక్తులతో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందారనే విషయాన్ని నిరూపించడమే గాకుండా దైవవాణి ఆధారముగా, చారిత్రాత్మక వాస్తవాల ద్వారా ఈసా అలైహిస్సలాం సిలువపై నుండి ప్రాణాలతో భయటపడి అఫ్గనిస్తాన్ మార్గం ద్వారా కశ్మీర్‌కు చేరుకున్నారని, అక్కడే మృతి చెందారని నిరూపించారు. నేడు కేవలం ముసల్మానులే కాకుండా, ఇతర మేధావులు, పరిశోధకులు కూడ హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందారని నిరూపిస్తున్నారు. అంతేగాకా ఈసా అలైహిస్సలాం కశ్మీర్ వైపు ప్రస్థానం చేసినట్లుగా నిరూపించునట్టి పరిశోధనలను కూడ ప్రచురించారు.

హజ్రత్ ఈసా అలైహిస్సలాం గారి మరణం ద్వారా వారు (అ) క్రైస్తవుల అసత్య విశ్వాస సిద్ధాంతాన్ని అనగా ఏసుక్రీస్తూ దేవుడు, దేవుని కుమారుడు అనే సిద్ధాంతాన్ని తునాతునకలు చేశారు. ముసల్మానులు కూడ ఈ తప్పుడు సిద్ధాంతమునే అనగా ఈసా అలైహిస్సలాం శరీరంతో పాటు ఆకాశంపైకి వెళ్ళాడు, ఆ శరీరంతోనే మరల ఆకాశం నుండి తిరిగి వస్తారు అని ప్రకటించసాగారు. అయితే అట్టి వైభవంతమైన సత్యతను అనగా ఈసా అలైహిస్సలాం మరణించాడు అని బహిర్గతం చేసిన తరువాత నేడు ముసల్మానులు మరియు క్రైస్తవులలోని మేధావులు అహ్మదియ్యత్‌ను అనగా నిజమైన ఇస్లాంను స్వీకరించసాగారు. ఈ భాగ్యము లభించని వారు మసీహ్ మౌవూద్ అవతరణ సిద్ధాంతాన్ని తిరస్కరించడమే కాకుండా, మసీహ్ మౌవూద్ అవతరణ అనేది ఒక కథ అని ప్రచారం చేస్తున్నారు. ఇలా వారు ఖుర్ఆన్ మరియు అహదీస్‌లనే కాకుండా, ఇమాం మహ్దీ, మసీహ్ మౌవూద్ అవతరణ గురించి ఎదురు చూస్తూ, దైవవాణి ఆధారముగా వారు అవతరిస్తారు అని తెల్పునట్టి ఈ ముస్లిం సమాజానికి చెందిన వేలాది మహాపురుషులను అసత్యవంతులను చేస్తున్నారు.

(2)ముసల్మానులలో నాటుకపోయిన మరొక తప్పుడు విశ్వాసం ఏమిటనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిట్టచివరి ప్రవక్త, వారి తరువాత ప్రళయ దినం వరకు ఎలాంటి ప్రవక్త అవతరించడు. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యుడిగా కూడ అవతరించడు అనే నమ్మకాన్ని కల్గియున్నారు.

హుజూర్ (అ) ఖుర్ఆన్ మజీద్ ఆధారాలతో ప్రవక్తృత్వం అనే బహుమానంను అల్లాహ్ తాలా నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంల సమాజికుల కొరకు ప్రత్యేకించాడని నిరూపించారు. ఆపై నేను కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యుడిని కావున ఆ శిష్యరికం ఫలంగా అల్లాహ్ తాలా నాకు ప్రవక్తృత్వ బహుమానంను అనుగ్రహించాడు మరియు నాతో సంభాషణల పరంపరను కొనసాగిస్తున్నాడు అని తెలిపారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముసల్మానులకు వారి తప్పును చూపించారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిట్ట చివరి ప్రవక్త అని, వారి తరువాత మరెలాంటి ప్రవక్త అవతరించడు అనే విశ్వాసంను కల్గియుండి కూడ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత, ముహమ్మదియ్య సమాజంలో ఇస్రాయీల్ సంతతికి చెందిన ప్రవక్త హజ్రత్ ఈసా అలైహిస్సలాం వస్తాడు అని ఎదురు చూస్తున్నారు. ఇది సరికాదు అని తెలిపారు. అంతేగాకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో, ప్రవక్త (స) అనుసరుడిగా, శిష్యుడిగా ప్రవక్త రావడాన్ని తిరస్కరిస్తూ మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నారు అని తెలిపారు. ఈ క్రమంలోనే ఇలా అన్నారు:

" వాస్తవానికి నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజానికి చెందిన వాడిని కానిచో, ప్రవక్త (స)ను అనుసరించనిచో, ఒకవేళ నేను ప్రపంచంలో ఉన్నటు వంటి పర్వతాలకు సమానమైన సత్కార్యములు చేసిన కూడ నేను ఎన్నడు కూడ దైవ సంభాషణల పరంపర భాగ్యాన్ని పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇకపై ముహమ్మదియ్య ప్రవక్తుత్వం తప్ప మిగిలిన ప్రవక్తుత్వములన్నియు మూసి వేయ బడ్డాయి. ధర్మశాస్త్రంను తీసుకవచ్చే ఏ ప్రవక్త కూడ ఇకపై అవతరించడు. ధర్మశాస్త్ర రహిత ప్రవక్త అవతరించవచ్చును కాని, ముందుగా అతడు ముహమ్మదియ్య సమాజంకు చెందినవాడై యుండవలెను. "

**(తజల్లియాతే ఇలాహియా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 411-412)**

అల్ హందులిల్లాహ్ గత 125 సంవత్సరాల కాలంలో లక్షలాది మంది ప్రజలు తమ తప్పును సరిదిద్దుకుంటూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించారు. చివరికి గొప్ప గొప్ప అరబ్ స్కాలర్స్‌కు కూడ వారి తప్పిదము తెలిసి వచ్చినప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సత్య శిష్యుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ మహ్దీయే మౌవూద్ అలైహిస్సలాంపై దరూత్‌ను పఠిస్తున్నారు.

(3) ఖుర్ఆన్ మరియు అహదీస్ బోధనలకు భిన్నముగా ఖడ్గపు జిహాద్ నేటికి కూడ చట్టబద్ధం చేయబడిందని, రాబోవు నట్టి ఇమాం మహ్దీ ఖడ్గాన్ని త్రిపుచూ ఇస్లాం ధర్మాన్ని వ్యాపింపజేస్తారనే ఒక భయంకరమైన తప్పుడు విశ్వాసం ముసల్మానులలో వ్యాపించింది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి వారి కాలంలో ఖడ్గపు జిహాద్ రద్దు చేయబడుతుందని ఎంతో స్పష్టముగా తెలియజేశారు. (17 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం నుండి మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత, మొదట మసీదుకు వెళ్లి రెండు రకాతుల నఫిల్ నమాజ్ చదవడం ప్రవక్త (స) గారి సాంప్రదాయం. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ నుండి తిరిగి వస్తూ మదీనాలోకి ఉదయం వేళ ప్రవేశించారు. మొదట మసీదులో రెండు రకాతుల నఫిల్ నమాజ్ చదివారు.**

**బలహీనమైన విశ్వాసం మరియు కపటత్వం కారణంగా యుద్ధంలో చేరని వారు కూడా గుమిగూడారు. ముఖ్యంగా ఆశలు నేలమట్టమైన కపటవాదులు, అవమానం మరియు సిగ్గుచేటు నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రమాణాలు చేయడం ప్రారంభించారు. మరిన్ని సాకులు మరియు సమర్థనలను వివరించారు. చరిత్ర కారులు ఈ వ్యక్తుల సంఖ్య సుమారు 80 మంది అని వ్రాసారు; అయితే, కొన్ని కథనాల ప్రకారం, ఇంకా ఎక్కువ మంది ఉన్నారని తెలుస్తుంది.**

**తబూక్ యుద్ధం నుండి వెనుకబడిన వారిలో నాలుగు రకాల వ్యక్తులు ఉన్నారు: మొదటి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచనల మేరకు అవసరమైన విధిని నెరవేర్చడానికి వెనుకబడి ఉన్న అదృష్టవంతులు, రెండవ వర్గం వైకల్యం లేదా అనారోగ్యం కారణంగా క్షమించబడిన వారు. వారు చాలా పేదవారు మరియు బలహీనులు మరియు రవాణా సాధనాలు కలిగి లేరు. మూడవ వర్గం కపటులు, నాల్గవ వర్గంలో కేవలం సోమరితనం కారణంగా వెనుకబడి ఉండేవారు.**

**"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంతోషంగా ఉన్నప్పుడు, వారి ముఖం చంద్రుని ముక్కలా ప్రకాశించేది, వారి ముఖ తేజస్సు ద్వారా మనం వారి (స) ఆనందాన్ని గుర్తించగలం.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 నవంబర్ 2025, ( 28 నభువ్వత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఈరోజు, తబూక్ ప్రయాణం గురించి పొందుపర్చబడిన మరిన్ని వివరాలను నేను ప్రస్తావిస్తాను. వీటిని నేను గత ప్రసంగాలలో కూడ ప్రస్తావించుతూ వస్తున్నాను. ముందుగా చెప్పినట్లుగా, కొంతమంది కపటులు యుద్ధంలో చేరడానికి నిరాకరించారు మరియు వారు వివిధ సాకులు చెప్పారు. అయినా కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత కూడా, యుద్ధంలో చేరక పోవడానికి కపటులు సమర్పించిన సాకులు మరియు సమర్థనల కథనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వాస్తవానికి, దీనిని గురించి పవిత్ర ఖురాన్‌లో కూడా ప్రస్తావించబడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం నుండి మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత, మొదట మసీదుకు వెళ్లి రెండు రకాతుల నఫిల్ నమాజ్ చదవడం ప్రవక్త (స) గారి సాంప్రదాయం. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ నుండి తిరిగి వస్తూ మదీనాలోకి ఉదయం వేళ ప్రవేశించారు. మొదట మసీదులో రెండు రకాతుల నఫిల్ నమాజ్ చదివారు. ప్రయాణం నుండి తిరిగి వచ్చిన తర్వాత ఇలా చేయడం ప్రవక్త (స) సాంప్రదాయం.

నేను ముందుగా తెల్పినట్లుగా, నవాఫిల్ నమాజ్ చదివిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మసీదులోనే కూర్చున్నారు. ప్రజలు ప్రవక్త (స)ను కలవడానికి మరియు సందర్శించడానికి గుమిగూడడం ప్రారంభించారు. బలహీనమైన విశ్వాసం మరియు కపటత్వం కారణంగా యుద్ధంలో చేరని వారు కూడా గుమిగూడారు. ముఖ్యంగా ఆశలు నేలమట్టమైన కపటవాదులు, అవమానం మరియు సిగ్గుచేటు నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రమాణాలు చేయడం ప్రారంభించారు. మరిన్ని సాకులు మరియు సమర్థనలను వివరించారు. చరిత్ర కారులు ఈ వ్యక్తుల సంఖ్య సుమారు 80 మంది అని వ్రాసారు; అయితే, కొన్ని కథనాల ప్రకారం, ఇంకా ఎక్కువ మంది ఉన్నారని తెలుస్తుంది. దైవ ప్రవక్త వారి బహిరంగ సాకులను అంగీకరించారు, వారి నుండి మరల బైఅత్ తీసుకున్నారు. వారి క్షమాపణ కోసం ప్రార్థించారు మరియు వారి అంతర్గత స్థితిని అల్లాహ్‌కు వదిలిపెట్టారు.

**(సహీబుఖారీ, కితాబుల్-మఘాజీ, బాబ్ హదీస్ కఅబ్ బిన్ మాలిక్, హదీస్ 4418, అనువాదం, వాల్యూమ్. 9, పేజీ. 308) ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, వాల్యూమ్. 5, పేజీ. 414; ముసన్నిద్ కఅబ్ బిన్ మాలిక్, హదీస్ 15865, అలామల్ కుతుబ్ బీరుట్ 1998) (లు'లు ఉన్ మక్నూన్ సిరాత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 9, పేజీలు. 561-562, మక్తబా దార్ అల్-ఇస్లాం,)**

నిజానికి ఈ కపటుల నేరం క్షమించరానిది. అందువల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు తన దైవవాణి ద్వారా, వీరు చాలా అపవిత్రులు, అల్లాహ్ వీరిని చూసి సంతోషించడు. అని తెలపడం జరిగింది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా వారిని గూర్చి తౌబహ్ అధ్యాయములో ఇలా చెప్పాడు:

يَعْتَذِرُوْنَ اِلَيْكُمْ اِذَا رَجَعْتُمْ اِلَيْهِمْ ؕ قُلْ لَّا تَعْتَذِرُوْا لَنْ نُّؤْمِنَ لَكُمْ قَدْ نَبَّاَنَا اللّٰهُ مِنْ اَخْبَارِكُمْ ؕ وَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ ثُمَّ تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۹۴﴾ سَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ اِذَا انْقَلَبْتُمْ اِلَيْهِمْ لِتُعْرِضُوْا عَنْهُمْ ؕ فَاَعْرِضُوْا عَنْهُمْ ؕ اِنَّهُمْ رِجْسٌ ۫ وَّمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿۹۵﴾ يَحْلِفُوْنَ لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۚ فَاِنْ تَرْضَوْا عَنْهُمْ فَاِنَّ اللّٰهَ لَا يَرْضٰى عَنِ الْقَوْمِ الْفٰسِقِيْنَ ﴿۹۶﴾ (التوبة:94-96)

"మీరు వారి వద్దకు తిరిగి వచ్చినప్పుడు వారు మీకు సాకులు చెబుతారు. 'నీవిట్లనుము. ఎట్టి సాకులు చెప్పకండి; మేము మిమ్మల్ని నమ్మము. అల్లాహ్ మీ స్థితి గతులను గురించి మాకు తెలియజేశాడు. నిశ్చయముగా అల్లాహ్ మరియు అతని ప్రవక్త కూడ మీ ప్రవర్తనను గమనిస్తాడు. తరువాత మీరు అగోచరమైన మరియు ప్రత్యక్షముల జ్ఞానము తెలిసిన వ్యక్తి వైపుకు తిరిగి తీసుకురాబడతారు. అప్పుడు అతడు మీరు చేసే ప్రతిదాన్ని మీకు తెలియజేస్తాడు.' మీరు వారి వద్దకు తిరిగి వచ్చినప్పుడు, మీరు వారిని ప్రశ్నించకూడదని వారు మీతో అల్లాహ్‌పై ప్రమాణం చేస్తారు. కాబట్టి వారిని ఒంటరిగా వదిలేయండి. నిశ్చయంగా, వారు అసహ్యకరమైనవారు మరియు వారు సంపాదించిన దానికి తగిన ప్రతిఫలం వారి నివాసం నరకం. వారు "మీరు వారి పట్ల సంతృప్తి చెందుతారని వారు అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నారు. మీరు వారి పట్ల సంతృప్తి చెందినప్పటికీ, అల్లాహ్ అట్టి తిరుగుబాటు దారుల పట్ల సంతోషించడు." (తౌబహ్:94-96)

తబూక్ యుద్ధం నుండి దూరంగా ఉన్న వారి గురించి, అల్లాహ్ వారి పట్ల తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు, దీని నుండి ఇది స్పష్టంగా తెలుస్తుంది. వారు అవిధేయులుగా ప్రకటించబడ్డారు. దైవ ప్రవక్త (స) వారి అంత్యక్రియల ప్రార్థన చేయడాన్ని లేదా వారి సమాధుల వద్ద ప్రార్థన చేయడాన్ని నిషేధించారు. అంతేకాకుండా, వారు భవిష్యత్తులో జరిగే ఏ కార్యకలాపాలలో పాల్గొనడాన్ని లేదా ఏ యుద్ధాలలో పాల్గొనకూడదని నిషేధించారు.

కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు:

فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ؕ قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ؕ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ﴿۸۱﴾ فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿۸۲﴾ فَاِنْ رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَآئِفَةٍ مِّنْهُمْ فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ تُقَاتِلُوْا مَعِيَ عَدُوًّا ؕ اِنَّكُمْ رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ الْخٰلِفِيْنَ ﴿۸۳﴾ وَلَا تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنْهُمْ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمْ عَلٰى قَبْرِهٖ ؕ اِنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَمَاتُوْا وَهُمْ فٰسِقُوْنَ ﴿۸۴﴾ وَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَاَوْلَادُهُمْ ؕ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ اَنْ يُّعَذِّبَهُمْ بِهَا فِي الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ﴿۸۵﴾ (التوبة:81-85)

వెనుక విడువబడిన వారు దైవ ప్రవక్త కు విరుద్ధముగా తాము కూర్చొని యుండినందులకు సంతోషించుచున్నారు, వారు అల్లాహ్ మార్గంలో తమ ధనముతో

మరియు ప్రాణాలతో పోరాడటానికి ఇష్టపడలేదు. వారు ఇట్లని యుండిరి. " తీవ్రమైన ఎండలో ప్రయాణం చేయకండి." నీవు ఇట్లనుము. "నరకాగ్నిలో కాల్చబడుట ఇంతకన్న కఠినముగా ఉండును". వారు వారు అర్థం చేసుకోగలరా! వారు సంపాదించిన దానికి ప్రతిఫలంగా వారు కొంచెం నవ్వాలి మరియు ఎక్కువగా ఏడవాలి. అల్లాహ్ మిమ్మల్ని వారిలో ఒక సమూహం వైపు తీసుకొని పోయినచో , వారు మీతో బయలు దేరటానికి అనుమతి అడిగితే, నీవు వారితో ఇట్టనుము. 'మీరు నాతో ఇకముందు బయలు దేరకూడదు మరియు నాతో కలిసి ఎన్నడును శత్రువుతో పోరాడకూడదు. నిశ్చయముగా మీరు మొదటిసారి ఇంట్లో కూర్చొని యుండుటకు ఇష్టపడియున్నారు కదా!. కనుక ఇప్పుడు కూడ వెనుకబడిన వారితో కూర్చోండి.' మరియు వారిలో ఎవరైన చనిపోయినచో వారి కోసం నీవు ఎప్పుడూ ప్రార్థించకుము. అతని సమాధి దగ్గర నిలబడకుము. నిశ్చయముగా వారు అల్లాహ్‌ను మరియు అతని సందేశహరుడిని నిరాకరించారు. వారు అవిధేయులుగా ఉన్నస్థితిలోనే మరణించుగాకా!. వారి ఆస్తులు మరియు వారి పిల్లలు మిమ్మల్ని ఆశ్చర్యపరచకూడదు; అల్లాహ్ ఈ లోకంలో వారి దార్వనే వారిని శిక్షించాలని మరియు వారు అవిశ్వాసులుగా ఉన్నప్పుడు వారి ప్రాణాలు వెళ్ళిపోవాలని కోరుకుంటున్నాడు."

(తౌబహ్:81-85)

ఇవి కూడ తౌబహ్ అధ్యాయపు సూక్తులు.

తబూక్ యుద్ధం నుండి వెనుకబడిన వారిలో నాలుగు రకాల వ్యక్తులు ఉన్నారు: మొదటి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచనల మేరకు అవసరమైన విధిని నెరవేర్చడానికి వెనుకబడి ఉన్న అదృష్టవంతులు, హజ్రత్ అలీ రజి, ఇబ్న్ ఉమ్ మఖ్తుమ్ రజి, ముహమ్మద్ బిన్ మస్లమాహ్ రజి మరియు ఇతరులు. ఇది మొదటి వర్గం. రెండవ వర్గం వైకల్యం లేదా అనారోగ్యం కారణంగా క్షమించబడిన వారు. వారు చాలా పేదవారు మరియు బలహీనులు మరియు రవాణా సాధనాలు కలిగి లేరు. వారి గురించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి నిజమైన సాకు ఉందని మరియు అతను వారిని క్షమించాడని ప్రకటించాడు. వాస్తవానికి, ముందు చెప్పినట్లుగా, ముస్లిం సైన్యం ఎక్కడికి వెళ్లినా వారితో వీరు ఉన్నారని దైవ ప్రవక్త (స) వీరిని గురించి చెప్పారు. అంటే అల్లాహ్ వారిని కూడ మనకు అనుగ్రహించబడిన శుభములు మరియు బహుమతులలో భాగస్వాములను చేశాడు. (సహీ-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీస్ 4423, అనువాదం, వాల్యూమ్. 9, పేజీ. 320)

మూడవ వర్గం కపటులు, వీరి ప్రవర్తన తీవ్రంగా ఖండించబడింది మరియు వీరికి సంబంధించి పవిత్ర ఖురాన్ శాశ్వత అసంతృప్తిని, కఠినమైన శిక్షను మరియు హెచ్చరికలను నిర్ణయించింది. నాల్గవ వర్గంలో కేవలం సోమరితనం కారణంగా వెనుకబడి ఉండేవారు. వారిలో, ముగ్గురు సహచరులు ప్రత్యేకంగా చెప్పుకోదగినవారు: హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ రజి, హజ్రత్ మురారా బిన్ రబీరా రజి మరియు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యాహ్ రజి. ఈ ముగ్గురు సహచరులకు సంబంధించి, పవిత్ర ఖురాన్‌లోని ఈ సూక్తి అవతరించింది:

وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيْنَ خُلِّفُوْا ؕ حَتّٰۤى اِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ
وَضَاقَتْ عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْۤا اَنْ لَّا مَلْجَاَ مِنَ اللّٰهِ اِلَّاۤ اِلَيْهِ ؕ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا ؕ
اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ۝١١٨ (التوبة:118)

వెనుకకు వదిలివేసిన ఆ ముగ్గురిని కూడ (అల్లాహ్ క్షమించుచు అనుగ్రహించెను) "భూమి విస్తారముగా ఉన్నను అదది వారికి చాలా ఇరుకుగా మారినప్పుడు, వారి ప్రాణములు ఇరుకాటమును అనుభవించినప్పుడు. అల్లాహ్ వైపు నుండి తప్ప వేరే ఆశ్రయం లేదని వారు భావించినప్పుడు, వారు క్షమాపణ కోరవలయునని వారిని మన్నించుచు అనుగ్రహించెను. నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడే అల్లాహ్. పరమ కారుణ్య మూర్తి. (తౌబహ్:118)

అస్సలాసతిల్లజీన ఖుల్లిఫూ అనగా "మిగిలి ఉన్న ఆ ముగ్గురు" సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి:

బుఖారీకి చెందిన కథనంలో, హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి స్వయంగా ఈ మొత్తం వృత్తాంతాన్ని వివరించారు. ఆయన ఇలా తెలిపాడు.

"తబూక్ యుద్ధంలో కాకుండా దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చేపట్టిన ఏ యుద్ధంలో నేను ఎప్పుడూ వెనుకబడి ఉండలేదు. ఆః బదర్ యుద్ధంలో వెనకబడి ఉన్నాము. కానీ ఆ యుద్ధంలో ఎవరిపైనా ప్రవక్త (స) అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఖురైష్ యాత్రికులను అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రవక్త (స) బయలుదేరారు, కానీ అల్లాహ్ వారితో పోరాడింపజేయాలనే ఉద్దేశంతోనే వారిని శత్రువులకు ముఖాముఖిగా తీసుకవెళ్ళాడు. "అఖబా రాత్రిలో కూడ మేము ఇస్లాంపై పటిష్టముగా ఉంటామని గట్టిగా ప్రతిజ్ఞ చేసినప్పుడు కూడ నేను ప్రవక్త (స) తో ఉన్నాను, మరియు ఆ రాత్రికి బదులుగా నేను బదర్‌లో ఉండి ఉంటే బాగుండునని నేను కోరుకోను. బదర్ ప్రజలు బాగా ప్రసిద్ధి చెందినప్పటికీ. ఆ రాత్రి అఖబాలో చేసిన బైఅత్‌ను ఆయన బదర్ యుద్ధం కంటే గొప్పగా భావించారు. నా పరిస్థితి విషయానికొస్తే, నేను ఆ సమయంలో అతను చాలా సంపన్నుడు మరియు బలంగా ఉన్నప్పుడు తబూక్ యాత్ర సమయంలో జరిగిన సంఘటన గురించి చర్చిస్తున్నాడు నేను ఈ యుద్ధంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక ఉన్నప్పుడు నేను అంత బలంగా మరియు సంపన్నంగా ఎప్పుడూ లేను. అల్లాహ్ ప్రమాణం! నాకు ఇంతకు ముందు ఎప్పుడూ ఇన్ని ఒంటెలు ఉండేవి కావు. కాని ఈ యుద్ధ సమయంలో, నా వద్ద రెండు ఒంటెలు ఉన్నాయి. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యుద్ధానికి బయలుదేరాలని అనుకున్నప్పుడల్లా (అతడు మరిన్ని వివరాలను ఇస్తాడు), వారు ఆ విషయాన్ని గోప్యముగా ఉంచుతూ మరొక దిశ వైపు ప్రస్తావించేవారు. (ఇది ఆ సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ అనుసరించిన వ్యూహం). అయితే, తబూక్ యుద్ధం జరిగినప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రమైన ఎండ కాలంలో బయలుదేరారు. మరియు వారి ముందు బంజరు భూమి గుండా చేయవలసిన సుదీర్ఘ ప్రయాణం చేయవలసి మరియు భారీ సంఖ్యలో శక్తివంతమైన శత్రువును ఎదుర్కొనవలసి యుండెను. "కాబట్టి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలకు వారి పరిస్థితుల గురించి బహిరంగంగా తెలియ జేశారు. వారు ఈ గమ్యస్థానాన్ని రహస్యంగా ఉంచలేదు మరియు వారు ఈ దాడికి సరిగ్గా సిద్ధం కావడానికి వారు ఈ యుద్ధానికి వెళ్తున్నారని ప్రవక్త (స) వారికి చెప్పారు. వాస్తవానికి, వారు (స) ఏ దిశకు వెళ్లాలనుకుంటున్నారో వారికి ఖచ్చితంగా చెప్పారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు ముస్లింలు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. వారి సంఖ్యను నమోదు చేయడానికి ఎటువంటి రిజిస్టర్ లేదా లిఖిత రికార్డు లేదు." ఎవరు వెళ్ళారో లేదా వెళ్ళలేదో నమోదు చేయబడిన రిజిస్టర్ ఏదీ లేదని హజ్రత్ కఅబ్ రజి ప్రస్తావిస్తున్నారు.

హజ్రత్ కఅబ్ రజి ఇలా తెలిపారు. ఎవరు కూడ వెనకబడి ఉండాలని ఆశించలేదు. కాని తన వెనుకబాటు తనంను గూర్చి "అల్లాహ్ వెల్లడి చేసే వరకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియదని ఆశించినవారే వెనుకబడి ఉన్నారు. నిజానికి ఎక్కడా వ్రాయబడనప్పటికీ, ఎవరైన వెనుకబడినచో తన గురించి అల్లాహ్ తాలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేసే వరకు ఆ విషయం దాగి ఉంటుందని భావించేవారు కాదు. పండ్లు పండిన సమయంలో మరియు నీడలు ఆహ్లాదకరంగా ఉన్న సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధానికి బయలుదేరినారు. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణానికి సిద్ధం కావడం ప్రారంభించారు, మరియు వారితో పాటు ముస్లింలు కూడా తమ తయారీని ప్రారంభించారు. నేను ఉదయం బయలు దేరేవాడిని (ఆయన తన పరిస్థితులను వివరిస్తున్నాడు) తద్వారా నేను వారితో పాటు ప్రయాణానికి అవసరమైన వస్తువులను సిద్ధం చేసుకోవచ్చునని భావించేవాడిని. ఆయనకు వెళ్ళాలనే దృఢ సంకల్పం ఉంది. కాని నేను ఏమీ చేయకుండానే తిరిగి వచ్చేవాడిని. సోమరితనం ఉంది, దాని కారణంగా సన్నాహాలు చేపట్టబడవు. 'నేను సిద్ధం చేయగలను; నేను రేపు చేస్తాను' అని నా హృదయంలో చెప్పుకునేవాడిని. ఈ ఆలోచన నన్ను ఆలస్యం చేసేలా చేసింది, ప్రజలు త్వరగా ప్రయాణం చేయవలసిన సమయం వచ్చింది, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉదయం బయలుదేరారు, మరియు ముస్లింలు కూడా వారితో పాటు బయలుదేరారు. కాని నేను ప్రయాణానికి సంబంధించి ఎలాంటి ఏర్పాట్లు, సన్నాహాలు చేసుకోలేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరిన ఒకటి లేదా రెండు రోజుల తర్వాత, నేను సన్నాహాలు చేసి, వారితో చేరతానని అనుకున్నాను." ప్రవక్త (స) బయలుదేరిన తర్వాత, మరుసటి రోజు ఉదయం నేను ఆహారాన్ని సిద్ధం చేసుకోవడానికి బయలుదేరాను, కానీ నేను ఏమీ చేయకుండానే తిరిగి వచ్చాను. తరువాత నేను వెళ్లి ఏమీ పూర్తి చేయకుండా తిరిగి వచ్చాను, మరియు సైన్యం వేగంగా ప్రయాణించి చాలా ముందుకు వెళ్ళే వరకు అలాగే జరుగుతుండేది. నేను కూడా బయలుదేరి వారిని చేరుకోవాలని నిర్ణయించుకున్నాను. నేను ఇలా చేసి ఉంటే బాగుండేది. కానీ ఇది నా అదృష్టంలో లేదు. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళిపోయిన తర్వాత, నేను ప్రజల మధ్యకు వెళ్లి వారి మధ్య నడిచినప్పుడల్లా, కపటులుగా ముద్రవేయబడిన లేదా బలహీనంగా ఉన్న మరియు అల్లాహ్ క్షమించిన వ్యక్తులు మాత్రమే కనిపించేవారు. అది చూసి నాకు చాలా బాధ కలిగించింది. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ చేరుకున్నప్పుడు కూడా నన్ను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో వారు (స) తబూక్‌లో ప్రజలతో కూర్చుని, 'కాఅబ్ ఎక్కడ?' అని అడిగారు. బనూ సలామా నుండి ఒక వ్యక్తి ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్త!, ఆయన రెండు వస్త్రాలు మరియు ఆయన కుడి మరియు ఎడమ వైపు చూసుకోవడం వంటివి ఆయనను వెనక్కి నెట్టాయి' (అంటే బహుశా అహంకారం లేదా గర్వం వల్ల అతను రాలేదు)."ఇది విన్న హజ్రత్ ముఆద్ బిన్ జబల్ రజి (ఆ సహచరుడి ప్రకటన గురించి) ఇలా అన్నాడు, 'కాఅబ్ గురించి మీరు ఎంత చెడ్డ మాట మాట్లాడారు. అల్లాహ్ ప్రమాణం!, ఓ అల్లాహ్ ప్రవక్త! మేము ఆయనలో మంచిని మాత్రమే చూశాము.' ఇది విన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మౌనంగా ఉండిపోయారు." హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తిరిగి వస్తున్నారనే వార్త నాకు అందినప్పుడు, నేను ఆందోళన చెందాను మరియు రేపు ఏదో ఒక సాకు చెప్పి వారి అసంతృప్తి నుండి నన్ను నేను కాపాడుకోగల అబద్ధాల గురించి ఆలోచించడం ప్రారంభించాను. ఈ విషయాన్ని గూర్చి నేను నా

కుటుంబీకులతో చర్చించాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారని చెప్పినప్పుడు, అలాంటి తప్పుడు ఆలోచనలన్నీ నా హృదయం నుండి మాయమయ్యాయి మరియు అబద్ధంతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోపం నుండి నన్ను నేను ఎప్పటికీ రక్షించుకోలేనని నేను అర్థం చేసుకున్నాను. అందువల్ల, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజాయితీగా మాట్లాడాలని నిర్ణయించుకున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారు; వారు ఏదైనా ప్రయాణం నుండి తిరిగి వచ్చినప్పుడు, మొదట మసీదులోకి ప్రవేశించి అందులో రెండు రకాతుల నమాజ్ చేసేవారు, తరువాత ప్రజలతో సమావేశానికి కూర్చునేవారు. వారు ఇలా చేసినప్పుడు, వెనుకబడి ఉన్నవారు ప్రవక్త (స) వద్దకు వచ్చి సాకులు చెప్పడం మరియు ప్రమాణాలు చేయడం ప్రారంభించారు. అలాంటి వారు ఎనభై కంటే కొంచెం ఎక్కువ మంది ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి నుండి వారి బాహ్య సాకులను అంగీకరించి, వారి బైఅత్ తీసుకొని, వారి క్షమాపణ కోసం ప్రార్థించారు మరియు వారి అంతర్గత స్థితిని అల్లాహ్‌కు అప్పగించారు. “తరువాత నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చాను. నేను వారికి సలాంలు చేసినప్పుడు వారు అసంతృప్తి చెందిన వ్యక్తిలా నవ్వారు. (అది చిరునవ్వు, కానీ అసంతృప్తితో నవ్వారు). అప్పుడు వారు ఇలా అన్నారు. ‘ముందుకు రండి.’ నేను వచ్చాను. ముందుకు వచ్చి ప్రవక్త (స) ముందు కూర్చున్నాను. ఆయన నన్ను అడిగాడు, ‘మిమ్మల్ని వెనుకకు నెట్టింది ఏమిటి? మీరు ఒక ఒంటెను కొనలేదా?’

నేను ఇలా అన్నాను, ‘అవును, అల్లాహ్ ప్రమాణం!, నేను నిజంగా ప్రపంచంలో మీతో పాటు మరెవరి ముందు కూర్చున్నా, నేను ఒక సాకు చెప్పడం ద్వారా వారి కోపం నుండి ఖచ్చితంగా రక్షించబడతానని అనుకుంటున్నాను. నాకు బాగా మాట్లాడే సామర్థ్యం లభించింది, కానీ అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నాను, ఈ రోజు నేను మీకు ఏదైనా అబద్ధం చెప్పినచో మీరు నా పట్ల సంతోషిస్తే, అల్లాహ్ త్వరలోనే మిమ్మల్ని నా పట్ల అసంతృప్తికి గురి చేస్తాడని నాకు బాగా అర్థమైంది. మరియు నేను మీకు నిజం చెబితే, దాని కారణంగా మీరు నా పట్ల అసంతృప్తి చెందుతారు, అప్పుడు నేను ఈ విషయంలో అల్లాహ్ క్షమాపణ కోసం ఆశిస్తున్నాను.”

హజ్రత్ కఅబ్ రజి ఇలా కొనసాగించారు. “‘లేదు, అల్లాహ్ ప్రమాణం! ఇందుకు నా వద్ద ఎటువంటి సాకు లేదు. అల్లాహ్ ప్రమాణం!, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరంగా ఉన్న ఈ సమయంలో నేను ఉన్నంత స్థిరంగా మరియు ధనవంతుడిగా ఎప్పుడూ లేను.’ ఇది విన్నప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, అతడు నిజం చెప్పాడు. అల్లాహ్ మీ గురించి నిర్ణయం తీసుకునే వరకు నా ముందు వెళ్ళిపోము. ప్రవక్త (స) ఇలా అన్నారు. నీవు నిజం మాట్లాడావు, కానీ ఇక్కడి నుండి వెళ్ళిపో. ఇక నీతో ఎలా వ్యవహరించాలో అల్లాహ్ నిర్ణయిస్తాడు’ అని అన్నారు. “నేను అక్కడి నుండి వెళ్లిపోయాను, బనూ సలమా నుండి కొంతమంది కూడా అక్కడి నుండి నన్ను అనుసరించారు. వారు నాతో, ‘అల్లాహ్ ప్రమాణం!, మీరు ఇంతకు ముందు ఎప్పుడూ ఏదైనా తప్పు చేశారని మాకు తెలియదు. కాని నీవు ఇలా కూడా చేయలేక పోయావు. వెనుక ఉన్నవారు అలాంటి సాకులు చెప్పినట్లుగా నీవు కూడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక సాకు చెప్పి ఉండినచో బాగుండేది. అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మీ పాపం క్షమించబడటానికి దుఆ చేసేవారు. అలా సరిపోయేది. అల్లాహ్ ప్రమాణం! నేను కూడా నా ఉద్దేశ్యాన్ని మార్చుకునే వరకు ఈ ప్రజలు నన్ను నిందించడం కొనసాగించారు. (అతను తన ఉద్దేశ్యం మారిందని చెప్పాడు) నేను గతంలో చెప్పిన దానిని తిరస్కరించి, (అంటే, నేను ఇంతకు ముందు చెప్పినది తప్పు అని చేప్పి, నేను పవిత్ర ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ముందు ఒక సాకు చెప్పాలి అనుకున్నాను.) ఆ తరువాత, ‘వెళ్ళు, క్షమాపణ కోరండి, వేరే ఏదైనా సాకు చూపించండి’ అని నన్ను ప్రోత్సహించే వారిని, నేను ‘నాతో పాటు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ముందు ఈ రకమైన ఒప్పుకోలు చేసి, నిజాన్ని అంగీకరించిన వారు ఎవరైనా ఉన్నారా?’అడిగాను . అందుకు వారు, ‘అవును, మీరు చెప్పినట్లే చెప్పిన మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు, మరియు వారు కూడా మీరు అందుకున్న అదే సమాధానం పొందారు.’ అన్నారు. అప్పుడు నేను, ‘వారు ఎవరు?’ అని అడిగాను, వారు, ‘మురారా బిన్ రబీ’ అమర్ రజి మరియు హిలాల్ బిన్ ఉమయ్యా వకీఫి రజి.’ బదర్ యుద్ధంలో పాల్గొన్న ఇద్దరు నీతిమంతుల గురించి వారు ప్రస్తావించారు. వారిద్దరిలోనూ నాకు ఒక ఉదాహరణ ఉంది. ఆ ఇద్దరు వ్యక్తుల గురించి నాతో చెప్పినప్పుడు, నేను వెళ్ళిపోయాను. మరియు ప్రవక్త (స) ముస్లింలు మాతో మాట్లాడకుండా నిషేధించారు. (అంటే, ఆయన సాకు చెప్పడానికి తిరిగి రాలేదు; బదులుగా, ఆయన తన ఇంటికి వెళ్ళాడు.)

“ ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో సంభాషించవద్దని ప్రజలకు ఆదేశించారు. (వెనుకకు వచ్చిన వారిని సూచిస్తూ. మేము పూర్తిగా అపరిచితులమే అన్నట్లుగా ప్రజలు మమ్మల్ని తప్పించుకోవడం ప్రారంభించారు.) భూమి నన్ను మింగేస్తుందని నాకు అనిపించే వరకు ఇది జరిగింది. అది నాకు తెలిసినట్లుగా లేదు. మేము 50 రాత్రులు ఈ స్థితిలోనే ఉండిపోయాము. “నా మిగతా ఇద్దరు సహచరులు దుఃఖంతో తమ ఇళ్లకే పరిమితమై, ఏడుస్తూ తమ రోజులను గడిపారు. నేను వారి కంటే చిన్నవాడిని మరియు బాధను భరించడంలో శారీరకంగా బలంగా ఉన్నాను. నేను నా ఇంటిని వదిలి సామూహిక ప్రార్థనల సమయంలో ముస్లింలతో చేరి మార్కెట్లలో తిరిగేవాడిని, కానీ ఎవరూ నాతో సంభాషించేవారు కాదు. నమాజ్ చేసిన తర్వాత ప్రవక్త (స) కూర్చున్నప్పుడు నేను కూడా ప్రవక్త (స) వద్దకు వెళ్లి ‘అస్సలాము అలైకుం ’ అని చెప్పేవాడిని. నా సలాంకు ప్రతిస్పందించడానికి ప్రవక్త (స) తన పెదవులను కదిలించారా? లేదా? అని వారిని చూసేవాడిని. వారిని చూడటానికి వారి దగ్గరగా నమాజ్ చేసేవాడిని. నేను నమాజ్ చేసినప్పుడు, వారు కొన్నిసార్లు నా వైపు చూసేవారు, కానీ నేను వారి వైపు చూసినప్పుడు, వారు చూపును మరల్చుకునేవారు. ఇలా చాల రోజుల వరకు ప్రజల వ్యవహారం కొనసాగింది, అందువలన నేను అబూ ఖతదాహ్ రజి తోట గోడ ఎక్కాను. అతను నా పిన్నాన్న కుమారుడు మరియు నాకు అందరికంటే ఎక్కువ ప్రియమైనవాడు. అతను ముందుకు తలుపు గుండా కాకుండా రహస్యంగా వెళ్ళాడు).” మరల ఇలా తెలిపాడు. “నేను అతనికి అస్సలాము అలైకుం అని చెప్పాను. కానీ దేవుని ప్రమాణం! అతను నాకు సలాంకు స్పందించలేదు. నేను అతనిని అడిగాను, ఓ అబూ ఖతదా, నేను నిన్ను అల్లాహ్ తో ప్రమాణం చేసి నాకు చెప్పమని అడుగుతున్నాను: నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) ను ప్రేమించ లేదా? “అతను మౌనంగా ఉన్నాడు. “నేను అతనిని మళ్ళీ అడిగాను, అతని మీద ప్రమాణం చేయమని అడిగాను. అతను మళ్ళీ మౌనంగా ఉన్నాడు. అప్పుడు నేను అతనిని మళ్ళీ ఇలా అడిగాను. అప్పుడు అతను, ‘అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)కే బాగా తెలుసు’ అని జవాబిచ్చాడు. “ఈ మాటలకు నా కన్నులు కన్నీళ్లతో నిండాయి. నేను వెనక్కి తిరిగి గోడ ఎక్కి తిరిగి వచ్చాను.” ఈ స్థితిలో, హజ్రత్ కఅబ్ రజి ఇలా వర్ణించారు, “నేను మదీనా మార్కెట్ల గుండా వెళుతుండగా, సిరియా నుండి ధాన్యం అమ్మడానికి వచ్చిన నబతియన్లలో ఒకరు కాబ్ బిన్ మాలిక్ ఎక్కడ ఉన్నారో చెప్పమని ప్రజలను అడుగుతుండడాన్ని నేను గమనించాను. ప్రజలు అతనికి నా వైపు చూపించడం ప్రారంభించారు. అతను నా దగ్గరకు వచ్చి, ఘస్సాన్ రాజు నుండి ఒక లేఖను నాకు ఇచ్చాడు. “ఆ లేఖలో, ఇలా గలదు. కుశల శ్రేయస్సు తర్వాత, ‘మీ సహచరుడు మీతో కఠినంగా వ్యవహరించి, మిమ్మల్ని విడిచిపెట్టిన వ్యక్తిగా వదిలిపెట్టాడని నా దృష్టికి వచ్చింది, అయితే అల్లాహ్ మిమ్మల్ని ఈ విధంగా వృధా చేయాల్సినంత లేదా అవమానించ తగిన ఇంట్లో జన్మింప జేయలేదు. మా వద్దకు రండి, మేము మీకు గౌరవాన్ని కల్పిస్తాము.’

“నేను ఈ లేఖను చదివినప్పుడు, ఇది మరొక పరీక్ష అని నాకు అర్థమైనది.” అతను ఇప్పటికే ఒక పరీక్షను ఎదుర్కొంటున్నాడు మరియు రాజు తనను ప్రలోభపెట్టడానికి పంపిన ఈ లేఖను ఖచ్చితంగా మరొక పరీక్షగా భావించాడు. “నేను ఆ లేఖను మండుతున్న పొయ్యిలోకి తీసుకెళ్లి అక్కడ విసిరేశాను.

50 రాత్రులలో 40 రాత్రులు గడిచిన తర్వాత, ఒక సహచరుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి సందేశాన్ని తీసుకువెళుతుండటం చూశాను. ఆయన ఇలా అన్నాడు, ‘అల్లాహ్ ప్రవక్త (స) మీ భార్య నుండి మిమ్మల్ని మీరు వేరు చేసుకోండి అని ఆజ్ఞాపించాడు.’ నేను అడిగాను, ‘నేను ఆమెకు విడాకులు ఇవ్వాలా లేదా మరేదైనా ఇవ్వాలా?’ ఆ వ్యక్తి, ‘ఆమె నుండి దూరంగా ఉండండి మరియు ఆమెతో సంభాషించవద్దు’ అని జవాబిచ్చాడు. “ఆ వ్యక్తి నా ఇద్దరు సహచరులకు కూడా అలాగే చేయమని చెప్పాడు. నా విషయంలో సర్వశక్తిమంతుడైన దేవుడు నిర్ణయం తీసుకునే వరకు నేను నా భార్యను తన కుటుంబంతో కలిసి జీవించమని చెప్పాను.” హజ్రత్ కఅబ్ రజి ఇలా కొనసాగిస్తూ, “హిలాల్ బిన్ ఉమయ్యా భార్య కూడా ఆమెపై అదే నిబంధనను విధించింది.” కాబట్టి, ఆమె దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు వచ్చి ఇలా అంది: “‘ఓ అల్లాహ్ ప్రవక్త (స)!, హిలాల్ బిన్ ఉమయ్యా చాలా వృద్ధుడు, అతనికి సేవకుడు లేడు. నేను అతనికి వడ్డిస్తే ,అతనికి ఆహారం వండి పెట్టడం, అతని బట్టలు ఉతకడం వంటివి చేసినచో మీరు అయిష్టపడతారా?’. “దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, ‘లేదు, నాకు అది ఇష్టం లేదు – కానీ అతను మీ దగ్గరికి రాకూడదు (మీరు అతనికి ఆ విధంగా మాత్రమే సేవ చేయవచ్చు).’ అని అన్నారు.

ఆమె ఇలా అంది, ‘అల్లాహ్ ప్రమాణం! అతను అలాంటి వాటి వైపు మొగ్గు చూపే స్థితిలో లేడు. అల్లాహ్ ప్రమాణం!, ఈ విషయం అతనికి జరిగిన రోజు నుండి, అతను నిరంతరం ఏడుస్తూనే ఉన్నాడు.” హజ్రత్ కఅబ్ రజి ఇలా కొనసాగిస్తున్నారు, “నా బంధువులు కొందరు నాతో, ‘నీవు కూడా అల్లాహ్ ప్రవక్త (స) వద్దకు వెళ్లి, హిలాల్ బిన్ ఉమయ్యా భార్యకు అనుమతి ఇచ్చినట్లే, నీ భార్య విషయంలో (ఆమె అతనికి సేవ చేయడానికి) అలాంటి అనుమతి అడుగుము అని ” సలహా ఇచ్చారు. అందుకు “నేను ఇలా అన్నాను, ‘అల్లాహ్ ప్రమాణం!, నేను అల్లాహ్ ప్రవక్త (స) నుండి దీనిని ఎన్నడు అనుమతి అడగను. మరియు వారు (స) నాకు ఏమి సమాధానం ఇస్తారో నాకు తెలియదు. అంతేకాకుండా, నేను యువకుడిని.’ (హిలాల్ ఒక వృద్ధుడు, అయితే కబ్ చిన్నవాడు).“ఆ తరువాత, నేను మరో పది రాత్రులు ఆ స్థితిలోనే ఉన్నాను, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రజలు మాతో మాట్లాడకుండా నిషేధించిన సమయం నుండి యాభై రాత్రులు గడిచాయి. (ఈ స్థితిలో 50 రాత్రులు గడిచాయి). ఈ బహిష్కరణ 50 రోజులు పూర్తయినప్పుడు, నేను ఒక ఉదయం ఫజర్ నమాజ్ చేసి, నా ఇళ్లలో ఒకదాని

పైకప్పుపై కూర్చున్నాను. అల్లాహ్ వర్ణించిన స్థితిలో నేను ఉన్నాను – నా ప్రాణం నాలో ఇరుకుగా అనిపించింది, మరియు భూమి దాని విశాలత ఉన్నప్పటికీ, నాకు సంకుచితంగా మారింది. "ఆ స్థితిలో, అకస్మాత్తుగా సలా పర్వతం పై నుండి ఒక వ్యక్తి బిగ్గరగా పిలుస్తున్న స్వరం నేను విన్నాను: 'ఓ కాబ్ బిన్ మాలిక్! సంతోషించు!' "ఇది విన్న వెంటనే, నేను సాష్టాంగ పడ్డాను, కష్టాలు తొలగిపోయాయని గ్రహించాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ పూర్తి చేసినప్పుడు, అల్లాహ్ తన దయతో మీ తప్పును క్షమించాడని ప్రకటించాడు.

ఈ ప్రకటన విన్న వెంటనే, ప్రజలు మాకు శుభవార్త చెప్పడానికి పరుగెత్తారు, మరియు నా ఇద్దరు సహచరులకు అదే సంతోషకరమైన వార్తను తెలియజేయడానికి వ్యక్తులు పంపబడ్డారు. ఒక వ్యక్తి గుర్రంపై నా వైపుకు రాయభారితో వచ్చాడు, మరొకరు – అస్లాం తెగకు చెందిన వ్యక్తి – కాలినడకన పరిగెత్తి కొండపైకి ఎక్కి శుభవార్త ప్రకటించాడు. వాస్తవానికి, అతని స్వరం గుర్రపు స్వారీ కంటే వేగంగా నన్ను చేరుకుంది. ఒక వ్యక్తి గుర్రంపై అతని వద్దకు వస్తున్నాడు, కానీ మరొక వ్యక్తి ఒక కొండ ఎక్కి అక్కడి నుండి వార్త ప్రకటించాడు. "చివరికి నేను ఎవరి గొంతు విన్నానో ఆ వ్యక్తి శుభవార్తతో వచ్చినప్పుడు, నేను వెంటనే నా రెండు వస్త్రాలను తీసివేసి, నాకు శుభవార్త తెచ్చినందుకు కృతజ్ఞతగా వాటిని అతనికి బహుమతిగా ఇచ్చాను." మరల ఇలా తెలిపాడు. "అల్లాహ్ ప్రమాణం!, ఆ సమయంలో నా దగ్గర ఆ రెండు వస్త్రాలు తప్ప మరేమీ లేవు. తరువాత నేను మరో రెండు బట్టలు అరువు తెచ్చుకుని, వాటిని ధరించి, ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. "నేను ముందుకు వెళుతుండగా, నా పశ్చాత్తాపం అంగీకరించినందుకు నన్ను అభినందిస్తూ ఒకరి తర్వాత ఒకరు నన్ను కలిశారు. వారు, 'సంతోషించు, ఎందుకంటే అల్లాహ్ మీపై దయ చూపాడు మరియు మీ పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు' అని అన్నారు."

హజ్రత్ కఅబ్ ఇలా కొనసాగించాడు. "చివరికి, నేను మసీదులోకి ప్రవేశించాను మరియు దైవ ప్రవక్త (స) అక్కడ కూర్చుని, ప్రజలతో చుట్టుముట్టబడి ఉండటం చూశాను. తల్హా బిన్ ఉబైదుల్లా నన్ను చూసిన వెంటనే, అతను నా వైపు త్వరపడి, నా కరచాలనం చేసి, నన్ను అభినందించాడు. అల్లాహ్ ప్రమాణం!, ముహాజిరీన్లలో ఆయన తప్ప మరెవరూ నన్ను పలకరించడానికి లేవలేదు. తల్హా చేసిన ఈ ఉపకారాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను." హజ్రత్ కఅబ్ ఇలా అన్నారు: "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు అస్సలాము అలైకుం చెప్పినప్పుడు వారి ముఖం ఆనందంతో ప్రకాశించింది, మరియు వారు ఇలా సమాధానమిచ్చారు, 'మీ తల్లి మిమ్మల్ని కన్నప్పటి నుండి నేటి వరకు మీరు గడిచిన రోజులలో ఇదే అత్యుత్తమ రోజుగా ఆనందించండి'. అందుకు నేను అడిగాను, 'ఓ అల్లాహ్ ప్రవక్త! ఇది మీ నుండి వచ్చిన శుభవార్తనా లేక సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి వచ్చినదా?' వారు ఇలా జవాబిచ్చారు. 'కాదు, ఇది అల్లాహ్ నుండి వచ్చినదేనా'.

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంతోషంగా ఉన్నప్పుడు, వారి ముఖం చంద్రుని ముక్కలా ప్రకాశించేది, వారి ముఖ తేజస్సు ద్వారా మనం వారి (స) ఆనందాన్ని గుర్తించగలం.

"నేను వారి ముందు కూర్చున్నప్పుడు, 'ఓ అల్లాహ్ ప్రవక్త (స), నా పశ్చాత్తాపాన్ని అంగీకరించినందుకు కృతజ్ఞతగా, అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) కోసం నా మొత్తం ఆస్తిని దానధర్మంగా వదులుకోవాలనుకుంటున్నాను' అని అన్నాను. అందుకు "ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, 'మీ సంపదలో కొంత మీ కోసం ఉంచుకోండి, ఎందుకంటే అది మీకు మంచిది.' అన్నారు. అప్పుడు నేను ఖైబర్లో ఉన్న భాగాన్ని ఉంచుకుంటాను' అని అన్నాను. "నేను మరల ఇలా అన్నాను. 'ఓ అల్లాహ్ ప్రవక్త! నా సత్యసంధత కారణంగా అల్లాహ్ నన్ను రక్షించాడు మరియు నా పశ్చాత్తాపంలో భాగంగా, నేను బ్రతికి ఉన్నంత కాలం సత్యాన్నే మాట్లాడతాను. అల్లాహ్ ప్రమాణం!, అల్లాహ్ నన్ను పరీక్షించిన దానికంటే నిజం మాట్లాడినందుకు ఎక్కువగా పరీక్షించిన ఏ ముస్లిం గురించి నాకు తెలియదు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ముందు సత్యాన్ని ఒప్పుకున్నప్పటి నుండి ఈ రోజు వరకు, నేను ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ అబద్ధం చెప్పలేదు మరియు నేను బ్రతికి ఉన్నంత కాలం అల్లాహ్ నన్ను అబద్ధం నుండి రక్షిస్తూనే ఉంటాడని నేను ఆశిస్తున్నాను.

అప్పుడు అల్లాహ్ తన ప్రవక్త (స)పై తన దైవవాణి ద్వార ఈ విషయాన్ని వెల్లడి చేశాడు: ""ఖచ్చితంగా అల్లాహ్ ప్రవక్తపై, వలస వచ్చిన వారిపై మరియు కష్ట సమయంలో వారిని అనుసరించిన సహాయకుపై కరుణతో అనుగ్రహించాడు. వారిలో ఒక వర్గం వారి హృదయాలు దాదాపుగా కుంగిపోయే అవకాశం ఉన్నప్పటికి అతడు మళ్ళీ వారి పట్ల దయను చూపించాడు. నిశ్చయంగా, అల్లాహ్ వారి పట్ల కరుణామయుడు, కరుణామయుడు."

హజ్రత్ కఅబ్ ఇలా అన్నారు, "అల్లాహ్ ప్రమాణం!, అల్లాహ్ నన్ను ఇస్లాం వైపు నడిపించిన తర్వాత, నా దృష్టిలో ఆయన ఇంతకంటే గొప్ప వరం ఎన్నడూ నాకు ఇవ్వలేదు – నేను దైవ ప్రవక్తకు నిజం చెప్పాను. నేను ప్రవక్త(స)కు అబద్ధం చెప్పనందుకు అల్లాహ్ కు స్తోత్రం, ఎందుకంటే నేను అలా చేసి ఉంటే, అబద్ధం మాట్లాడేవారు నాశనమైనట్లే నేను కూడా నశించిపోయేవాడిని."

హజ్రత్ కబ్రా ఇలా అన్నారు, "మేము, ముగ్గురు వ్యక్తులు, అల్లాహ్ ప్రవక్త (స) ప్రమాణం చేసిన వారి సాకులను అంగీకరించిన వారికి పూర్తిగా భిన్నంగా ఎక్కువ ప్రభావశీలురుగా ఉన్నాము. వారు ప్రవక్త (స) ముందు ప్రమాణం చేశారు. కావున ప్రవక్త (స) వారి బైఅత్ తీసుకొని, వారిని క్షమించమని అల్లాహ్‌ను అడిగాడు. కానీ మా వ్యవహారాన్ని మాత్రం అల్లాహ్ నుండి తీర్పు ఇచ్చే వరకు ప్రక్కన పెట్టారు. కావున అల్లాహ్ ఇలా అన్నాడు.

'అదే విధముగా వ్యవహారం వాయిదా వేయబడిన ముగ్గురిని కూడ అల్లాహ్ అనుగ్రహించాడు. ' ఈ వచనంలో వెనుక వేయబడిన అని చెప్పిన వాక్యానికి అర్థం యుద్ధం నుండి వెనుక ఉన్నవారని కాదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రమాణం చేసిన వారి విషయంలో కాకుండా, మా కేసు గురించి అల్లాహ్ నిర్ణయం తీసుకోవడంలో వాయిదా వేయడాన్ని సూచిస్తుంది, ప్రవక్త (స) వారి సాకులను అంగీకరించారు. కాని మేము సత్యం తెలిపాము. "

(సహీ–బుఖారీ, కితాబుల్–మఘాజీ, బాబ్ హదీత్ కబ్ బిన్ మాలిక్, హదీత్ 4418, అనువాదం, వాల్యూమ్. 9, పేజీలు. 304–317)

ఈ సమయంలో, నేను ముగ్గురు మృతులనుగూర్చి ప్రస్తావించి, వారి జనాజ నమాజ్‌ను చదివించబోతున్నాను కాబట్టి, ఈ సంఘటనలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తమదైన శైలిలో పేర్కొన్న ప్రస్తావనను తరువాత ప్రస్తావించుతాను.

మృతుల ప్రస్తావనలో మొదటి ప్రస్తావన హాఫీజ్ ముహమ్మద్ ఇబ్రహీం అబిద్ సాహిబ్ గారిది. అతను ఒక మిషనరీ. ఆయన ఇటీవల 72 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అతను చక్వాల్ ప్రాంతంలో జన్మించాడు. ఆయన 1967లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారి చేతుల్లో బైఅత్ చేసి అహ్మదీయత్ సంఘంలోకి ప్రవేశించారు. మృతుడు అంధుడిగా జన్మించాడు. ఆయన తన గ్రామంలో నివసిస్తున్నప్పుడు పవిత్ర ఖురాన్‌ను జ్ఞాపకం చేసుకున్నారు. ఆయన 1967లో జామియా అహ్మదీయలో చేరాడు మరియు 1977లో జామియా నుండి తన షాహిద్ డిగ్రీని పొందాడు, అరబి ఫాజిల్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. మిషనరీగా, ఆయనకు ఇస్లా–ఓ–ఇర్షాద్ ముఖామిలో, తరువాత మదరసతుల్ హిఫ్జ్‌లో ఉపాధ్యాయుడిగా సేవ చేసే అవకాశం లభించింది. ఆయన ఫైసలాబాద్‌లోని ఒక గ్రామంలో కూడా పనిచేశారు. ఆ తర్వాత ఇండోనేషియాలో రెండు సంవత్సరాలు మిషనరీగా సేవ చేసే అవకాశం లభించింది. ఆయన ఇస్లా–ఓ–ఇర్షాద్ మర్కజియాలో పనిచేశారు, ఆపై దారుల్ జియాఫత్‌కు మిషనరీగా నియమించబడ్డారు. అంధుల కోసం ఒక సంఘం కూడా ఏర్పడింది, దాని కోసం ఆయన 2000లో కార్యదర్శి అయ్యారు. ఖిలాఫత్ లైబ్రరీలో సేవలు అందించే అవకాశం కూడా ఆయనకు లభించింది. ఆయన బ్రెయిలీని కూడా నేర్చుకున్నారు.

బంగ్లాదేశ్‌లో మిషనరీగా ఉన్న ఇమ్దాదుర్ రెహమాన్ సిద్ధిఖీ సాహిబ్ ఇలా అంటున్నాడు, "మేము జామియా అహ్మదియ్య రబ్వాలో కలిసి చదువుకున్నాము; హాఫీజ్ సాహిబ్ చాలా తెలివైనవాడు మరియు మేధావి. అతనికి అద్భుతమైన జ్ఞాపకశక్తి ఉంది; ఖురాన్ సూక్తిలోని ఒక చిన్న భాగాన్ని హాఫీజ్ సాహిబ్ ముందు ప్రస్తుతించినప్పుడు, అది పవిత్ర ఖురాన్‌లో ఎక్కడి నుండి వచ్చిందని అడిగితే, హాఫీజ్ సాహిబ్ ఒక నిమిషం ఆలోచించి, ఆ సూక్తి నిర్దిష్టంగా అధ్యాయం ప్రారంభంలో లేదా మధ్యలో ఉందని చెప్పేవాడు. జామియాలో ప్రొఫెసర్లు చేసిన బోధనను హాఫీజ్ సాహిబ్ బాగా గుర్తుంచుకునేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు హాఫీజ్ సాహిబ్ పట్ల ప్రత్యేక దయ చూపించారు. దీని ఫలితంగానే అతనికి జామియాలో ప్రవేశం లభించింది. అతను ఎటువంటి పాఠశాల విద్యను పొందలేదు, అయినప్పటికీ అతను జామియాలో అద్భుతమైన విద్యను పొందాడు. అతను ఏదైనా ఇబ్బందిని ఎదుర్కొన్నప్పుడల్లా, అతను వెంటనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ వద్దకు వెళ్లేవాడు మరియు వారి నుండి మార్గదర్శకత్వం కోరేవాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు అతని పట్ల గొప్ప దయ చూపించేవారు.

అదేవిధంగా, హనీఫ్ మహమూద్ సాహిబ్ కూడా అతని గురించి చాలా రాశారు; నేను దానిలో కొంత భాగాన్ని ప్రస్తావిస్తాను. అతను ఇలా వ్రాసాడు."ఒకసారి, నేను ఏడున్నర సంవత్సరాల తర్వాత ఆఫ్రికా నుండి తిరిగి వచ్చాను. నేను అతని చేతిని గట్టిగా పట్టుకున్నాను; అయితే, నేను ఏమీ అనలేదు. హాఫీజ్ సాహిబ్ నన్ను వెంటనే గుర్తించాడు; అతను నా పేరును ప్రస్తావించి, 'నువ్వు ఎప్పుడు తిరిగి వచ్చావు?' అని అడిగాడు. ఏడున్నర సంవత్సరాల తర్వాత కూడా, నా చేతిని తాకడం ద్వారా, అతను నన్ను గుర్తించగలిగాడు. హాఫీజ్ సాహిబ్ తన పవిత్ర ఖురాన్ పారాయణంలో ఎటువంటి తప్పులు జరగకుండా చూసుకుంటానని గర్వముగా చేప్పుకునేవారు. మరియు ఇది ఖచ్చితంగా నిజం."

హనీఫ్ సాహిబ్ జల్సా కోసం ఇక్కడకు వచ్చి నన్ను కలిశానని ఈ క్రింది సంఘటనను రాశాడు. అతను నన్ను చూశానని నాకు చెప్పాడు. ఆ సమయంలో, నేను అతనితో, "నువ్వు చూడలేవు కదా! నువ్వు నన్ను ఎలా చూశావు?" అని అడిగాను, అందుకు అతను "నా మనస్సుతో చూశాను. హృదయంతో నేను చూసినది భౌతిక కళ్ళకు కనిపించదు." అతను చాలా నిజాయితీ మరియు విధేయతను కలిగి ఉన్నాడు.

అదేవిధంగా, అతను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకాల నుండి అనేక ఉపదేశాలను కంఠస్థం చేసుకున్నాడు; దీని గురించి వివిధ వ్యక్తులు నాకు కూడా రాశారు. అతను దాదాపు 47 సంవత్సరాలు జమాత్‌కు సేవ చేయగలిగాడు. అతనికి ఖిలాఫత్ పట్ల ప్రగాఢమైన ప్రేమ ఉంది. అల్లాహ్ దయవల్ల, అతను ఒక మూసీ. అతనికి భార్య, ఇద్దరు కుమారులు మరియు నలుగురు కుమార్తెలు ఆయన జ్ఞాపకంగా ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనిని కరుణించుగాక!, అతనిని అనుగ్రహించుగాక!. అతని పిల్లలకు సహనం మరియు సహనాన్ని ప్రసాదించు గాక!.

రెండవ ప్రస్తావన షేక్ అబూ బకర్ జార్జ్ సాహిబ్ గారిది, అతను లైబీరియాలో స్థానిక మిషనరీగా ఉన్నాడు. అతను ఇటీవల 70 సంవత్సరాల వయస్సులో స్వల్ప అనారోగ్యంతో మరణించాడు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అతను కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో పోరాడుతున్నాడు.

1980లో సియెరలియోన్‌లో ఆయన బైఅత్ చేసి అహ్మదీయత్‌లో చేరారు. ప్రాపంచిక పరంగా, ఆయన చాలా ధనవంతుడు. పదవీ విరమణ తర్వాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయన హృదయంలో జమాఅత్‌కు సేవ చేయాలనే అసాధారణమైన మక్కువను ఉంచాడు. 60 ఏళ్ల వయసు వచ్చే ముందు, ఆయన పవిత్ర ఖురాన్ పఠనం చేసినప్పటికీ, అది అంత గొప్పది కాదు; అయితే, ఈ వయస్సు నుండి, ఆయన దీనిపై ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, పవిత్ర ఖురాన్‌ను సరిగ్గా పఠించడం నేర్చుకున్నాడు.

ఆయన తన జీవితాంతం జమాఅత్‌కు సేవ చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. అధికారికంగా జీవిత భక్తుడు కాకపోయినా, ఆయన జీవిత భక్తుడి కంటే చాలా గొప్ప స్ఫూర్తిని ప్రదర్శించారు. జమాత్‌కు సేవ చేయడంలో మరియు జమాఅత్ సందేశాన్ని ప్రచారం చేయడంలో ఆయన ఎల్లప్పుడూ ముందంజలో ఉండేవారు. జమాత్ ద్వారా ఒక సంవత్సరం ప్రాథమిక విద్యను సంక్షిప్తీకరించిన కోర్సు తర్వాత, ఆయన స్థానిక మిషనరీగా నియమితులయ్యారు. 2012లో, ఆయన తన సొంత నగరంలో స్థానిక మిషనరీగా నియమితులయ్యారు. గంటా నగరంలో ఆయనకు సొంత ఇల్లు కూడా ఉంది, దానిని ఆయన కేంద్రంగా అంకితం చేశారు. ఆ ఇంటి దగ్గర ఒక చిన్న మసీదును కూడా నిర్మించాడు. అలా అతను జమాఅత్‌కు సేవ చేసాడు.

అదే విధంగా, నింబా కౌంటీకి మొదటి మిషనరీగా నియమించబడే అదృష్టాన్ని పొందారు. అతను మరణించే వరకు ఇక్కడ సేవ చేస్తూనే ఉన్నాడు. గంటాలో, అతను మసీదు మరియు మిషన్ హౌస్ కోసం తన వ్యక్తిగత స్థలాన్ని ఇచ్చాడు, దానిపై ఇప్పుడు సెంట్రల్ మసీదు మరియు ప్రాంతీయ మిషన్ హౌస్ ఉంది. అదేవిధంగా, అతను జమాత్‌కు మన్రోవియా శివార్లలో ఒక ప్లాట్ మరియు ఒక చిన్న ఇంటిని కూడా బహుమతిగా ఇచ్చాడు.

మృతుడు ఎల్లప్పుడూ జమాత్‌తో నిజాయితీ మరియు విధేయత యొక్క బంధాన్ని కొనసాగించాడు. వృద్ధాప్యం మరియు బలహీనత ఉన్నప్పటికీ, అతను తన కౌంటీలోని మారుమూల ప్రాంతాలకు నిరంతరం ప్రయాణించేవాడు, నిజానికి మార్గాలు మట్టిగా, మరియు ఎత్తుపల్లాలుగా కష్టంగా ఉండేవి. అతని బోధనా ప్రయత్నాల ఫలితంగా, అనేక చిన్న పట్టణాలు కూడా అహ్మదీయత్ జమాఅత్‌లోకి వచ్చాయి. అతను క్రమం తప్పకుండా ఉపవాసం ఉండటం, నమాజ్ చేయడం మరియు పవిత్ర ఖురాన్ పఠనం చేసేవాడు. అతను క్రమం తప్పకుండా ఆర్థిక విరాళాలు చెల్లించేవాడు. పేదల పట్ల దయతో వ్యవహరించేవాడు, ఆర్థిక త్యాగాలలో ఆసక్తిగా పాల్గొన్నాడు మరియు నీతిమంతుడు మరియు నిజాయితీపరుడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, అతను ఒక మూసి. ఆయన మరణించిన తర్వాత, వసియ్యత్ చందాను లెక్కించినప్పుడు, దాదాపు 4,00,000 లైబీరియన్ డాలర్ల అదనపు మిగులు ఉంది. ఆయనకు ఖిలాఫత్‌తో ప్రగాఢ బంధం ఉంది.

ఆయనకు ఇద్దరు భార్యలు, ముగ్గురు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అల్లాహ్ తన క్షమాపణ మరియు దయను ప్రసాదించి, ఆయన సంతానానికి జమాత్‌తో విధేయత బంధాన్ని కొనసాగించడానికి వీలు కల్పించుగాక!.

మూడవ ప్రస్తావన లైబీరియాకు చెందిన డాక్టర్ ఫజల్ మహమూద్ భున్నూ సాహిబ్ భార్య సమీనా భున్నూ సాహిబా గారిది. ఆమె కూడా ఇటీవలే మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

ఆమె హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి సహచరుడైన హజ్రత్ మౌలానా అబ్దుర్ రహీమ్ దర్ద్ సాహిబ్ గారి మనవరాలు. దర్ద్ సాహిబ్ కూడా ఇక్కడ యు.కే‌లో మిషనరీగా పనిచేశారు. మృతురాలు రబ్వా నుండి బి.ఎ. పట్టా పొందారు మరియు తరువాత లాహోర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి అరబిక్‌లో ఎం.ఎ. పూర్తి చేశారు. ఆమె తన జీవిత సమర్పితుడైన భర్తతో పాటు దాదాపు 35 సంవత్సరాలు ఆఫ్రికాలో గడిపింది, అన్ని రకాల సవాళ్లను ఎంతో ధైర్యంతో ఎదుర్కొని, ప్రతి పరిస్థితిలోనూ దృఢంగా ఉంది. జీవితంలోని అన్ని దశలలోనూ, ఆమె జీవిత సమర్పితుని యొక్క డిమాండ్లను ఉల్లాసంగా మరియు పూర్తి సంతృప్తితో నెరవేర్చింది మరియు ఆమె వివాహ జీవితంలో, ఆమె ప్రేమ మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రయత్నించింది.

ఆమె దగ్గరి బంధువు – ఆమె వదిన " మృతురాలు కుటుంబ సంబంధాలను కొనసాగించడంలో మరియు బలోపేతం చేయడంలో గొప్ప పాత్ర పోషించిందని మరియు ప్రతి ఒక్కరినీ చాలా ప్రేమ మరియు ఆప్యాయతతో చూసుకున్నారని" కూడా ఆమె గురించి రాశారు.

ఫ్రెంచ్ డెస్క్ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ ఘని జహంగీర్ సాహిబ్, సమీనా సాహిబా భర్త ఫ్రాన్స్‌కు చెందినవాడని, ఆయనకు జహంగీర్ సాహిబ్‌తో అనుబంధం ఉందని రాశారు; ఫలితంగా, ఆయనకు సమీనా సాహిబా మరియు ఆమె తల్లి తెలుసు. అతను ఇలా వ్రాశాడు, "డాక్టర్ సాహిబ్ పదవీ విరమణ తర్వాత, ఆమె పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లడానికి ఇష్టపడుతుందా లేదా మారిషస్‌కు వెళ్లడానికి ఇష్టపడుతుందా అని నేను ఒకసారి మృతురాలిని అడిగాను, ఎందుకంటే ఆమె అత్తమామలు మారిషస్‌కు చెందినవారు." ఆమె ఇలా సమాధానమిచ్చింది, "లేదు, నేను ఆఫ్రికన్‌ను అయ్యాను. నేను పాకిస్తాన్‌కు లేదా మారిషస్‌కు వెళ్లడానికి ఇష్టపడను; నేను ఆఫ్రికాను ప్రేమిస్తున్నాను మరియు నేను ఎప్పటికీ ఇక్కడే ఉండాలని కోరుకుంటున్నాను."

ఆమె ఫ్రెంచ్ మాట్లాడే దేశాలలో నివసించినందున, ఆమె ఫ్రెంచ్‌లో కూడా నిష్ణాతులుగా మారింది. అతను ఇంకా ఇలా చెబుతున్నాడు, "ఒకసారి ఆమె అత్తగారు నాతో ఇలా అన్నారు: 'సమీనా నాకు ఇష్టమైన కోడలు ఎందుకంటే ఆమె తన వద్ద ఉన్నదానితో సంతృప్తి చెందుతుంది మరియు ఎప్పుడూ ఫిర్యాదు చేయదు. వైద్యులు కొన్నిసార్లు మెరుగైన పరిస్థితులను కలిగి ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాలలో – ముఖ్యంగా ప్రారంభ దశలో – వారి ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది మరియు వారు చాలా తక్కువ ఖర్చులతో జీవించవలసి ఉంటుంది. అయినప్పటికీ ఆమె చాలా ఓపికగా మరియు ధైర్యంగా తన భర్తకు మద్దతు ఇచ్చింది మరియు ఆమె భర్త కూడా అతని వక్ఫ్‌ను చాలా నిజాయితీతో నెరవేర్చినాడు."

ఆమె అత్తగారు ఈ క్రింది సంఘటనను వ్రాసింది: "ప్రస్తుతం వైద్యురాలిగా మరియు జీవిత భక్తురాలైన ఆమె కుమార్తె అనిల, ఆసుపత్రిలో పనిచేస్తున్నారు, పాఠశాల నుండి ఇంటికి వచ్చింది, మరియు ఆమె స్కూల్ బ్యాగ్ చిరిగిపోయింది. కొత్తది కొనడానికి బదులుగా, ఆమె తన కూతురితో, 'ఆగు, నేను దాన్ని సరిచేస్తాను' అని చెప్పి, ఆమె దానిని స్వయంగా చేతితో మరమ్మతు చేసింది."

మృతుడు చాలా సరళంగా, క్రమం తప్పకుండా ఐదు పూటల నమాజ్‌లను చేసేవారు. స్నేహశీలియైనవాడు, అత్యంత కరుణామయుడు, దయగలవాడు, అందరి పట్ల శ్రద్ధ వహించేవాడు, ప్రార్థనాపరుడు, ఓపికగలవాడు, కృతజ్ఞతగలవాడు, ఆతిథ్యమిచ్చేవాడు, గొప్ప స్వభావం గలవాడు మరియు పేదల పట్ల దయగలవాడు. బుర్కినా ఫాసోకు వెళ్ళిన కొంతమంది తొలి మిషనరీలు కూడా వారు అక్కడ ఉన్నప్పుడు ఆమె వారిని చాలా జాగ్రత్తగా చూసుకున్నదని, మరియు వారు ఒంటరిగా ఉన్నందున, ఆమె ఎల్లప్పుడూ వారి అవసరాలను పూర్తి చేస్తూ, వారికి ఆహారం మరియు పానీయాలు ఇచ్చేవారని నాకు రాశారు.

ఆమెకు ఖిలాఫత్ పట్ల చాలా అంకితభావం ఉండేది మరియు ఆమె ప్రగాఢమైన ప్రేమను వ్యక్తం చేసింది. అల్లాహ్ దయవల్ల, ఆమె ఒక మూసియా. ఆమెకు ఖిలాఫత్‌తో ప్రగాఢమైన ప్రేమ బంధం ఉంది. ఆమెకు రబ్వాలోని ఫజల్–ఎ–ఒమర్ హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్ మహమూద్ అతీఫ్ సాహిబ్ అనే సోదరుడు మరియు జమాత్ మిషనరీ అయిన హమీద్ మక్సూద్ అతీఫ్ సాహిబ్ అనే మరొక సోదరుడు ఉన్నారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతురాలిని కరుణించుగాక! మన్నించుగాక! ఆమె స్థానాన్ని ఉన్నతీకరించుగాక!. నేను చెప్పినట్లుగా, జుమా నమాజ్ తర్వాత, నేను వారి జనాజ నమాజ్‌ను చదివించుతాను. సమాప్తం.

---

(1వ పేజీ తరువాత) " నేను గతంలోనే ఎంతో స్పష్టముగా, వివరముగా ఈ అంశంను గూర్చి నా రచనలలో ప్రమాణం చేస్తూ ప్రజలకు తెలియజేశాను. ఇప్పుడు కూడ నేను ఈ లేఖను నా ప్రాణములు అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ పై ప్రమాణం చేస్తూ వ్రాస్తున్నాను. అహదీస్‌లలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేర్కొన్నటు వంటి మసీహ్ మౌఊద్‌ను నేనే. సహి బుఖారి, సహి ముస్లిం, ఇతర అహదీస్‌లలో పొందుపర్చబడ్డాయి. వకఫా బిల్లాహి షహీదా.

**(రూహానీ ఖజాయిన్, మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 326-327)**

నన్ను పంపినటు వంటి అట్టి అల్లాహ్ ప్రమాణం! అతడి పేరుతో అసత్యం పలుకడం శాపగ్రస్తుల పని, అతడే నన్ను మసీహ్ మౌఊద్‌గా అవతరింపజేశాడు. నేను ఏ విధముగానైతే ఖుర్‌ఆన్ కరీం సూక్తులను విశ్వసించుచున్నానో అదే విధముగా, ఎలాంటి తారతమ్యం లేకుండా నాపై అవతరించినటు వంటి అల్లాహ్ తాలా యొక్క స్పష్టమైన దైవవాణిపై కూడ విశ్వాసంను కల్గియున్నాను. అతని అసంఖ్యాకమైన సంకేతాల ద్వారా నాకు ఆ దైవవాణి సత్యత అర్థమైనది. నేను ఖాన కాబా వద్ద నిలబడి " నాపై అవతరించినటు వంటి పవిత్రమైన దైవవాణి ఖచ్చితముగా అల్లాహ్ తాలాకు చెందినదే అని నేను ప్రమాణం చేయుదును. అతడే హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ఈసా అలైహిస్సలాం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తన దైవవాణిని అవతరింపజేశాడు.

**(ఏక్ గలతి కా ఇజాలాహ్ పేజి 8,9, ప్రచురణ 1901)**

# జుమా ప్రసంగము

ఇక్కడ కొంతమంది అహ్మదీలు తమ ఛాతీలో పాములను పెంచుతున్నారు. కానీ ఈ పాములు దేవునికి లేదా ఆయన ప్రవక్త(స)కు లేదా ఖలీఫాకు ఎలాంటి హాని కలిగించలేవని వారు గుర్తుంచుకోవాలి. వారు వారికి ఆతిథ్యం ఇచ్చే వారికి మాత్రమే హాని చేయగలరు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, మనం సురక్షితంగా ఉన్నాము, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన రక్షణలోకి తీసుకునే వ్యక్తిని ఎవరు కాటు వేయగలరు? వారు కాటు వేయగల వారిని మాత్రమే కాటు వేస్తారు.

---

కాబ్ బిన్ మాలిక్ సంఘటన నుండి ఎంత గొప్ప పాఠం నేర్చుకోవచ్చో గమనించండి. అతను అన్ని యుద్ధాలలో దైవ ప్రవక్త (స) తో కలిసి పోరాడాడు. మక్కా విజయోత్సవంలో కూడా అతను ఉన్నాడు. అయినప్పటికీ, అతని ఉదాసీనత కారణంగా, అతను తబూక్ యుద్ధంలో వెనుకబడి పోయాడు. దైవ ప్రవక్త అతనికి చాలా కఠినమైన శిక్ష విధించాడు.

---

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న చివరి యుద్ధం తబుక్ యుద్ధమే. అయితే వారు పంపిన చివరి దండ యాత్ర లేదా సైనిక చర్య హజ్రత్ ఉసామా సైనిక చర్య.

---

ఉసామా సైన్యానికి సన్నాహాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణానికి రెండు రోజుల ముందు అనగా శనివారం రోజున పూర్తయ్యాయి మరియు ఇందుకు తగిన ఏర్పాట్లు ప్రవక్త (స) అనారోగ్యానికి గురి కాకముందే ప్రారంభమయ్యాయి. సఫర్ మాసపు చివరి నాటికి, రోమన్‌లతో పోరాడటానికి సన్నాహాలు చేయాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. ఈ క్రమంలో హజ్రత్ ఉసామా రజిను పిలిచి, "మీ తండ్రి హజ్రత్ జైద్ వీరమరణం పొందిన ప్రదేశానికి బయలుదేరండి" అని అన్నారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ క్రీ.శ 05 డిసెంబర్ 2025, ( 05 ఫతహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత జుమా ప్రసంగంలో, హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ మరియు మరికొందరు సహచరులు తబూక్ యుద్ధంలో పాల్గొనకుండా ఇంటి వద్దే ఉండిపోయారని, అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని ప్రస్తావించడం జరిగింది.

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా దీని గురించి చర్చించారు మరియు దీని ద్వారా జమాత్‌ను హెచ్చరించారు. వారు రజి ఇలా పేర్కొన్నారు.

"ఈ యుద్ధంలో ముగ్గురు విశ్వాసులు పాల్గొనలేదని హదీసులో నమోదు చేయబడింది. హదీసులో, వారిలో ఒకరి సుదీర్ఘ ప్రకటన నమోదు చేయబడింది. ఆయన (అంటే, సహచరుడు) ఇలా అంటున్నాడు: 'నేను ప్రవక్త (స) తిరిగి వచ్చిన తర్వాత వారి వద్దకు వెళ్ళినప్పుడు, వెనుకబడి ఉన్న వారిలో ఎవరైనా వచ్చారా లేదా అని, వారు ఏ సాకులు చెప్పారు? మరియు వారితో ఎలా వ్యవహరించారు? అని నేను ప్రజలను అడిగాను.' అందుకు ప్రజలు "వారు రావడంతోనే సాకులు చెప్పి, 'ఓ అల్లాహ్ ప్రవక్త! మా క్షమాపణ కోసం ప్రార్థించండి' అని అన్నారు. ప్రతిగా, ప్రవక్త (స) వారి కోసం ప్రార్థించారు. ఆయన ఇంకా ఇలా అంటున్నాడు (అంటే, హజ్రత్ కఅబ్), 'నేను కూడా ఒక సాకును చెప్పి, ప్రవక్త (స) అసంతృప్తి నుండి బయటపడాలని అనుకున్నాను. అయితే, మరొక ఆలోచన వచ్చింది, మరియు ఇప్పటికే ఎవరు వచ్చారో నేను సహచరులను అడిగాను. వారు కొంతమంది వ్యక్తుల పేర్లను పేర్కొన్నారు, కానీ వారందరూ కపటులు. వారు ఇద్దరు విశ్వాసులను మాత్రమే ప్రస్తావించారు మరియు వారు ఎటువంటి సాకులు చెప్పలేదని చెప్పారు. దీనికి విరుద్ధంగా, వారు తమ తప్పును అంగీకరించారు. దీనిపై, నేను ఇలా అనుకున్నాను నేనే ఎందుకు కపటులతో చేరాలి? సరైన సాకులుగా పరిగణించలేని సాకులు చెప్పే బదులు, నేను తప్పు చేశానని మరియు ప్రవక్త (స) తనకు నచ్చిన విధంగా నాతో వ్యవహరించవచ్చునని స్పష్టంగా చెప్పడం మంచిది. ఈ ఆలోచన నా మనసులోకి రాగానే, నా తప్పును ఒప్పుకోవాలని నిర్ణయించుకున్నాను మరియు అలా చేయడం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను కపటులతో చేరకుండా రక్షించాడు. నేను వెళ్లి ప్రవక్త (స) కు స్పష్టంగా చెప్పాను, ఎందుకంటే నేను నా నిర్లక్ష్యం మరియు అలసత్వం కారణంగానే యుద్ధంలో పాల్గొనలేదు. దీనికి మరే ఇతర చెల్లుబాటు అయ్యే కారణం లేదు. దీనిపై, ప్రవక్త (స) "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ గురించి తన ఆజ్ఞను వెల్లడించే వరకు, మేము మీతో మా సంబంధాలను తెంచుకుంటాము" అని అన్నారు. ఈ సహచరుడి పేరు కాబ్ బిన్ మాలిక్. అతను ఇలా తెలిపాడు. 'ముస్లింలు మాత్రమే మదీనాలో నివసిస్తున్నారు మరియు కపటులలో ఎవరూ కూడా మాతో మాట్లాడటానికి ధైర్యం చేయలేదు కాబట్టి ఈ నిర్ణయం మాకు చాలా బాధ కలిగించింది.'

నేను ఈ మొత్తం సంఘటనను చాలా క్లుప్తంగా ప్రస్తావించాను, ఎందుకంటే నేను గత జుమా ప్రసంగంలోనే ప్రసంగంలో వివరంగా ప్రస్తావించాను. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఒక ఉపన్యాసంలో దీనిని ప్రస్తావించారు మరియు నేను చెప్పినట్లుగా, జమాత్‌కు మార్గదర్శకత్వం ఇవ్వడానికి వారు రజి ఈ సంఘటనను కూడా ప్రస్తావించారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: "నేను ఇక్కడ (ఇది 1936లో ఖాదియన్‌ను సూచిస్తోంది) ఎవరితోనైన మాట్లాడకూడదని చెప్పినచో, (అంటే, శిక్ష విధించబడినచో) వారు స్థానిక ప్రాంతాలలోని అహ్మదీల ఇళ్లకు వెళ్ళడంను చూశాను. స్థానికులు నిర్లక్ష్యంగా ఉన్నట్లు మరియు దీని గురించి తమకు ఏమి తెలియనట్లు ప్రాంతీయులు వ్యవహరిస్తారు. ఇక్కడ కొంతమంది అహ్మదీలు తమ ఛాతీలో పాములను పెంచుతున్నారు. కానీ ఈ పాములు దేవునికి లేదా ఆయన ప్రవక్త(స)కు లేదా ఖలీఫాకు ఎలాంటి హాని కలిగించలేవని వారు గుర్తుంచుకోవాలి. వారు వారికి ఆతిథ్యం ఇచ్చే వారికి మాత్రమే హాని చేయగలరు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, మనం సురక్షితంగా ఉన్నాము, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన రక్షణలోకి తీసుకునే వ్యక్తిని ఎవరు కాటు వేయగలరు? వారు కాటు వేయగల వారిని మాత్రమే కాటు వేస్తారు. వారు చూడగలిగినప్పటికీ, ఈ పాముల కదలికను వారు పట్టించుకోక పోవడం చాలా విచారకరం."

ఆ సమయంలో, కొన్ని విపత్తులు తలెత్తాయి, దాని కారణంగా వారు రజి అలాంటి సూచనలు ఇవ్వవలసి వచ్చింది. మరల వారు రజి ఇలా తెలిపారు. "ఏది ఏమైనప్పటికి మదీనాలోని కపటులు కూడా వారితో మాట్లాడేవారు కాదు. 'కఅబ్ బిన్ మాలిక్ రజి ఇంకా ఇలా చెబుతున్నారు: 'ఈ ఆదేశం తర్వాత కొన్ని రోజులకు, అల్లాహ్ యొక్క ప్రవక్త (స) వారిని తమ భార్యలు మరియు పిల్లలు నుండి కూడా వేరుగా ఉండాలని కూడ ఆదేశించారు. మా ముగ్గురిలో, ఒక సహచరుడు వృద్ధుడు. అతని భార్య దైవ ప్రవక్త (స) వద్దకు వెళ్లి, 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త (స) గారు, నా భర్త ఇప్పటికే తన మరణానికి దగ్గరగా ఉన్నాడు. అతను తినడు, నిద్రపోడు, మరియు అతని వృద్ధాప్యం కారణంగా, అతనికి నిరంతరం సహాయం అవసరం. అతను కొంతకాలంగా దాంపత్య సంబంధాలను కలిగి లేడు. మీరు అనుమతిస్తే, నేను అతనికి ఆహారం మరియు పానీయాలలో సహాయం చేయగలను.' అని విన్నవించుకున్నది. అందుకు దైవ ప్రవక్త (స) 'సరే – మీరు అతనికి ఇంత సహాయం చేయవచ్చు.' అని అనుమతిని ఇచ్చారు. "హజ్రత్ కఅబ్ రజి ఇలా అంటున్నారు, 'అప్పుడు నేను కూడా ఇలాంటి అనుమతిని అభ్యర్థించాలని నాకు అనిపించింది. కానీ నేను అనుకున్నాను – అతను వృద్ధుడు, అయితే నేను చిన్నవాడిని. అది నాకు సముచితం కాదు. కాబట్టి నేను నా భార్యతో, "నీ తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళు, లేకపోతే నేను ఒక రోజు నిన్ను పిలుస్తాను మరియు నువ్వు నిరాకరిస్తావు" అని అన్నాను. మరెవరూ నాతో మాట్లాడతారని నేను అనుకోలేదు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రేమ మరియు కరుణ కారణంగా, నా బాధను చూసి, వారే నాపై జాలిపడతారని నేను అనుకున్నాను. ఈ కారణంగా, నేను ప్రవక్త (స) సమావేశానికి వెళ్లి "అస్సలాము అలైకుం" అని బిగ్గరగా పలికేవాడిని. తరువాత ప్రవక్త (స) గారి శుభప్రదమైన పెదవులు కదిలాయో లేదో అని చూసేవాడిని. కానీ ప్రవక్త (స) సమాధానం చెప్పేవారు కాదు. బహుశా వారి పెదవులు కదిలిపోయాయో లేదో అనుకుంటూ నేను ఆందోళన చెందుతాను, కానీ నేను దానిని చూడలేదు. అప్పుడు నేను అక్కడ కూర్చోవడం వదిలి, మళ్ళీ తిరిగి వచ్చి, "అస్సలాము అలైకుం" అని బిగ్గరగా చెప్పి, ప్రవక్త (స) పెదవుల కదలికను

చూసేవాడిని. అప్పుడు నేను మళ్ళీ వెళ్ళిపోయేవాడిని. అయినా కూడ ప్రవక్త (స) సమాధానం చెప్పలేదు. కాని అప్పుడప్పుడు ప్రవక్త (స) తన కంటి మూల నుండి నన్ను చూసేవారు. "అతను ఇలా కొనసాగిస్తున్నాడు: 'చాలా రోజులు గడిచిన తర్వాత, నేను నా బంధువు వద్దకు వెళ్ళాను, అతనితో నేను ఎప్పుడూ కలిసి భోజనం చేసి జీవించాను. అతను తన తోటలో పని చేస్తున్నాడు. నేను, "నా సోదరా, నువ్వు నా నమ్మకస్థుడివి. మనము ఎల్లప్పుడూ కలిసి జీవించాము మరియు ఒకరికొకరు ఏమీ దాచలేదు. నేను నిజాయితీపరుడైన ముస్లింనని మరియు నాలో కపటత్వం యొక్క భీజం లేదని మీకు బాగా తెలుసు. నేను ఈ రోజు చాలా ఆందోళనతో మిమ్మల్ని అడగడానికి వచ్చాను - చెప్పు, నేను కపటుడినినా?" అతను సమాధానం చెప్పలేదు. అతను ఆకాశం వైపు మాత్రమే తన చూపును ఎత్తాడు, అంటే: "అల్లాహ్ మరియు అతని ప్రవక్తకే బాగా తెలుసు."

"అప్పుడు అతను ఇలా అంటాడు, 'నాకు అత్యంత సన్నిహితుడైన అలాంటి సోదరుడు నాకు ఈ సమాధానం ఇచ్చినప్పుడు, భూమి నాకు సంకుచితంగా అనిపించింది. నేను భయాందోళనకు గురై, తోట గోడ ఎక్కి, ఉన్మాదంతో నగరం వైపు పరిగెత్తాను. నేను మదీనా దగ్గరకు వచ్చినప్పుడు, ఒక వ్యక్తి నా దగ్గరికి వచ్చి, "నువ్వు ఫలానా?" అని అడిగాడు. నేను, "అవును" అని అన్నాను. అతను నాకు ఒక లేఖ ఇచ్చి, "ఇది ఫలానా రాజు నుండి వచ్చింది" అని అన్నాడు - రోమన్ సామ్రాజ్యం కింద క్రైస్తవ అరబ్ పాలకుడు. "'నేను లేఖను తెరిచాను. అందులో, అతను ఇలా వ్రాశాడు: "మీరు అరబ్బులలో గొప్పవారిలో ఒకరని మేము తెలుసుకున్నాము, అయినప్పటికీ ముహమ్మద్ (స) మిమ్మల్ని అవమానించాడు, అయితే మీరు గౌరవానికి అర్హులు." "నువ్వు మా దగ్గరికి వస్తే, నీ నిజమైన హోదా ప్రకారం మేము నిన్ను చూస్తాము." "కఅబ్ బిన్ మాలిక్ రజి ఇలా కొనసాగించాడు. 'నా సోదరుడు (అంటే, తోటకి వెళ్ళినప్పుడు అతని బంధువు ఇచ్చిన సమాధానం ద్వారా. ఆ సమయంలో అతను చాలా బాధపడ్డాడు) ఇచ్చిన సమాధానం నుండి నా హృదయం ఇప్పటికే బాధలో ఉంది. నేను ఈ లేఖను చదివినప్పుడు, నేను షాక్ స్థితికి గురయ్యాను మరియు నేను ఇలా అనుకున్నాను: "ఇది సాతాను చివరి దాడి. ఇది నన్ను నాశనం చేయకూడదు!" కాబట్టి నేను ఆ రాయభారితో, "నన్ను అనుసరించు" అని అన్నాను. సమీపంలో, ఒక వ్యక్తి కొలిమిని వెలిగిస్తున్నాడు. నేను లేఖను ముక్కలుగా చేసి మంటల్లో పడేశాను. నేను, "ఇది నా సమాధానం అని నీ రాజుకు చెప్పు" అని అన్నాను. ""'వారి విచారణ యొక్క చివరి క్షణాలు ఇవి. చివరికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయ చూపించి, వారి తప్పు క్షమించబడిందని అల్లాహ్ ప్రవక్త (స)కు వెల్లడించాడు."

(ఖుత్బాత్-ఎ-మహ్మద్, వాల్యూమ్. 17, శుక్రవారం ప్రసంగం 9 అక్టోబర్ 1936, పేజీలు. 655-658)

మరొక చోట, హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "కాబ్ బిన్ మాలిక్ సంఘటన నుండి ఎంత గొప్ప పాఠం నేర్చుకోవచ్చో గమనించండి. అతను అన్ని యుద్ధాలలో దైవ ప్రవక్త (స) తో కలిసి పోరాడాడు. మక్కా విజయోత్సవంలో కూడా అతను ఉన్నాడు. అయినప్పటికీ, అతని ఉదాసీనత కారణంగా, అతను తబూక్ యుద్ధంలో వెనుకబడి పోయాడు. దైవ ప్రవక్త అతనికి చాలా కఠినమైన శిక్ష విధించాడు, ప్రవక్త (స) తనవైపు నుండి సలాంకు సమాధానం కూడ తిరిగి ఇవ్వలేదు. ముస్లింలు అతనితో మాట్లాడకుండా ప్రవక్త(స) నిషేధించాడు. అతని భార్య కూడా అతని నుండి వేరుగా ఉండాలని ఆదేశించబడింది. ఈ సమయంలోనే గస్సాని రాజు దూత ఒక లేఖను తీసుకువచ్చాడు, అందులో ఇలా వ్రాయబడింది: 'మీ సహచరుడు మీకు తగిన గౌరవం ఇవ్వలేదు; వచ్చి నాతో ఉండండి.' కాబ్, 'ఇది సాతాను నుండి వచ్చిన చివరి దాడి' అని అన్నాడు మరియు దీనితో, అతను ఆ లేఖను మంటలో వేశాడు. ఆ తర్వాత తన రాజుకు తన సమాధాన్ని తెలియజేయమని దూతతో చెప్పాడు."

ఆ సమయంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇంకా ఇలా అన్నారు:

"జమాత్‌లోని కొంతమంది సభ్యులు ఉన్నారు, వారిని ఏదైనా విషయంపై ప్రశ్నిస్తే, 'మా సేవలకు ఎటువంటి పరిగణన చూపబడలేదు మరియు మాకు తగిన గౌరవం ఇవ్వబడలేదు' అని సమాధానం ఇస్తారు. జమాత్ యొక్క పరిపాలనా వ్యవస్థ ఒక విషయం. ఒకరు అందించే సేవలు ఒక ప్రత్యేక విషయం అని గుర్తుంచుకోవాలి. మరియు జమాత్ వ్యవస్థను నిలబెట్టడానికి, తప్పు చేసిన వ్యక్తిని

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

వారు ఎవరైనా కావచ్చు అనే దానితో సంబంధం లేకుండా ప్రశ్నించాలి. కాబట్టి, దేవుని ఆజ్ఞకు అనుగుణంగా, సాతాను పారిపోయే విధంగా విశ్వాసం మార్గంలో పోరాడండి. కానీ ప్రశంసలు పొందడం కోసం అలా చేయవద్దు, లేదా వారి తప్పుల పరిణామాల నుండి తప్పించుకోవడానికి అలా చేయవద్దు. ఇంకా, సర్వశక్తిమంతుడైన దేవుని ముందు మీ అనుగ్రహాల గురించి గొప్పలు చెప్పుకోకండి, నిందలు లేదా హాని చేయవద్దు. అన్ని విధాలుగా ఇస్లాంకు సేవ చేయండి. " (ఖుత్బాత్-ఎ-మహ్మద్, వాల్యూమ్. 5, శుక్రవారం ప్రసంగం 27 జూలై 1917, పేజీలు. 527-528)

వారు అందించిన ఉపకారాలను గుర్తు చేయకూడదు; ఇది అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి మరియు సేవ చేయడానికి ఒక స్ఫూర్తిగా ఉండాలి.

ఇది వారి రజి ఖిలాఫత్ యొక్క ప్రారంభ ప్రసంగాల నుండి సారాంశం; మొదటిది 1936 నాటిది.

తబూక్ యుద్ధం యొక్క ప్రయాణం చాలా తెలివైన మరియు శుభకరమైన ప్రయాణం అని నిరూపించబడింది, ముస్లింల భయం అరేబియా ప్రాంతం అంతటా స్థిరపడింది మరియు తక్కువ సమయంలోనే, ఇస్లాం జెండా అరేబియా అంతటా రెపరెపలాడడం ప్రారంభించింది.

(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీ. 363)

ఈ విధంగా, దీని గురించి కూడా, హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు, "తబూక్ నుండి తిరిగి వచ్చిన తర్వాత, తాయిఫ్ ప్రజలు కూడా వచ్చి ఇస్లాంను అంగీకరించారు. (ముందు, వారు పోరాటంలో మొండిగా ఉన్నారు కానీ తరువాత వారు వారి పాలనను అంగీకరించారు.) తదనంతరం, వివిధ తెగలు వంతుల వారీగా వచ్చి ఇస్లామిక్ పాలనలో జీవించడానికి అనుమతి కోరారు మరియు తక్కువ వ్యవధిలో, ఇస్లామిక్ జెండా మొత్తం అరేబియాపై రెపరెపలాడింది."

తిరిగి వచ్చిన తర్వాత, నజ్రాన్ వైపు హజ్రత్ ఖలీద్ బిన్ వలిద్ దండయాత్ర అని పిలువబడే ఒక ప్రయాణం కూడా జరిగింది, ఇది బాను హరిస్ బిన్ కాబ్ నుండి వచ్చిన బాను అబ్ద్ అల్-మదాన్ వద్దకు వెళ్ళింది.

అబ్ద్ అల్-మదాన్, ఈ తెగకు చెందినవాడు, బాను హరిస్ యొక్క పూర్వీకుడు, మరియు అతని పేరు 'అమర్ బిన్ యాజిద్. ఇబ్న్ సాద్ కథనం ప్రకారం, ఈ దండయాత్ర హిజ్రి10వ సం|| రబీఉల్-అవ్వల్ లో జరిగింది, అయితే ఇబ్న్ హిషామ్ ప్రకారం, ఈ దండయాత్ర హిజ్రి10వ సం|| రబీఉల్ అఖిర్ లేదా జుమాదా అల్-ఉలా లో జరిగింది. సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి గారు ఖలీద్ బిన్ వలిద్ నజ్రాన్ వైపు దండయాత్ర తేదీని రబీఉల్-అవ్వల్, 10 హిజ్రిగా పేర్కొన్నారు.

(ఇబ్న్ సాద్, అత్తబ్ఖాతుల్ కుబ్రా, వాల్యూం. 2, పేజి. 128; దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 1990,) ( సీరతుల్-నబావియా, లిఇబ్న్ హిషామ్, పేజి 861దారుల్-కుతుబుల్ -ఇల్మియా, 2001,) (సిరతుల్-నబవియా వా అఖ్బర్-ఉల్-ఖులాఫా, వాల్యూం 2, పార్ట్ 3-4, కుతుబుల్ సఖాఫియా, పేజి 385-386;, 1987)

ఏదేమైనప్పటికీ, వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: దైవ ప్రవక్త (స) హజ్రత్ ఖలీద్ రజిను పోరాడటానికి ముందు అక్కడి వారిని మూడుసార్లు ఇస్లాంలోకి ఆహ్వానించమని ఆదేశించాడు, అంటే, యాత్ర పంపబడిన వ్యక్తులు. వారు అంగీకరిస్తే, అది మంచిది; లేకపోతే వారితో పోరాడండి. దీని అర్థం వారు మీతో పోరాడటానికి ప్రయత్నించినప్పటికీ, మీరు వారికి ఇస్లాం బోధనలకు మూడుసార్లు ఆహ్వానం ఇవ్వాలి. ఆ తర్వాత కూడా వారు పోరాడాలని కోరుకుంటే, అలాగే ఉండండి; వారిపై యుద్ధం చేయండి.

కాబట్టి, హజ్రత్ ఖలీద్ రజి సరిగ్గా అలాగే చేశాడు మరియు వారందరూ ముస్లింలుగా మారారు. అందువల్ల, హజ్రత్ ఖలీద్ రజి వారి మధ్యనే ఉన్నాడు (అంటే ఆయన వారికి బోధించాడు, మరియు యుద్ధం జరగలేదు), మరియు వారు ముస్లింలుగా మారారు. హజ్రత్ ఖలీద్ వారి మధ్యనే ఉండి ఇస్లాం, అల్లాహ్ గ్రంథం మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ గురించి వారికి బోధించడం ప్రారంభించాడు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖలీద్‌కు సూచించినది ఇదే.

దీని తరువాత, హజ్రత్ ఖలీద్ రజి దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu,***

సల్లం) కు ఒక లేఖ పంపారు. ఆ లేఖలో ఆయన ఇలా వ్రాశాడు: "ఖలీద్ బిన్ వలీద్ నుండి అల్లాహ్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వ బర్ కాతహు. ఆ దేవుడిని తప్ప వేరే దేవుడు లేడని నేను స్తుతిస్తున్నాను. దీని తరువాత: ఓ అల్లాహ్ ప్రవక్త!. అల్లాహ్ మీపై దయ చూపుగాక. మీరు నన్ను బను హరిస్ వద్దకు పంపి, వారిని మూడు రోజులు ఇస్లాం వైపు ఆహ్వానించమని నాకు సూచించారు. అప్పుడు వారు ఇస్లాంను అంగీకరిస్తే, నేను వారి మధ్య ఉండి ఇస్లాం ఆజ్ఞలను, పవిత్ర ఖురాన్‌ను మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్‌ను వారికి బోధించాలి. మరియు వారు ఇస్లాంను అంగీకరించకపోతే, నేను వారిపై యుద్ధం చేయాలి.

(కొన్ని విషయాలు వివరంగా లేవు మరియు ఇతర ప్రదేశాలలో, కొన్ని విషయాలు మరియు నివేదికలు వివరంగా కనిపిస్తాయి, ఇతరులను బలవంతముగా ముస్లింగా మార్చడం ఇస్లాం బోధన కాదు. వారు ఒక ఒప్పందంలోకి ప్రవేశించకపోతే, లేదా వారు ఇంకా పోరాడటానికి ప్రయత్నిస్తే, వారికి వ్యతిరేకంగా పోరాడటానికి అనుమతి ఇవ్వబడుతుంది. కాబట్టి, నేను వారి వద్దకు వచ్చాను మరియు మీ సూచన ప్రకారం, నేను వారిని మూడు రోజులు ఇస్లాం వైపు ఆహ్వానించాను మరియు నేను వారి వద్దకు గుర్రాలను పంపాను: 'ఓ బను హరిస్, ఇస్లాంను అంగీకరించండి. మరియు మీరు సురక్షితంగా ఉంటారు.' ఈ విధంగా, ప్రజలు ఇస్లాంను అంగీకరించారు మరియు యుద్ధం నుండి దూరంగా ఉన్నారు. అతను బోధించాడు మరియు వారు ఇస్లాంను అంగీకరించారు. ఈ పదబంధం నుండి, వారు యుద్ధం నుండి దూరంగా ఉన్నారని కూడా చాలా స్పష్టంగా తెలుస్తుంది; ప్రత్యర్థులు యుద్ధాన్ని ప్రారంభించకపోతే, వారు కూడా అలా చేయలేదు. ఈ ప్రజలు యుద్ధం చేయడానికి వెళ్ళలేదు; వారు బోధించడానికి వెళ్ళారు, మరియు వారు చేసింది ఇదే. తరువాత అతను ఇలా వ్రాశాడు:) ఇప్పుడు నేను వారి మధ్య నివసిస్తున్నాను మరియు ఇస్లాం యొక్క ఆజ్ఞలు మరియు నిషేధాలను వారికి తెలియజేస్తున్నాను. తరువాత మీరు ఏ ఆజ్ఞ జారీ చేసినా, నేను దాని ప్రకారం నడుచుకుంటాను. అస్సలాము అలైక యా రసూలుల్లాహ్ వరహ్మతహు బరకతహు.

హజ్రత్ ఖలీద్ రాసిన ఈ లేఖకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు: అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ పేరు మీద. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఖలీద్ బిన్ వలీద్‌కు. అస్సలాము. అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేని ఆ దేవుడిని నేను స్తుతిస్తున్నాను. దీని తరువాత: మీ లేఖ మరియు రాయభారి మా వద్దకు చేరుకున్నారు. బను హరిస్ ఇస్లాం స్వీకరించారు అని నాకు తెలిసింది. మరియు యుద్ధం జరగడానికి ముందు, వారు 'అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త' అని సాక్ష్యమిచ్చారు, మరియు ఇది దేవుడు వారికి ప్రసాదించిన మార్గదర్శకత్వం. కాబట్టి, వారికి దేవుని ప్రతిఫలం గురించి శుభవార్త ఇవ్వండి మరియు దేవుని శిక్షకు భయపడేలా చేయండి. మరియు వారి మనుష్యులలో కొంతమందిని మీతో తీసుకొని మా వద్దకు రండి. వస్సలాము అలైక వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.

ఈ ఆదేశాన్ని తెలుసుకున్న హజ్రత్ ఖలీద్ రజి, బను హరిస్ తెగకు చెందిన కొంతమంది సభ్యులతో కలిసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హాజరయ్యారు. ఆయన తనతో తీసుకువచ్చిన వ్యక్తుల పేర్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఖైస్ బిన్ హుస్సేన్, యాజీద్ బిన్ అబ్దిల్ మదన్, యాజీద్ బిన్ ముఅజ్జల్, అబ్దుల్లా బిన్ ఖురద్, షద్దాద్ బిన్ అబ్దుల్లా మరియు అమర్ బిన్ అబ్దుల్లా. ఈ ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హాజరైనప్పుడు, ప్రవక్త (స) ఇలా అడిగాడు, 'ఈ వ్యక్తులు ఎవరు?' వారు అల్–హింద్ దేశం నుండి వచ్చినట్లు అనిపిస్తుంది?' అప్పుడు "ఓ అల్లాహ్ ప్రవక్త, ఈ ప్రజలు బను హరిస్ తెగకు చెందినవారు." అని ప్రవక్తకు చెప్పబడింది. అప్పుడు ఈ ప్రజలు ప్రవక్త (స) కు సలాంలు చెప్పారు, ఆపై "మీరు అల్లాహ్ దూత అని మరియు అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులైన వారు ఎవరూ లేరని మేము సాక్ష్యమిస్తున్నాము." అని అంగీకరించారు. అందుకు అల్లాహ్ ప్రవక్త (స) ఇలా అన్నారు." నిశ్చయముగా అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులైన వారు ఎవరూ లేరని మరియు నేను అతని ప్రవక్తనని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను." ఆ తరువాత అల్లాహ్ ప్రవక్త (స) వారిని "మీరు యుద్ధంలో పాల్గొన్నప్పుడు శత్రువులను పారిపోయేలా చేసే వ్యక్తులు మీరేనా?" అని అడిగారు. వారు మౌనంగా ఉన్నారు. వారిలో ఎవరూ మాట్లాడలేదు. అల్లాహ్ ప్రవక్త (స) వారిని రెండవసారి అడిగారు, కానీ వారు మళ్ళీ నిశ్శబ్దంగా ఉన్నారు. వారిలో ఎవరూ స్పందించలేదు. ప్రవక్త (స) వారిని మూడవసారి అడిగారు అయినా వారు స్పందించలేదు. చివరికి, ప్రవక్త (స) వారిని నాల్గవసారి మీశత్రువులను పారిపోయేలా చేసే వ్యక్తులు మీరేనా? అని అడిగారు. అంటే వారు తమను తాము చాలా శక్తివంతులని భావించారు. చివరగా, యాజీద్ బిన్ అబ్దిల్ మదన్ ముందుకు వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్త (స), మేము నిజంగా ఆ వ్యక్తులమే; మేము మా శత్రువుతో యుద్ధంలో పాల్గొన్నప్పుడు, మేము వారిని పారిపోయేలా చేస్తాము" అని జవాబిచ్చాడు. అతను దీనిని నాలుగుసార్లు పునరావృతం చేశాడు – వాస్తవానికి మేము ధైర్యవంతులం మరియు యుద్ధంలో అనుభవజ్ఞులం, కానీ ఇప్పుడు ఇలా జరిగింది. అందుకు ప్రవక్త (స) ఇలా అన్నారు. "మీరందరూ ఇస్లాంను అంగీకరించారని ఖాలిద్ నాకు వ్రాయకపోతే, నేను మీ అందరినీ శిరచ్ఛేదం చేసేవాడిని." యాజీద్ ఇలా జవాబిచ్చాడు: "మేము మీకు లేదా ఖాలిద్‌కు రుణపడి లేము." అతను ఇప్పుడే ఇస్లాంను అంగీకరించాడు మరియు ఈ విధంగా స్పందించాడు. అందుకు దైవ ప్రవక్త వారిని, "అప్పుడు మీరు ఎవరికి కృతజ్ఞులు?" అని అడిగారు. ఆయన ఇలా జవాబిచ్చాడు, "ఓ అల్లాహ్ ప్రవక్త, మీ ద్వారా మాకు మార్గనిర్దేశం కల్పించిన అల్లాహ్‌కు మేము కృతజ్ఞులం." అని ఆయన కూడా అద్భుతమైన సమాధానం ఇచ్చాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "మీరు నిజం మాట్లాడారు" అని అభినందించారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "అజ్ఞాన యుగంలో యుద్ధంలో మీ శత్రువును ఓడించడానికి మీరు ఏ మార్గాలను ఎంచుకున్నారో ? చెప్పండి " అని అడిగారు. అప్పుడు వారు ఇలా సమాధానమిచ్చారు, "మేము ఐక్యంగా పోరాడేవాళ్ళం. మనం కలిసి పోరాడితే విజయం సాధిస్తామని, ఎవరూ మనపై ఆధిపత్యం చెలాయించలేరని మాకు తెలుసు. ఇస్లాం వచ్చి అన్ని తెగలను ఏకం చేసినప్పుడు, మా తెగ ప్రజలు ఈ ఐక్యత పోటీ పడటానికి చాలా బలంగా ఉందని మరియు వారితో యుద్ధంలో పాల్గొనకపోవడమే మంచిదని, కేవలం యుద్ధం చేయడం కాదు ఇస్లాంను కూడ అంగీకరించాలి ఎందుకనగా ఇస్లాం నిజమైన మతం అని అర్థం చేసుకున్నారు."

దైవ ప్రవక్త (స) హజ్రత్ ఖైస్ బిన్ హుస్సేన్‌ను బనూ హరిస్ తెగకు నాయకుడిగా నియమించారు. మరియు షవ్వాల్ చివరిలో లేదా దుల్–ఖ'దా ప్రారంభంలో, ఈ ప్రజలకు వీడ్కోలు పలికారు. ఈ ప్రజలు తమ తెగల వద్దకు తిరిగి వచ్చిన నాలుగు నెలల తర్వాత, అల్లాహ్ యొక్క ప్రవక్త (స) మరణించారు.

(సీరతున్నబవియ్య లి ఇబ్న్ హిషామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, 2001, పేజీలు 861–863)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న చివరి యుద్ధం తబుక్ యుద్ధమే. అయితే వారు పంపిన చివరి దండ యాత్ర లేదా సైనిక చర్య హజ్రత్ ఉసామా సైనిక చర్య. ఈ దండ యాత్ర వివరాలు ఇప్పటికే హజ్రత్ ఉసామా మరియు హజ్రత్ అబూ బకర్ రజి వృత్తాంతాలలో ప్రస్తావించబడ్డాయి, కానీ నేను ఇక్కడ యుద్ధానికి సంబంధించిన కొంత సందర్భాన్ని కూడా క్లుప్తంగా ప్రస్తావిస్తాను.

బుఖారికి చెందిన కథనము. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్, హజ్రత్ జాఫర్ మరియు హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహా మరణంను గూర్చి రాయబారి రాకముందే ప్రజలకు తెలియజేశారు. (ఉసామా దండయాత్రకు ముందు ఒక దండయాత్ర జరిగింది.) ప్రవక్త (స) ఇలా తెలిపారు. జైద్ జెండాను తీసుకున్నాడు కానీ అమరవీరుడయ్యాడు. తరువాత జాఫర్ జెండాను తీసుకున్నాడు, అతను కూడా అమరుడయ్యాడు. తరువాత ఇబ్న్ రవాహా జెండాను తీసుకున్నాడు, మరియు అతను కూడా అమరుడయ్యాడు. ఈ కథను వివరిస్తున్నప్పుడు దైవ ప్రవక్త (స) కన్నులు కన్నీళ్లతో నిండిపోయాయి. వారు (స) వివరిస్తూనే ఉన్నారు. చివరికి, అల్లాహ్ ఖడ్గాల నుండి ఒక ఖడ్గం హజ్రత్ ఖాలిద్ బిన్ వలిద్ – జెండాను తీసుకున్నాడు. సర్వశక్తిమంతుడైన దేవుడు అతనికి శత్రువుపై విజయం ప్రసాదించే వరకు పోరాడినాడు.

(సహీ–బుఖారీ, కితాబుల్–మనాకిబ్, హదీస్ 3757, అనువాదం, వాల్యూమ్. 7, పేజీ. 243)

హజ్జతుల్ విదా నుండి తిరిగి వచ్చిన తరువాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకున్నారు. ఆ సమయంలో దక్షిణం నుండి మదీనా ప్రజలకు ఎటువంటి ముప్పు లేకుండెను. కాని ఉత్తరాన ఉన్న రోమన్‌ల నుండి ప్రమాదం ఇంకా కొనసాగింది. ఎందుకనగా క్రైస్తవులు తమ బలం పట్ల చాలా గర్వంగా ఉన్నారు. అందువల్ల, వారి వైపు నుండి ఎప్పుడైనా దాడి జరగవచ్చు.

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. "**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



అంతేకాకుండా, మౌతా యుద్ధంలో అమరులైన వీరులకు ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ యుద్ధంలో హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ నైపుణ్యం కారణంగా ముస్లిం సైన్యం మదీనాకు సురక్షితముగా తిరిగి వచ్చింది.

ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్ నుండి తిరిగి వచ్చిన కొద్ది రోజులకే, కొన్ని రోజుల తరువాత, హ॥జ్రత్ ఉసామా బిన్ జైద్ నేతృత్వంలో సిరియాపై దాడి చేయడానికి సైన్యాన్ని పంపాలని ఆదేశించారు.

( హయాత్-ఎ-ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ముహమ్మద్ హుస్సేన్ హైకల్. అబూ అఫ్జల్ ముహమ్మద్ ఖాన్, పేజీ 597)

ఉసామా సైన్యానికి సన్నాహాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణానికి రెండు రోజుల ముందు అనగా శనివారం రోజున పూర్తయ్యాయి మరియు ఇందుకు తగిన ఏర్పాట్లు ప్రవక్త (స) అనారోగ్యానికి గురి కాకముందే ప్రారంభమయ్యాయి. సఫర్ మాసపు చివరి నాటికి, రోమన్‌లతో పోరాడటానికి సన్నాహాలు చేయాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. ఈ క్రమంలో హ॥జ్రత్ ఉసామా రజిను పిలిచి, "మీ తండ్రి హ॥జ్రత్ జైద్ వీరమరణం పొందిన ప్రదేశానికి బయలుదేరండి" అని అన్నారు. హ॥జ్రత్ జైద్ అదే ప్రదేశంలో మౌతా యుద్ధంలో మరణించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "అక్కడికి వెళ్లి వారిని – అంటే శత్రువులను – మీ గుర్రాలతో తొక్కండి. నేను నిన్ను ఈ సైన్యానికి అధిపతిగా నియమించాను." (ఫతహుల్ బారి లి ఇబ్న్ హజర్, వాల్యూమ్. 8, ఖదీమి కుతుబ్ ఖానా మకాబిల్ అరామ్ బాగ్, కరాచీ, పేజీ. 192)

మరో కథనంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "బాల్కా మరియు దారుమ్‌ను మీ గుర్రాలతో తొక్కండి" అని చెప్పినట్లు నమోదు చేయబడింది. బాల్కా అనేది సిరియా దేశంలోని దమాస్కస్ మరియు వాదిఉల్-ఖురా మధ్య ఉన్న ఒక ప్రాంతం. ఈజిప్టుకు వెళ్లే మార్గంలో గాజా తర్వాత పాలస్తీనాలో దారుమ్ అనే ప్రదేశం ఉన్నది. సిరియా వైపు బయలుదేరాలని సూచిస్తూ, "అప్పుడు తెల్లవారు జామున ఉబ్నా ప్రజలపై దాడి ప్రారంభించండి" అని అన్నారు. ఉబ్నా అనేది సిరియాలో బాల్కా వైపు ఉన్న ఒక ప్రదేశం పేరు. మరల ఇలా అన్నారు. "మీ దాడి వార్త వారికి చేరకముందే మీరు వారిని చేరుకోవడానికి వేగంగా ప్రయాణించండి. కాబట్టి, అల్లాహ్ మీకు విజయాన్ని ప్రసాదిస్తే, అక్కడ మీ బసను ఎక్కువ కాలం కొనసాగించకండి, మరియు మీతో పాటు మార్గదర్శకులను తీసుకొని, మీ ముందు సమాచారమిచ్చే వారిని మరియు గూఢచారులను పంపండి." దైవ ప్రవక్త (స) తన చేతులతో హ॥జ్రత్ ఉసామా రజి కోసం ఒక జెండాను కట్టారు. తరువాత ఇలా అన్నారు,

"అల్లాహ్ పేరుతో, ఆయన మార్గంలో జిహాద్ చేయండి మరియు అల్లాహ్‌ను తిరస్కరించే వారితో పోరాడండి. ద్రోహం చేయవద్దు. స్త్రీలను లేదా పిల్లలను చంపవద్దు మరియు శత్రువుతో ఘర్షణను కోరుకోవద్దు."

ఈ నిబంధన కూడా శత్రువు నుండి వచ్చే ప్రమాదాన్ని సూచిస్తుంది – శత్రువు దాడి చేస్తే, మీరు కూడ పోరాడండి, కానీ స్వయముగా యుద్ధాన్ని కోరుకో కూడదు.

మరల ఇలా అన్నారు, "నీకు తెలియకపోవచ్చు, కానీ బహుశా దీని ద్వారా మీరు పరీక్షించబడవచ్చు. కావున మీరు ఇలా దుఆ చేయాలి. 'ఓ అల్లాహ్, నీవు కోరుకున్న విధంగా నీవే మాకు మా శత్రువులకు వ్యతిరేకంగా చాలును. ఈ యుద్ధాన్ని మా నుండి దూరంగా నివారించు."

మొత్తానికి ఈ దుఆను కూడా నేర్పించారు. యుద్ధం అవసరం లేదు; యుద్ధాన్ని నివారించగలిగితే, దానిని నివారించు.

"వారు మీతో ఘర్షణ పడి, యుద్ధం జరిగి, ఒకచోట చేరి, ఒక చోట గొడవ పెడితే, అప్పుడు కూడా గౌరవం మరియు నిశ్శబ్దం మీపై విధిగా ఉంటాయి. అప్పుడు ప్రశాంతత మరియు గౌరవంతో పోరాడండి మరియు మీలో మీరు గొడవ పడకండి, లేకుంటే మీరు పిరికివాళ్ళు అవుతారు మరియు మీ భయం మరియు ప్రతిష్ట అదృశ్యమవుతాయి. ఐక్యమై ఇలా దుఆ చేయండి. 'ఓ అల్లాహ్, మేము మీ ప్రాణులమే మరియు వారు కూడా మీ ప్రాణులే. మా ముంజేయిలు మరియు వారి ముంజేయిలు నీ చేతిలో ఉన్నాయి, మరియు నీవు మాత్రమే వాటిని ఎదుర్కోవడానికి సరిపోతావు. మరియు స్వర్గం ఖడ్గంల నీడలో ఉందని తెలుసుకోండి."


హ॥జ్రత్ ఉసామా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతితో కట్టిన జెండాను తీసుకుని బయలుదేరి దానిని హ॥జ్రత్ బురైదా బిన్ హుసైబ్‌కు అప్పగించారు. వారు జుర్ఫ్ ప్రాంతం వద్ద సైన్యాన్ని సమీకరించారు. జుర్ఫ్ మదీనాకు మూడు మైళ్ల ఉత్తరాన ఉన్న ప్రదేశం. ముహాజిరీన్ మరియు అన్సార్లలో ఉన్న ప్రముఖులందరిని, ఏ ఒక్కరిని వదలకుండా అందరిని ఈ యుద్ధంలో పాల్గొనేలా సమీకరించారు. వారిలో హ॥జ్రత్ అబూ బకర్ రజి, హ॥జ్రత్ ఉమర్ రజి, హ॥జ్రత్ అబూ ఉబైదా బిన్ అల్-జర్రా రజి, హ॥జ్రత్ సాద్ బిన్ అబీ వక్కాస్ రజి, హ॥జ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హ॥జ్రత్ ఖతాదా బిన్ నుమాన్ రజి మరియు హ॥జ్రత్ సలామా బిన్ అస్లాం రజి ఉన్నారు: వారందరినీ హ॥జ్రత్ ఉసామా రజి నాయకత్వంలో సైనికులుగా చేర్చారు. కొంతమంది ఇలా అనడం ప్రారంభించారు, "ఈ యువకుడు అత్యంత ప్రముఖ ముహాజిరీన్లపై సైన్యాధ్యక్షుడిగా నియమించబడ్డాడు. వారిలో గొప్ప మరియు సీనియర్ సహచరులు ఉన్నారు! ఒక చిన్న బాలుడిని వారి నాయకుడిగా ఎలా నియమించగలరు?" ఈ వ్యాఖ్యలు దైవ ప్రవక్త (స) కు చేరినప్పుడు, వారు చాలా అసంతృప్తి చెందారు. ఆ సమయంలో, వారు తమ తలను ఒక వస్త్రంతో చుట్టుకున్నారు. ఒక వస్త్రంను కప్పుకొని ఉన్నారు. వారు (స) వేదికపైకి ఎక్కి అల్లాహ్‌ను స్తుతించి, కీర్తిస్తూ ఇలా అన్నారు.

"ఓ ప్రజలారా! ఉసామాను కమాండర్‌గా నియమించడం గురించి మీలో కొందరు చెప్పిన మాటలు నాకు చేరాయి. నేను ఉసామాను నాయకుడిగా నియమించడాన్ని మీరు వ్యతిరేకిస్తే, నేను అతని తండ్రిని నాయకుడిగా నియమించినప్పుడు మీరు అభ్యంతరం చెప్పారని తెలుసుకోండి. దేవుని ప్రమాణం!, అతను నాయకత్వానికి పూర్తిగా అర్హుడు, మరియు అతని తర్వాత, అతని కుమారుడు కూడా నాయకత్వానికి అర్హుడు. అతను నాకు అత్యంత ప్రియమైన వారిలో ఉన్నాడు మరియు నిజానికి, తండ్రి మరియు కొడుకు ఇద్దరూ చాలా గొప్ప వ్యక్తిత్వం కలిగి ఉన్నారు, వారి గురించి మంచితనం మాత్రమే భావించవచ్చు. కాబట్టి, ఈ వ్యక్తి (అంటే, ఉసామా) గురించి మంచిగా ఆలోచించండి, ఎందుకంటే అతను మీలో ఉత్తములలో ఒకడు."

హ॥జ్రత్ ఉసామా రజితో బయలుదేరాల్సిన ముస్లింలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వీడ్కోలు పలికి, ఆపై జుర్ఫ్ ప్రాంతంలో ఉన్న సైన్యంలో చేరడానికి వెళ్లేవారు. ఇంతలో, ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యం తీవ్రమైంది, కానీ వారు (స) "ఉసామా సైన్యాన్ని పంపించండి! వారు ఆలస్యం చేయకుండా ముందుకు సాగనివ్వండి." అని వారిని ఆదేశిస్తూనే ఉన్నారు. ఆదివారం రోజున, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం బాధ మరింత తీవ్రమైంది. హ॥జ్రత్ ఉసామా రజి సైనిక శిబిరం నుండి తిరిగి వచ్చినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అపస్మారక స్థితిలో ఉన్నారు. ప్రవక్త (స) పరిస్థితి విషమంగా ఉందని తెలుసుకుని ఆయన తిరిగి వచ్చారు. ఆ రోజు, ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కొంత ఔషదం ఇచ్చారు. హ॥జ్రత్ ఉసామా రజి మోకరిల్లి ముద్దు పెట్టుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాట్లాడలేక పోయారు, కానీ వారు తన రెండు చేతులను ఆకాశం వైపుకు ఎత్తి ఉసామా తలపై ఉంచారు. హ॥జ్రత్ ఉసామా రజి ఇలా అంటున్నారు, " ప్రవక్త (స) నా కోసం ప్రార్థిస్తున్నారని నాకు అర్థమైంది." ఆ తరువాత హ॥జ్రత్ ఉసామా రజి తన సైనిక శిభిరానికి తిరిగి వచ్చారు. సోమవారం, ఆయన మళ్ళీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, చూడగా ప్రవక్త (స) కొంతవరకు కోలుకున్నట్లు కనిపించింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనతో ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆశీర్వాదాలతో బయలుదేరండి." ఆ విధంగా, హ॥జ్రత్ ఉసామా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి బయలుదేరి తన సైన్యానికి వెళ్లి, వారిని బయలు దేరడానికి సిద్ధం కావాలని ఆదేశించారు. కానీ వారు బయలుదేరే ముందు, ఆయన తల్లి – ఉసామా తల్లి – హ॥జ్రత్ ఉమ్ ఐమాన్ నుండి ఒక వ్యక్తి వస్తూ ఈ వార్తను తీసుకువచ్చాడు: "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చివరి క్షణాల్లో ఉన్నట్లు అనిపిస్తుంది."

ఇది విన్న హ॥జ్రత్ ఉసామా రజి వెంటనే హ॥జ్రత్ ఉమర్ రజి మరియు హ॥జ్రత్ అబూ ఉబైదా రజితో కలిసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగి వచ్చారు. ఆ సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణానికి దగ్గరగా ఉన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ప్రవక్త (స) మృతి చెందారు. ఫలితముగా , ముస్లిం సైన్యం జుర్ఫ్ ప్రాంతం నుండి మదీనాకు తిరిగి వచ్చింది. హ॥జ్రత్ బురైదా బిన్ హుసైబ్ రజి హ॥జ్రత్ ఉసామా జెండాను తిరిగి తీసుకువచ్చి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తలుపు వద్ద అమర్చారు. ఒక కథనం ప్రకారం, హ॥జ్రత్ ఉసామా రజి సైన్యం ధు ఖుషబ్ చేరుకున్న సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మృతిచెందారు.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ధు ఖుషబ్ అనేది మదీనా నుండి సిరియాకు వెళ్లే మార్గంలో ఒక రాత్రి ప్రయాణంలో ఉన్న లోయ. ఏదేమైనా, సైన్యం తిరిగి వచ్చింది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణానంతరం మరియు హజ్రత్ అబూ బకర్ బైఅత్ చేసిన తర్వాత, హజ్రత్ అబూ బకర్ రజి హజ్రత్ బురైదా బిన్ హుసైబ్ రజిను ఉసామా రజి ఇంటికి జెండాను తీసుకెళ్లి తన మిషన్‌ను కొనసాగించమని ఆదేశించమని ఆదేశించారు. హజ్రత్ బురైదా రజి జెండాను సైన్యం మొదట విడిది చేసిన ప్రదేశానికి తీసుకెళ్లారు.

(తారిఖ్ తబరి, వాల్యూం. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 2012, పే. 244;) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లిఇబ్న్ సాద్, వాల్యూం. 2, పేజి 146-147 దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 2012) (సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 6, పేజి 248, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993) (అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 3, భాగం 6, పేజి 302, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001) (ముజామ్-ఉల్-బుల్దాన్, వాల్యూం 1, పేజి 579-580; దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్ ) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జావర్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచీ, 2003, పేజీలు 87, 114 మరియు 119)

ఆ సైన్యంలో మూడు వేల మంది సైనికులు ఉన్నారు, వారిలో, ఒక నివేదిక ప్రకారం, వెయ్యి మంది అశ్వికదళ విభాగంకు చెందినవారు. మరొక కథనం ప్రకారం హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి ఏడు వందల మందితో సిరియా వైపు పంపబడ్డాడు.

(షర్హ్ -అల్లామా జర్ఖానీ 'అలా అల్-మావహిబ్ అలదున్నియ్యా, వాల్యూమ్. 4, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1996, పేజీ. 155) (సుబులుల్-హుదా వర్రిషాద్  వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1993, పేజీ. 250;) (ఇబ్న్ కతిర్, అల్-బిదాయా వన్నిహాయా, వాల్యూమ్. 3, పార్ట్ 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 2001, పేజీ. 302)

దైవ ప్రవక్త మృతి చెందిన తరువాత రెండవ రోజున, హజ్రత్ అబూ బకర్ రజి ఇలా బహిరంగ ప్రకటన చేసినట్లు తెలుస్తోంది: "ఉసామా దండయాత్ర ప్రణాళిక ప్రకారం పూర్తవుతుంది. ఉసామా సైన్యంలోని ఎవరూ మదీనాలో వెనుకబడి ఉండ కూడదు. వారందరూ జర్ఫ్ప్రాంతంలోని సైన్యంలో చేరాలి."

(తారిఖ్ అల్-తబారి, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, 2012, పేజీ. 244)

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి పరిస్థితిని ఈ క్రింది విధంగా వర్ణించారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు  అరేబియా మొత్తం మతభ్రష్టత్వంలోకి జారుకుంది. హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అలీ రజి వంటి ధైర్యవంతులు కూడా ఈ గొప్ప గందరగోళాన్ని చూసి క్షణికంగా నిరుత్సాహ పడ్డారు. ప్రవక్త (స) మరణానికి కొంతకాలం ముందు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రోమన్ భూభాగాల వైపు కవాతు చేయడానికి సైన్యాన్ని సిద్ధం చేసి, హజ్రత్ ఉసామా రజిను దాని కమాండర్‌గా నియమించారు. అయితే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందేనాటిని ఆ సైన్యం ఇంకా బయలుదేరలేదు. "ప్రవక్త (స)  మరణానంతరం, అరేబియా తిరుగుబాటు చేసినప్పుడు, సహచరులు ఇలా అనుకున్నారు: 'ఇటువంటి తిరుగుబాటు సమయంలో, ఉసామా రజి సైన్యాన్ని రోమన్ సరిహద్దుల వైపు పంపితే, వృద్ధులు, మహిళలు మరియు పిల్లలు మాత్రమే మదీనాలో ఉంటారు మరియు నగరానికి ఎటువంటి రక్షణ మార్గం ఉండదు. "కాబట్టి, సీనియర్ సహచరుల బృందం హజ్రత్ అబూ బకర్ రజి వద్దకు వెళ్లి, తిరుగుబాటు తగ్గే వరకు సైన్యాన్ని పంపడాన్ని ఆలస్యం చేయమని అభ్యర్థించాలని వారు ప్రతిపాదించారు. "దీని ప్రకారం, హజ్రత్ ఉమర్ రజి మరియు ఇతర ప్రముఖ సహచరులు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్లి, తిరుగుబాటు తగ్గే వరకు సైన్యాన్ని పంపడాన్ని ఆపాలని అభ్యర్థనను సమర్పించారు. "హజ్రత్ అబూ బకర్ రజి ఈ వార్తను విన్నప్పుడు, చాలా కోపంగా ఇలా సమాధానమిచ్చారు: "అల్లాహ్ ప్రవక్త (స) మరణానంతరం, అబూ ఖుహాఫా కుమారుడు అనగా హజ్రత్ అబూబకర్ రజి చేసిన మొదటి పని దైవ ప్రవక్త (స) స్వయంగా పంపమని ఆదేశించిన సైన్యాన్ని ఆపడం అని మీరు కోరుకుంటున్నారా?.

" అల్లాహ్ ప్రమాణం! శత్రువులు మదీనాపై దండెత్తినా, కుక్కలు ముస్లిం మహిళల మృతదేహాలను వీధుల గుండా లాగినా, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) బయలుదేరమని ఆదేశించిన ఈ సైన్యాన్ని నేను ఎప్పటికీ ఆపను!"

ఇంతటి ధైర్యం, సహసం హజ్రత్ అబూబకర్ రజికు ఏ కారణంగా వచ్చిందనగా, అల్లాహ్ తన వాక్కులో ఇలా తెలిపాడు. ముహమ్మదు ర్రసూలుల్లాహి వల్లజీన మఅఊ అషిద్దావు అలల్ కుఫ్ఫారి. "ఒక సాధారణ తీగ ద్వారా విద్యుత్తును పంపినప్పుడు, అది అపారమైన బలంతో ఛార్జ్ చేయబడినట్లే, దైవ ప్రవక్త (స) పట్ల వారికి ఉన్న అనుబంధం వలన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ అషిద్దావు అలల్ కుఫ్ఫారికి  స్వరూపులుగా మారారు: (సేర్-ఎ-రుహానీ (6), అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 22, పేజీలు. 593-594)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉసామా సైన్యాన్ని పంపడాన్ని గూర్చి తమ శుభప్రదమైన రచన సిర్రుల్ ఖిలాఫాలో ఇలా వ్రాసారు:

"ఇబ్న్ అసీర్ తన చారిత్రక గ్రంథంలో ఇలా వ్రాశాడు: 'అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతిచెందారు. ప్రవక్త (స) మృతి చెందిన వార్త మక్కా మరియు మక్కా గవర్నర్ 'అత్తాబ్ ఇబ్న్ ఉసైద్ కు చేరినప్పుడు అతడు అజ్ఞాతంలోకి వెళ్ళాడు మరియు మక్కా పూర్తిగా కదిలిపోయింది మరియు దాని ప్రజలు ఇస్లాంను త్యజించడం ఆసన్నమైందని అనిపించింది. మరల ఇలా వ్రాసాడు. అరేబియాలోని ప్రతి తెగలోని సామాన్యులు మరియు ఉన్నతవర్గం మతభ్రష్టులయ్యారు. కపటత్వం బహిరంగంగా బయటపడింది మరియు యూదులు మరియు క్రైస్తవులు అనుకూలమైన అవకాశాల కోసం వెతకడం ప్రారంభించారు. (మరో మాటలో చెప్పాలంటే, ముస్లింలు బలహీనంగా ఉన్నారని మరియు ఇప్పుడు దాడి చేయబడవచ్చని వారు గమనించారు.) ముస్లింలు తమ ప్రవక్త మృతి వలన, వారి చిన్న సంఖ్య వలన మరియు వారి శత్రువుల సంఖ్య ఎక్కువగా ఉండడం వలన వర్షపు రాత్రి మేకలు, గొర్రెల పరిస్థితిని పోలి ఉన్నారు. (వారు వర్షంలో తడిసి కదలకుండా ఉన్న మేకలు గొర్రెలలా ఉన్నారు.) అలాంటి సమయంలో ప్రజలు హజ్రత్ అబూ బకర్ రజి తో ఇలా అన్నారు: 'ఈ ప్రజలు ఉసామా సైన్యాన్ని మాత్రమే ముస్లిం సైన్యంగా భావిస్తున్నారు, మరియు మీరు చూడగలిగినట్లుగా, అరబ్బులు మీపై తిరుగుబాటు చేశారు. కాబట్టి, ఈ సైనికుల నుండి మిమ్మల్ని మీరు వేరు చేసుకోవడం వివేకం కాదు.' దీనిపై, హజ్రత్ అబూ బకర్ రజి ఇలా అన్నారు: 'నా ఆత్మను తన చేతిలో ఉంచుకున్న అల్లాహ్ ప్రమాణం!, రాబంధువులు నా శరీరాన్ని లాక్కొని తింటాచని ఖచ్చితమైన నమ్మకం కల్గినా కూడ నేను అల్లాహ్ ప్రవక్త (స) ఆజ్ఞాపించిన దాని ప్రకారం నేను ఉసామారజి  సైన్యాన్ని పంపుతాను. అల్లాహ్ ప్రవక్త (స) తీసుకున్న నిర్ణయానికి నేను ఎప్పటికీ విరుద్ధంగా ఉండను, అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీర్వాదాలు ఆయనపై ఉండుగాకా!"

(సిర్రుల్-ఖిలాఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పేజి 394, ఉర్దూ అనువాదం పేజి 188-189, నజారత్ ఏ ఇషాఅత్ రబ్వా)

సంక్షిప్తంగా చెప్పాలంటే, హజ్రత్ అబూ బకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ఆజ్ఞను సమర్థించారు మరియు అమలు చేశారు. ఉసామా సైన్యంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నియమించిన అందరు సహచరులు వెంటనే తిరిగి చేరాలని ఆయన ఆదేశించారు: "అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉసామా సైన్యంలో చేర్చబడిన ఏ వ్యక్తి వెనుక ఉండకూడదు. నేను ఎవరికీ వెనుకబడి ఉండటానికి అనుమతి ఇవ్వను. అతను కాలినడకన వెళ్ళవలసి వచ్చినప్పటికీ, అతను సైన్యంలో చేరాలి." ఒక్క వ్యక్తి కూడా వెనుకబడి ఉండలేదు - వారందరూ సైన్యంతో వెళ్ళారు.

(షర-అల్లామా జర్ఖానీ 'అలా అల్-మావహిబ్ అలదున్నియ్యా, వాల్యూమ్. 4, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1996, పేజీ. 155)

ఏదేమైనా, హజ్రత్ అబూ బకర్ రజి ఈ సైన్యాన్ని పంపడం గురించి ఇలా గలదు.  హజ్రత్ అబూ బకర్ రజి ఆదేశం ప్రకారం, ఉసామా రజి సైన్యం జుర్ఫ్‌లో సమావేశమైనప్పుడు, హజ్రత్ అబూ బకర్ రజి స్వయంగా అక్కడికి వెళ్లి సైన్యాన్ని పరిశీలించి, దాని శ్రేణులను ఏర్పాటు చేశారు.

దీని గురించి, హజ్రత్ అబూ బకర్ రజి హజ్రత్ ఉసామా రజితో, "మీరు సముచితమని భావిస్తే, హజ్రత్ ఉమర్ రజిను నా పనిలో నాకు సహాయం చేయడానికి వెనుక వదిలివేయండి" అని చెప్పినట్లు కూడా ప్రస్తావించబడింది, ఎందుకంటే హజ్రత్ ఉమర్ రజి కూడా ఆ సైన్యంలో చేర్చబడ్డారు. హజ్రత్ ఉసామా రజి దీనికి అంగీకరించారు.

(తారిఖ్ తబారి, సంపుటి 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 2012, పేజీ 246)

ఈ సంఘటన తర్వాత, హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ఉసామా రజిను కలిసినప్పుడల్లా, వారు రజి ఖలీఫాగా ఎన్నికైన తర్వాత కూడా, వారు రజి ఉసామా రజి ను ఇలా సంబోధించేవాడు: అస్సలాము అలైక అయ్యుహల్ అమీర్!. అనగా ఓ అమీర్ అస్సలాము అలైకుం!. అందుకు సమాధానంగా హజ్రత్ ఉసామా రజి ఘుపరల్లాహు లక అని పలికేవారు.

హజ్రత్ అబూ బకర్ రజి తమ సూచనలు ఇచ్చిన తరువాత  హజ్రత్ ఉసామా రజిను ఇలా ఆదేశించారు: "మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీకు ఆదేశించిన ప్రతిదాన్ని పూర్తిగా అమలు చేయాలి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను నెరవేర్చడంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపవద్దు."

(అల్-కామిల్ ఫిత్తారిఖ్, సంపుటి 2, దారుల్ కుతుబుల్ ఇల్మియ బీరుట్, 2006, పేజీలు. 199-200) ( సీరతుల్-హలాబియా, సంపుటి 3, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 2002, పేజీలు. 294) (తారిఖ్ తబారి, సంపుటి  2, పేజి 246, దారుల్ కుతుబుల్  ఇల్మియా, బీరుట్, 2012)

యుద్ధం యొక్క వివరాలను ఇప్పటికే ప్రస్తావించారు, కాబట్టి నేను దానిని పక్కన పెడతాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం చెప్పినట్లుగా, ఈ సైన్యం విజయం సాధించి తిరిగి వచ్చింది. శత్రువు చంపబడ్డాడు లేదా ఖైదీగా బంధించ బడ్డాడు. యుద్ధంలో ఒక్క ముస్లిం ప్రాణం కూడా కోల్పోలేదు. కథనాల ప్రకారం, ఈ సైన్యం 40 నుండి 70 రోజులు దూరంగా ఉన్న తర్వాత మదీనాకు తిరిగి వచ్చింది.

హజ్రత్ అబూ బకర్ రజికు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ ఎంతగా ఉందంటే వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతులతో కట్టుకున్న ఉసామా రజి జెండా గురించి ఇలా అన్నారు, "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన చేతులతో కట్టిన ఆ జెండా ముడిని అబూ ఖుహాఫా కుమారుడు ఎలా విప్పగలడు?" తత్ఫలితంగా, ఉసామా రజి సైన్యం తిరిగి వచ్చినప్పుడు, ఆ జెండా యొక్క ముడి విప్పబడలేదు మరియు ఆ జెండా హజ్రత్ ఉసామా రజి మరణించే వరకు హజ్రత్ ఉసామా రజి ఇంట్లోనే ఉంది.

(అల్-కమిల్ ఫిత్తారిఖ్, సంపుటి 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 2006, పేజి. 200) ( ఇబ్న్ సాద్, అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూం. 2, పేజి 147 సరియా ఉసామా బిన్ జైద్ ప్రచురణ , దారుల్ కుతుబుల్ ఇల్మియా, 2012) (అల్ మసీరతుల్ ఇస్లామీయ లి జీల్ ఖిలాఫతే రాషిదా, సంపుటి 1, పేజి 34-35, అబూబకర్ సిద్దీఖ్, రచయిత మునీర్ ముహమ్మద్ అల్ ఘజ్బాన్)

అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్.

దీనితో, యుద్ధాలు మరియు దండయాత్రలపై ప్రస్తావన ముగుస్తుంది. భవిష్యత్తులో దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) జీవితం నుండి ఇతర అంశాలను ప్రస్తుతించడం గురించి నేను చూస్తాను, ఇన్షా-అల్లాహ్.

నేడు నేను ఇద్దరు మృతుల విశిష్టతలను ప్రస్తావించాలనుకుంటున్నాను మరియు తరువాత వారి జనాజ నమాజ్ చదివించుతాను. ఇన్షా-అల్లాహ్.

మొదటి ప్రస్తావన గౌరవనీయమైన అజీజుర్ రెహమాన్ ఖలీద్ సాహిబ్ గారిది, జమాత్ మిషనరీ, ఇటీవల అమెరికాలో 79 సంవత్సరాల వయసులో మరణించారు.

ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మృతుని తాతగారు హజ్రత్ మియాన్ రంగ్ అలీ సాహిబ్ రజియల్లాహు అన్హు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. జామియాలో తన అడ్మిషన్ గురించి అజీజుర్ రెహమాన్ ఖలీద్ సాహిబ్ మాట్లాడుతూ, తాను ఏడవ తరగతిలో ఉన్నప్పుడు, తలీమ్-ఉల్-ఇస్లాం హైస్కూల్‌లో జరిగిన సభలో ఒక రోజు, హజ్రత్ మౌలానా ఖాజీ ముహమ్మద్ నజీర్ సాహిబ్ రజి వచ్చి జీవితాన్ని అంకితం చేయడం యొక్క ఆవశ్యకత మరియు ప్రాముఖ్యతపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాసం చాలా మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఉపన్యాసం ముగిసినప్పుడు, మృతుడు కూడ తన జీవితాన్ని అంకితం చేయాలనే బలమైన కోరికను కలిగి ఉన్నాడు. అతను నేరుగా జామియాకు వెళ్ళాడు, మరియు ఒక చిన్న ఇంటర్వ్యూ తర్వాత, అతను 1960లో అడ్మిషన్ పొందాడు. అతను 1969లో జామియా నుండి షాహిద్ డిగ్రీని పొందాడు. జామియా పూర్తి చేయడానికి అతనికి తొమ్మిది సంవత్సరాలు పట్టింది, ఎందుకంటే అతను రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు, ఫలితంగా అతను రెండు సంవత్సరాలు వెనుకబడిపోయాడు. అయినప్పటికీ, అతను వదులుకోలేదు మరియు అతని జీవితం రక్షించబడింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారి దుఆల వలన తన జీవితం రక్షించబడిందని అతను చెప్పేవాడు.

మిషనరీ అయిన తర్వాత, అతను సేరిలియోన్, నైజీరియా, ఘనా, టాంజానియా మరియు జాంజిబార్‌లలో విదేశాలలో సేవ చేశాడు. పాకిస్తాన్‌లో, ఆయన వివిధ ప్రదేశాలలో మిషనరీగా సేవ చేశారు. తిరిగి వచ్చిన తర్వాత, రబ్వాలోని వకలత్-ఎ-ఇషాత్‌లోని తహ్రీక్-ఎ-జాదిద్‌లో సేవ చేయడం కొనసాగించారు. జామియా గ్రాడ్యుయేట్ మరియు మిషనరీ అయిన ఆయన మనవడు హంజా ఒబైదుల్లా మాట్లాడుతూ, ఆఫ్రికాలో తాను బియ్యం ఉడకబెట్టి, దానిపై ఉప్పు చల్లి తినేవాడినని; కూర లేదా ఇతర ఆహారం అందుబాటులో ఉండదని అజీజుర్ రెహమాన్ సాహిబ్ తనకు చెప్పేవాడని, కొన్నిసార్లు అంత సాధారణ ఆహారం కూడా లభించదు, ఉడికించిన బియ్యం కూడా లభించదు, మరియు కొన్నిసార్లు వారు చాలా రోజులు ఆకలితో ఉండాల్సి వచ్చేది. ఇవి తొలి మిషనరీలు చేసిన త్యాగాలు, నేటి మిషనరీలు తమ ముందు ఉంచుకోవాలి.

ఆయన కుమారుడు అనిసుర్ రెహమాన్ అనాస్ ఇలా తెలిపారు. తాను ఎప్పుడూ ఆహారాన్ని వృధా చేయనివ్వనని చెబుతున్నాడు. జల్సాలో కూడా, చాలా సార్లు, ప్లేట్‌లో ఆహారాన్ని వడ్డించడానికి బదులుగా, టేబుల్‌ల నుండి మిగిలిపోయిన రొట్టె ముక్కలను మాత్రమే తినేవాడు. 'హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ రొట్టె ముక్కలను తినగలిగితే, మనం ఎందుకు తినలేము?" అని ఆయన అనేవాడు. చిన్నప్పటి నుంచి ఆయన తహజ్జుద్ పట్ల అంకితభావంతో ఉండేవారు. ఆయన దయగలవాడు, స్నేహశీలి, కరుణామయుడు, భక్తిపరుడు, కష్టపడి పనిచేసేవాడు మరియు విశ్వాసపాత్రుడు. ఆయనకు ఖిలాఫత్ తో ప్రగాఢమైన ప్రేమ బంధం ఉంది. మృతుడు కూడా ఒక మూసీ. నేను ఘనాలో ఉన్నప్పుడు ఆయన నాతో ఉన్నారు. ఆయన గొప్ప విధేయత, కృషి మరియు సరళతతో పనిచేశారు. ఆయన నిస్వార్థంగా సేవ చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు మరియు ముగ్గురు కుమార్తెలు, మరియు అనేక మంది మనవరాళ్ళు ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతుడిని మన్నించుగాకా! కరుణించుగాకా! ఆయన స్థానాన్ని ఉన్నతీకరించును గాకా!

రెండవ ప్రస్తావన ఇండోనేషియాకు చెందిన గౌరవనీయమైన ఎడ్డీ హుమాదీ సాహిబ్ గారిది. నవంబర్ 22న, ఉమ్రా పూర్తి చేసిన తర్వాత, ఆయన అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు మరియు ఆ అనారోగ్యం కారణంగా, ఆయన 77 సంవత్సరాల వయసులో మదీనాలో మరణించారు.

ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

1930లలో అహ్మదీయత్ తన మామ ముహమ్మద్ రవూఫ్ సాహిబ్, హజ్రత్ మౌలానా రహమత్ అలీ సాహిబ్ రజి బైఅత్ చేయడం ద్వారా ప్రవేశించింది. తరువాత, ఆయన తాత మరియు తల్లి కూడా అహ్మదీయత్‌ను అంగీకరించారు. ఆయన అల్లుడు బసుకి అహ్మద్ సాహిబ్ ఒక మిషనరీ. మృతుడు రాత్రింభవళ్ళు సందేశాన్ని ప్రచారం చేయడం పట్ల తనకు మక్కువ ఉందని, ప్రచార మార్గంలో తన ప్రాణాన్ని అర్పించాలనేది ఎల్లప్పుడూ తన కోరిక అని ఆయన చెప్పారు. ఆయన తనను కలిసినప్పుడల్లా, సందేశాన్ని ప్రచారం చేయడం ఆయన ఇష్టపడే సంభాషణ అంశంగా ఉండేదని, ఆయన బోధించే విధానం చాలా మంది మిషనరీలకు స్ఫూర్తిదాయకంగా ఉండేదని ఆయన చెబుతున్నారు.

ఆయన అజాన్ ఇచ్చే ముందు మసీదుకు వెళ్ళి అల్లాహ్ స్మరణలో నిమగ్నమై సమయం గడిపేవారని ఆయన కుమార్తెలు కూడా రాశారు. ఆయన ప్రతిరోజూ పవిత్ర ఖురాన్ పఠించేవాడు, అనువాదం మరియు వ్యాఖ్యానాన్ని అధ్యయనం చేసేవాడు. ఆయన బోధనకు ముఖ్యమైన సూక్తులను గుర్తించేవాడు. ఆయన ఎప్పుడూ తహజ్జుద్ ప్రార్థనను వదులుకోలేదు. 76 సంవత్సరాల వయస్సులో కూడా, ఆయన బోధన కోసం మోటార్ సైకిల్‌పై ప్రయాణించేవాడు. ఆయన తన పిల్లలకు, "ఆర్థిక త్యాగంలో వెనుకబడకండి; ఇది అల్లాహ్ హక్కు. సాధ్యమైనంత వరకు, మీకు వీలైనంత త్యాగం చేయండి. మరియు జాగ్రత్త, జమాత్ నిధుల నుండి ఒక్క పైసా కూడా ఉపయోగించకండి; మీరు జవాబుదారీగా ఉంటారు" అని ఆయన చెప్పేవాడు.

ఉమ్రా సమయంలో ఆయనతో పాటు వచ్చిన గ్రూప్ లీడర్ రాశాడు, హజ్ యాత్ర అంతటా, ఆయన ఇలా చెబుతూనే ఉండేవాడు, "నేను ఇక్కడి నుండి తిరిగి వచ్చినప్పుడు, నేను ప్రచారం చేస్తాను మరియు అహ్మదీయ జమాత్ సభ్యులు మక్కాలో హజ్ ఆరాధన చేస్తారని నేను ప్రజలకు చెబుతాను." ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యుడు ఆయనకు చికిత్స చేశాడు. కాని ఆ తరువాత మృతిచెందాడు. "సర్వశక్తిమంతుడైన దేవుడు ఆయన మంచి పనులను అంగీకరించాడు, ఎందుకంటే ఆయనకు జన్నత్-ఉల్-బాకిలో ఖననం చేసే గౌరవం లభించింది" అని అన్నారు. ఆయన అక్కడే మరణించారు, ఆయనను జన్నత్-ఉల్-బాకిలో ఖననం చేశారు.

పాకిస్తాన్‌లో, అహ్మదీలు తమ సొంత శ్మశానవాటికలలో తమ మృతులను ఖననం చేయడానికి అనుమతి లేదు. మరియు మరొక ముస్లిం సమాధి సమీపంలో ఉంటే, వారు "మీరు దాని దగ్గరకు రాలేరు" అని అంటారు. కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనకు జన్నత్-ఉల్-బాకిలో ఖననం అయ్యే అవకాశాన్ని ఇచ్చాడు. ఇప్పుడు, ఆ ప్రజలు అక్కడి నుండి ఆయన సమాధిని తవ్వడానికి ప్రయత్నించనివ్వండి. వారికి అలా చేయడానికి ధైర్యం ఎప్పటికీ ఉండదు. ఈ మతాధికారులు త్వరలోనే తమ పాపములకు ఫలితము అనుభవిస్తారు, ఇన్షా-అల్లాహ్.

ఇండోనేషియాలోని తబ్లిగ్ కార్యదర్శి ఘనవున్ వార్ది సాహిబ్ ఇలా తెలిపారు. వారు విజయవంతమైన మరియు అత్యంత ఉద్వేగభరితమైన బోధకుడని, "తబ్లిగ్ చేయకుండా ఒక్క రోజు కూడా గడిచిపోనివ్వవద్దు" అనే నినాదాన్ని నిజంగా తన జీవిత సూత్రంగా చేసుకున్నానని చెప్పారు. ఆయన వద్ద ఒక పాత మోటార్‌సైకిల్ ఉండేది, దానిపై ఆయన దూర ప్రాంతాలకు ప్రయాణించేవారు. జమాత్ పట్ల వ్యతిరేకత ఉన్న ప్రాంతాలకు కూడా ఆయన వెళ్లేవారు, ఆయన చేసిన ప్రచారాల ఫలితంగా వందలాది మందిని అహ్మదీయత్ జమాఅత్‌లోకి తీసుకువచ్చారు. ఖిలాఫత్‌తో తనకు చాలా బలమైన బంధం ఉందని, ప్రేమ, అనురాగంతో నిండి ఉందని ఆయన చెప్పారు. అల్లాహ్ దయవల్ల ఆయన ఒక మూసీ. ఆయనకు నలుగురు కుమార్తెలు, పది మంది మనవళ్లు ఉన్నారు. చెప్పినట్లుగా, ఆయన అల్లుడు కూడా మిషనరీ. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనను మన్నించుగాకా!, కరుణించుగాకా! ఆయన స్థానాన్ని ఉన్నతీకరించుగాకా!.

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయి, వైభవం.

(మునీర్ అహ్మద్, సంపాదకులు, బదర్ వార పత్రిక.)

అల్‌హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మా నిర్రహీమ్. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నఅంబుదు వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిమ్ ఘైరిల్‌మఘ్‌జూబి అలైహిమ్ వలజ్జాల్లీన్. (అమీన్)

**1) యుసబ్బిహు లిల్లాహి మా ఫిస్సమావాతి వ మాఫిల్ అర్‌దిల్ మలికిల్ ఖుద్దూసిల్ అజీజిల్ హకీమ్.**

**2) హువల్లజీ బఅస ఫిల్‌ఉమ్మియ్యిన రసూలమ్మిన్‌హుమ్ యత్‌లూ అలైహిమ్ ఆయాతిహీ వ యుజక్కీహిమ్ వ యుఅల్లిమూహుముల్ కితాబ వల్‌హిక్మత వఇన్ కానూ లఫీజలాలిమ్ముబీన్.**

**3) వ ఆఖరీన మిన్‌హుమ్ లమ్మా యల్‌హఖూబిహిమ్ వహువల్ అజీజుల్ హకీమ్.**

**4) జాలిక ఫజులుల్లాహి యుత్‌తీహి మయ్యషాఉ వల్లాహు జుల్‌ఫజ్‌లిల్ అజీమ్** (సూరహ్ జుమఅ;1-4)

అనువాదము;- అపారదయామయుడు అడుగనిదే ఇచ్చేవాడు పరమకారుణ్యమూర్తి అల్లాహ్ పేరుతో (పఠిస్తున్నాను). భూమ్యాకాశాలో ఉన్న సమస్తము సార్వభౌముడు, పరిశుద్ధుడు, శక్తిశాలి, వివేచనాశీలి అయిన అల్లాహ్ పవిత్రతనే కొనియాడుతున్నాయి. ఆయనే నిరక్షరాస్యులలో స్వయంగా వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను అవతరింపజేశాడు. ఆయన వారికి అల్లాహ్ ఆయతులను చదివి వినిపిస్తున్నాడు. మరియు వారిని పరిశుద్ధ పరుస్తున్నాడు. మరియు వారికి గ్రంథాన్ని, వివేకాన్ని బోధిస్తున్నాడు. అంతకు ముందు వారు స్పష్టమైన మర్గభ్రష్టత్వానికిలోనై ఉన్నారు. ఇంకా వీరితో కలవని మరొక జాతిలో కూడా ఈ ప్రవక్తను పంపుతాడు. ఆయన గొప్ప శక్తిశాలి, వివేచనాశీలి. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన తాను కోరిన వారికి దీనిని ప్రసాధిస్తాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు.

**గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా!** ఇప్పుడు నేను చదివిన ఆయతులే నా ప్రసంగ అంశము. ముందుగానే మీరు విన్నట్లుగా, **"హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ స్థాయి మరియు స్థానము"** గురించి కొన్ని విషయాలు తెల్పాలని నన్ను ఆజ్ఞాపించడం జరిగింది.

ఈ ఆయతుల వివరణలో మహా ప్రవక్త (స.అ.స)హదీసు ఉటంకిస్తూ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా తెల్పినారు;- "సరైన హదీసుల్లో ఇలా ఉంది, ఈ ఆయతులు అవతరించినప్పుడు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) తన చేతిని సల్మాను ఫారిసి భుజముపై పెట్టి ఇలా సెలవిచ్చారు;- **"లౌకానల్ ఈమాను ముఅల్లకన్ బిస్సురయ్య లనాలహు రజులున్ మిన్ ఫారిస్" (బుఖారీ)**

ఇలా తెల్పినారు;- ఇది నాకు సంబంధించిన భవిష్యవాణి. బరాహీనే అహ్మదియ్యలో ఈ భవిష్యవాణిని ముందుగానే ప్రకటిస్తూ ఈ హదీసును దైవవాణిగా నాపై అవతరింపజేశాడు. దైవవాణి ప్రకారం నా కంటే ముందు ఏవరూ దీని సాక్షి నిర్ణయము జరుగలేదు. దైవవాణిలో నన్ను ఎన్నుకున్నారు. అల్‌హ్మదులిల్లాహ్!

(హఖీఖతుల్ వహీ: పేజీ; 391, పాదపీఠిక)

ఇంకా ఇలా తెల్పినారు;- "ఫార్సి వ్యక్తి, మసీహ్ మౌఊద్ ఒకే వ్యక్తి రెండు పేర్లు. ఖుర్‌ఆన్ కరీమ్‌లో ఇదే విషయం సూచించబడింది. ఇలా కలదు, **వ ఆఖరీన మిన్‌హుమ్ లమ్మా యల్‌హఖూబిహిమ్** అనగా! హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సహబాల్లో ఇంకా ప్రభవించని ఒక వర్గము కూడా ఉంది. ప్రవక్త కాలాన్ని పొంది, విశ్వాసతో వారి సాంగత్యం, సాన్నిధ్యంలో ఉండి వారి బోధనలను, శిక్షణను పొందిన వారినే అస్‌హాబ్ (అనుచరగణం) అంటారన్న విషయం విదితమే. కావున రాబోవు జాతిలోనూ ఒక ప్రవక్త వస్తాడనీ, ఆయన హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)కు ఛాయా రూపంగా ఉంటారు. కాబట్టి అతని (సహబా రజి)అనుచరులను హజ్రత్ ముహమ్మద్ (స.అ.స), (సహబా రజి)అనుచరులు అని పిలుస్తారని రుజువు అవుతుంది. ఏవిధంగానైతే (సహబా రజి) అనుచరగణం తమ పద్ధతిలో అల్లాహ్ మార్గంలో ధర్మ సేవలు చేశారో, వారు కూడా చేస్తారు. కావున ఈ ఆయతు అంతిమ కాలంలో ప్రభవించబోయో ఒక ప్రవక్త గురించి భవిష్యవాణి. లేకపోతే హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)తర్వాత పుట్టేవారు, వారు ప్రవక్త (స.అ.స)ను చూడకపోయినా, వారిని ప్రవక్త (సహబా రజి)అనుచరగణం అనవలసిన అవసరమేమీలేదు. పై ఆయతులో **"వ ఆఖరీన మినల్ ఉమ్మతి"** అనకుండా **"వ ఆఖరీన మిన్‌హుమ్"** అనబడింది. మరియు **"మిన్‌హుమ్"** అనేది (సహబా రజి)అనుచరగణాన్ని ఉద్యేశించే అని అందరికీ తెలుసు. కాబట్టి ఛాయా రూపంగా హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వంటి ప్రవక్త ఉన్న వర్గమే **"మిన్‌హుమ్"** క్రిందకు వస్తుంది.

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ **"వ ఆఖరీన మిన్‌హుమ్ లమ్మా యల్‌హఖూబిహిమ్"**ను వివరిస్తూ సహీహ్ బుఖారీని (హదీసు) ఉటంకిస్తూ తాను హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సంపూర్ణ ఛాయ మరియు ఛాయా రూప ప్రవక్తనని తెల్పినారు. ఈ విషయాన్ని కేవలం హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మాత్రమేకాక ఉమ్మతులోని మహాత్ములు మసీహ్ మౌఊద్ స్థాయి, స్థానము గురించి ఇలాంటి భవిష్యవాణులనే చేశారు, అందువల్ల హజ్రత్ షాహ్ వలిఉల్లాహ్ ముహద్దిస్ దిహ్ల్వి ఇలా పేర్కోన్నారు;-..........

అనువాదము;- "మరొక అవతరణ గల వారే ప్రవక్తలలో గొప్పవారు, ఈ మరొక అవతరణకు అల్లాహ్ తాలా ఉద్దేశ్యం ప్రజలను అంధకారం నుండి వెలుగులోకి తీసుకువచ్చే కారణం కావాలి. మరియు వారి జాతి అత్యుత్తమమైనది ఇది సకల ప్రజల కోసం తీసుకురాబడింది. కావున ఈ ప్రవక్త ప్రథమ అవతరణ, రెండవ అవతరణను దృఢంగా పట్టుకొని ఉంటుంది." (హుజ్జతుల్లాహుల్ బాలిఘ, సంపుటి; 1, బాబ్; హఖీఖతుల్ నబువ్వత, మత్బుఅ, మిసర్; పేజీ; 83)

హజ్రత్ షాహ్ వలిఉల్లాహ్ ముహద్దిస్ దిహ్ల్వి రాబోయే ఇమామ్ మహ్ది, మసీహ్ మౌఊద్ యొక్క స్థాయి, స్థానము గురించి ప్రస్తావిస్తూ తన పుస్తకం **"అల్ ఖైరుల్ కసీర్"** లో ఇలా పేర్కొన్నారు;-

حَقٌّ لَهُ أَنْ يَنْعَكِسَ فِيهِ أَنْوَارُ سَيِّدِ
الْمُرْسَلِينَ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَيَزْعَمُ
الْعَامَّةُ أَنَّهُ إِذَا نَزَلَ إِلَى الْأَرْضِ كَانَ وَاحِدًا
مِنَ الْأُمَّةِ كَلَّا بَلْ هُوَ شَرْحٌ لِلِاسْمِ الْجَامِعِ
الْمُحَمَّدِيِّ وَنُسْخَةٌ مُنْتَسِخَةٌ مِنْهُ فَشَتَّانَ
بَيْنَهُ وَبَيْنَ أَحَدٍ مِنَ الْأُمَّةِ "

(الخير الكثير صفحه ۷۲ مطبوعه بجنور)

అనువాదము;- "ముహమ్మదియ్య సమాజంలో అవతరించబోయే ఇమామ్ మహ్ది, మసిహ్ మౌఊద్ సరాసరి సయ్యదుల్ ముర్సలీన్ (స.అ.స) కాంతుల ప్రతిరూపంగా ఉంటారు. ఆయన వచ్చినప్పుడు కేవలం ఒక ఉమ్మతీగానే ఉంటాడని సాధారణ ప్రజలు భావిస్తుంటారు, కానీ అది సరికాదు. ఆయన ముహమ్మద్ అనే పేరుకు సంపూర్ణ అర్ధము, ట్రూ కాపీ లాగ ఉంటారు. కావున ఆయన మరియు ఒక సాధారణ ఉమ్మతీలో చాలా తేడా ఉంటుంది."

(అల్ ఖైరుల్ కసీర్, పేజీ; 72, ప్రచురణ; బిజ్నూర్)

హజ్రత్ ఇమామ్ అబ్దుర్‌రజాఖ్ ఖాశానీ రహ్మాహుల్లాహ్ ఇలా తెల్పినారు;-......

الْمَهْدِيُّ الَّذِي يَجِيءُ فِي آخِرِ
الزَّمَانِ فَإِنَّهُ يَكُونُ فِي الْأَحْكَامِ الشَّرْعِيَّةِ
تَابِعًا لِمُحَمَّدٍ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَفِي
الْمَعَارِفِ وَالْعُلُومِ وَالْحَقِيقَةِ تَكُونُ جَمِيعُ
الْأَنْبِيَاءِ وَالْأَوْلِيَاءِ تَابِعِينَ لَهُ كُلُّهُمْ ....
لِأَنَّ بَاطِنَهُ بَاطِنُ مُحَمَّدٍ صَلَّى اللهُ عَلَيْهِ
وَسَلَّمَ"

(شرح فصوص الحكم مطبوعه مصر)

"అనువాదము; అంతిమ కాలంలో ప్రభవించే మహ్ది ధర్మ శాస్త్ర పాలనలో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)కు లోబడి ఉంటారు. కానీ విజ్ఞా, వివేకాల్లో మహా ప్రవక్త (స.అ.స) తప్ప ఇతర ప్రవక్తలు, ఔలియాలు మహ్దీకి లోబడి ఉంటారు. ఎందుకంటే హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అంతరంగమే, మహ్ది అంతరంగము." (షరహ్ ఫసూసుల్ హుకుమ్, ప్రచురణ మిసర్ (ఈజిప్ట్))

వాస్తవానికి రాబోయే ఇమామ్ మహ్దీ, మసిహ్ మౌఊద్ యొక్క స్థాయి ఏమిటంటే, ఆయన హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)కు సంపూర్ణ ఛాయ. ఈ ఛాయా రూపి సరాసరి గత ప్రవక్తల భవిష్యవాణుల మరియు జగత్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) భవిష్యవాణుల ప్రకారం హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియనీ (అ.స) రూపంలో ప్రభవించారు. వారు పవిత్ర శుభకర దేవున్ని ఉటంకిస్తూ ఇలా తెల్పినారు;- **"ఆయనే నన్ను పంపి, మసిహ్ ఇబ్నే మరియమ్ (మరియమ్మ కుమారుడైన యేసు) మరణించాడని తన విశిష్ట దివ్యవాణి ద్వారా నాకు తెల్పినాడు. కావున ఆ దైవవాణి అల్లాహ్ ప్రవక్తైన మసిహ్ ఇబ్నే మరియమ్ (మరియమ్మ కుమారుడైన యేసు) మరణించాడు మరియు వాగ్దానము ప్రకారం ఆయనకు ప్రతిరూపంగా నీవు వచ్చావు. -వకాన వఅదల్లాహు మఫ్ఊలా అన్త మఈ వ అన్త అలల్ హఖ్ఖిల్ ముబీన్ వఅన్త మఈని వ మసీబుల్ హఖ్- అనగా! అల్లాహ్ వాగ్దానము పూర్తి అయ్యి తీరుతుంది. నీవు నాతో ఉన్నావు. నీవు పూర్తి హక్కు (సత్యం)పై ఉన్నావు. మరియు నీవు సహాయకుడవు, నీవు ఋజుమార్గం పై ఉన్నావు."**

(ఇజాల్హ ఔహామ్; పేజీ; 302)

ఇంకా ఇలా తెల్పినారు;- "దైవవాణి ద్వారా నాకు చాలా స్పష్టంగా మొదటి నుండి ఉమ్మతు (జాతి)కు వాగ్దానము చేయ్యబడిన మసీహ్ మరియు ఇస్లాం పతనావస్థ, అంధకారం వ్యాపించే చివరి కాలంలో నేరుగా అల్లాహ్ తాలాతో సన్మార్గదర్శకము పొందే మహ్దీ మరియు ఆ ఆకాశ ఆహారాన్ని సరిక్రొత్తగా మానవాళికి అందించాలని దైవచిత్తం నిర్ణయించిన వారు, నేటికి 13వందల సంవత్సరాల క్రితం శుభవార్త అందించినది నేనే అని తెలుపబడింది. దీని గురించి అందిన స్పష్టమైన, నిరంతర దైవ సంభాషణా, దైవవాణులు వల్ల సందేహాలకు, సంశయాలకు తావులేదు. అవతరించే ప్రతి ఒక దైవవాణి ఒక బలమైన మేకు వలె హృదయంలో దిగిపోయేది. మరియు ఈ దైవ సంభాషణలన్నీ అద్భుతమైన భవిష్యవాణులతో నిండి ఉండి, చాలా స్పష్టంగా పూర్తి అయ్యేవి. వీటి నిరంతరత, ఆధిక్యత మరియు అద్భుత శక్తి చమత్కారము వల్ల ఖుర్ఆన్ కరీమ్ ఏ వాహిద్ లాషరీక్ దైవ వచనమో ఇది కూడా ఆయన వచనమేనని అంగీకరించేలా నన్ను బలవంతము చేశాయి."

(తజ్కిరతుష్షహాదతీన్, పేజీ; 1,2 మరియు 22)

గౌరవ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు;- **"వ ఆఖరీన మిన్‌హుమ్ లమ్మా యల్‌హఖుబిహిమ్"** వారు (అ.స) హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) పరిపూర్ణ ఛాయ కాబట్టి వారి కాలంలో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మహోత్యములు వర్షంలా వర్షిస్తున్నాయి. కావున వారి (అ.స) కాలంలో ప్రవక్త (స.అ.స) ఆశీర్వాదకరమైన అద్భుతాలు వర్షంలా కురిశాయి అనేది ఒక వాస్తవం. ఇదే వారి (అ.స) సత్యానికి గొప్ప ఋజువు.

ఇంకా ఇలా తెల్పినారు;-

"ఈ ఆయతు అర్ధమేమిటంటే, మహాంధకారం తర్వాత ఋజుమార్గము, వివేకము లభించనవారు మరియు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క అద్భుతాలు మరియు ఆశీర్వాదాలను చూసినవారు. కేవలం రెండు గ్రూపులుగా ఉన్నారు. మొదటి వారు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సహబా (అనుచరు)లు. వారు ప్రవక్త (స.అ.స) అవతరణకు ముందు గాఢాంధకారంలో పడి ఉండేవారు. ఆ తర్వాత అల్లాహ్ తాలా దయతో, వారు ప్రవక్త కాలాన్ని పొందారు. మరియు తమ కళ్ళతో అద్భుతాలను చూశారు. మరియు భవిష్యవాణులను దర్శించారు. విశ్వాసము వారిలో ఒక మంచి పరివర్తనను తీసుకొని రావడంతో ఒకే ఆత్మగా మారిపోయారు. కావున పై ఆయతు ప్రకారం మరొక సమూహము, మసీహ్ మౌఊద్ సమూహము కూడా సహబా (అనుచరు)ల మాదిరిగానే ఉంటుంది. ఎందుకంటే వీరు కూడా సహబాల వలె హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క అద్భుతాలను చూస్తారు. మరియు అంధకారము, మార్గభ్రష్టత్వం తర్వాత సన్మార్గము పొందుతారు. మరియు **"వఆఖరీన మిన్‌హుమ్"** ఆయతులో ఏ సమూహానికైతే, **"మిన్‌హుమ్"** తో సహబాలను పోలి ఉన్న అనుగ్రహ సంపద అందిందో, అసలు విషయం ఏమిటంటే, సహబాలు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క అద్భుతాలను చూసి, భవిష్యవాణులు దర్శించినట్లే, వీరు కూడా దర్శిస్తారు. మధ్య కాలానికి ఈ అనుగ్రహం నుండి పూర్తి భాగము లభించలేదు. కావున నేడు, పదమూడు వందల సంవత్సరాల తర్వాత హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క అద్భుతాల తలుపు మళ్ళీ తెరువబడింది. మరియు దారె ఖుత్నీ, మరియు ఫతావా ఇబ్నే హజర్ హదీసుల ప్రకారం రంజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణాలు సంభవించడాన్ని ప్రజలు కళ్ళారా చూశారు. అనగా! రంజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణాలు సంభవించాయి. హదీసులో పేర్కొన్న ప్రకారం చంద్ర గ్రహణం దాని గ్రహణ రాత్రుల్లో మొదటి రాత్రి మరియు సూర్యగ్రహణం దాని గ్రహణ తేదీల్లో మధ్య తేదీన సంభవించింది. మహ్దీ అని ప్రకటించుకున్న వ్యక్తి ఉండగా భూమ్యాకాశాలు సృష్టించబడిన నాటి నుండి ఇటువంటి సంఘటన జరగలేదు. ఎందుకంటే ఇప్పటి వరకు చరిత్ర పుటలలో ఇందుకు సాటి ఏ వ్యక్తి చూపలేకపోయారు. ఇది కూడా ప్రజలు చూసిన హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఒక అద్భుతం. మసీహ్, మహ్దీ కాలంలో తోక చుక్క వెలువడుతుందని కూడా తెల్పబడింది. వేలాది మంది అది వెలువడడాన్ని చూశారు. అలాగే అగ్ని పర్వతం వెలువడడాన్ని కూడా లక్షలాది మంది చూశారు. అలాగే ప్లేగు వ్యాధి వ్యాప్తి, హజ్ నిలిపివేయడాన్ని కూడా అందరూ తమ కళ్ళారా చూసి దర్శించారు. దేశంలో రైలు నడవడం. ఒంటెలు పనికిరాకుండా పోవడం. ఇవన్నీ హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అద్భుతాలే! కబట్టి ఆ కాలంలో సహబా రజియల్లాహు అనుహుమ్‌లు అద్భుతాలు చూసినట్లుగానే ఈ కాలంలోనూ ఇవన్నీ కనిపించాయి. అద్భుతాలను చూడడంలో సహబాలను పోలి ఉంటారనే విషయాన్ని సూచించడం కోసమే అల్లాహ్ తాలా చివరి సమూహాన్ని **"మిన్‌హుమ్"** అని పిలిచానాడు. పదమూడు వందల సంవత్సరాల్లో ఇటువంటి ప్రవక్తృత్వ మార్గం ఎవరికి లభించిందో ఆలోచించి చూడండి. నా జమాతు స్థాపించబడిన ఈ కాలం అనేక రకాలుగా సహబా రజియల్లాహు అనుహులను పోలి ఉంది. సహబాలు చూసినట్లే వీరు కూడా చమత్కారాలు, నిదర్శనాలను చూస్తున్నారు. అల్లాహ్ తాలా నిదర్శనాలు, తాజా తాజా సహాయ, సహకారాలతో సహబాలు పొందినట్లే వీరు కూడా విశ్వాస కాంతిని పొందుతున్నారు. అల్లాహ్ మార్గంలో ప్రజల అపహాస్యం, అవమానాలు, అవహేళనలు మరియు ఛీదరింపులు, మనసుకు బాధకలిగించే మాటలు దుర్భాషలు మరియు సంబంధాల తెగత్రెంపులు మొదలగు బాధలన్నీటినీ సహబాలు భరించినట్లుగానే వీరు భరిస్తున్నారు. దైవ విస్పష్ట నిదర్శనాల, దైవిక సహకారాల మరియు వివేక బోధనలతో సహబాలు పొందినట్లే వీరు పరిశుద్ధ జీవితాన్ని పొందుతున్నారు. సహబా రజియల్లాహు అనుహులను రోధించినట్లే, వీరిలోనూ అనేకులు నమాజుల్లో రోధించేవారు, సజ్దా ప్రదేశాలను కన్నీటితో తడిపేవారున్నారు. సహబా రజియల్లాహు అనుహుల వలె వీరిలో సత్య స్వప్నాలు వచ్చేవారు, దైవవాణి అందుకునే వారు అనేక మంది ఉన్నారు. సహబా రజియల్లాహు అనుహుమ్ ఖర్చు చేసినట్లే, వీరిలో అనేకక మంది తాము కష్టపడి సంపాదించిన సంపదలను కేవలం దైవ ప్రసన్నత కోసం ఈ జమాతు కొరకు ఖర్చు చేస్తున్నారు. సహబా రజియల్లాహు అనుహుమ్‌ల జీవితాల వలె, వీరిలోనూ అనేక మంది మరణాన్ని గుర్తు చేసుకొని దయా హృదయంతో, నిజమైన భయ, భక్తులు కలవారు కలరు. వారు దైవ సమూహము, స్వయంగా దైవమే వారిని కాపాడుతూ రోజు రోజు వారి హృదయాలను పవిత్రం చేస్తూ, వారి మనసులను విశ్వాసం, వివేకంతో నింపుతూ ఆకాశ నిదర్శనాల ద్వారా సహబాలను లాక్కున్నట్లే తన వైపు లాక్కుంటున్నాడు. కావున **"వఆఖరీన మిన్‌హుమ్"** పదముతో ముడిపడి ఉండే లక్షణాలన్నీ ఈ జమాతులో కలవు. మరియు దైవ వాక్కు ఒక నాడు ఖచ్చితంగా పూర్తొవ్వాల్సిందే!."

(అయ్యామె సుల్హ, బహవాల్హ తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్, తఫ్సీర్ సూరహ్ అల్ జుమఅ; పేజీ; 128-129)

హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సంపూర్ణ ఛాయకు అర్థాన్ని స్పష్టపరుస్తూ ఇలా తెల్పుతున్నారు,

**"వ ఆఖరీన మిన్‌హుమ్ లమ్మా యల్‌హఖుబిహిమ్"** ఆయతు అర్థమేటిటంటే, "సహబా రజియల్లాహు అనుహుమ్‌లు మాత్రమే కాకుండా మా స్వచ్ఛమైన, పరిపూర్ణ దాసుల సముదాయము చివరి కాలంలో ఏర్పడుతుంది. ఏ విధంగానైతే హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సహబా రజియల్లాహు అనుహుమ్‌లకు శిక్షణనిచ్చారో, అంతర్గతంగా వారే (స.అ.స) ఈ సమూహానికి కూడా అటువంటి శిక్షణనే ఇస్తారు. ఆ సమూహము బౌతికంగా ప్రయోజనం పొందే అవకాశం లేని, ఇస్లాం అనేక తప్పుడు మరియు నవకల్పితాలతో నిండిపోయిన కాలంలో వారు వస్తారు. మరియు దైవ భక్తులు అనబడే వారి హృదయాల్లో నుండి కూడా ఆధ్యాత్మిక కాంతి నశిస్తుంటుంది. అప్పుడు బౌతిక సంఘాల మరియు విధానాల ప్రమేయం లేకుండా అల్లాహ్ తాలా కేవలం హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఆధ్యాత్మిక శిక్షణలో ఎవరైన పవిత్రున్ని ఆధ్యాత్మికతలో ఉన్నత శిఖరాలకు చేర్చి, ఆయన్ను ఒక పెద్ద సమూహంగా తయారు చేస్తాడు. ఆ సమూహము వారు పూర్తిగా సహబాలను పోలి ఉంటారు. ఆ ఘనత అంతా హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)కు చెందిందే, వారిలో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అనుగ్రహమే నిత్యం కొనసాగుతుంటుంది."

(ఆయిన కమాలాతె ఇస్లాం బహవాల్హ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్, తఫ్సీర్ సూరహ్ అల్ జుమఅ)

గౌ|| శ్రోతలారా! ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌఊద్ గొప్ప స్థానము ఏమిటంటే, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అత్యంత విపత్కర, కష్టమైన పరిస్థితుల్లోనూ ఇమామ్ మహ్దీ అలైహిస్సలామ్‌ను విశ్వసించి ఆయన బైఅతు చేసి, తన సలాము అందించాలని ఉపదేశిస్తూ, మహా ప్రవక్త (స.అ.స) ఇలా సెలవిచ్చారు;-

آلَا إِنَّ عِيسَى بْنَ مَرْيَمَ لَيْسَ بَيْنِي وَبَيْنَهُ نَبِيٌّ وَلَا رَسُولٌ اَلَا اِنَّهُ خَلِيفَتِي فِي أُمَّتِي مِنْ بَعْدِي، آلَا إِنَّهُ يَقْتُلُ الدَّجَّالَ وَيَكْسِرُ الصليب وَيَضَعُ الْجِزْيَةَ، وَتَضَعُ الْحَرْبُ أَوْزَارَهَا آلَا مَنْ أَدْرَكَهُ فَلْيَقْرَأْ عليه السلام

**"అలా ఇన్న ఈసబ్ను యర్‌యమ లైస బైనీ వ బైనహు నబియ్యున్ వలా రసూలున్ ఇన్నహు ఖలీఫతీ ఫిల్ ఉమ్మతీ మిమ్‌బఅది, అలా ఇన్నహు యఖ్‌తులు ద్దజ్జాల వయక్‌సిరున్ సలీబ వజఉల్ జిజ్‌యత, వ తజఉల్ హర్‌బు ఔజారహా లా మన్ అద్‌రకహు ఫల్‌యఖ్‌రఉ అలైహిస్‌సలామ్"**

(తిబ్రానీ అల్ ఉస్త వల్ సఘీర బహవాల్హ హదీఖతుస్సాలిహీన్, హదీసు;954)

శ్రద్ధగా వినండి! మసీహ్ మౌఊద్ మరియు నా మధ్య ఏ నబీ, రసూల్ (ప్రవక్త, సందేశపరుడు) లేదు. చాలా శ్రద్ధగా వినండి!! ఆయన నా తర్వాత నా ఉమ్మతు (జాతి)లో నా ఖలీఫా అవుతాడు. ఇంకా శ్రద్ధగా వినండి!!! ఆయన ఆధ్యాత్మికంగా దజ్జాల్‌ను సంహరిస్తాడు, సిలువ విశ్వాసాలను తుత్తునియలు చేస్తాడు. జిజియాను నిలిపేస్తాడు. అనగా! ధర్మ యుద్ధాలు అంతమవుతాయి. మరింత శ్రద్ధగా వినండి!!!! ఆయన్ను కలుసుకొని, ఆయనకు నా సలాము అందించండి. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ముసల్మానులకు ఇంకా ఇలా ఆదేశించారు;- ఎటువంటి విపత్కర పరిస్థితులెదురైనా ఇమామ్ మహ్దీ సన్నిధికి చేరుకుని ఆయన బైఅతు చెయ్యండి. అని ఇలా సెలవిచ్చారు;-

**"ఫ ఇజా రాఐతుమూహు ఫబాయిఊహు వలౌ హబ్‌వన్ అలస్సల్జి ఫిన్నహు ఖలీఫతుల్లాహిల్ మహ్దియ్యు"**

(అబూదావూద్ సం॥2, బాబ్ ఖురూజుల్ మహ్దీ, బహారుల్ అన్వార్, సం॥ 13, పుట: 21)

అనగా! ఓ ప్రజలారా! మీకు ఆయన అవతరణ గురించి తెలిసిన వేంటనే అతన్ని చేరుకోండి. ఇందుకై మీకు మంచు కొండలపై నుండి మోకాళ్ళపై వెళ్ళవలసి వచ్చినా, అనగా! ఎటువంటి విపత్కర వ్యతిరేక పరిస్థితుల్లో బైఅతు చెయ్యవలసి వచ్చినా, ఖచ్చితంగా వెళ్లి ఆయన బైఅతు చెయ్యండి. ఎందుకంటే ఆయన అల్లాహ్ ఖలీఫ (ప్రతినిధి) మహ్దీ.

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఈ ఉపదేశాలతో ఇమామ్ మహ్దీ ఘణత, స్థాయిని అర్థం చేసుకోవచ్చు. ఆయన అబద్ధపు శక్తులను నాశనం చేసి, (క్రైస్తవ్య)సిలువ విశ్వాసాలను తుత్తునియలు చేస్తాడు. ధర్మ యుద్ధాలను రూపుమాపి ప్రపంచంలో శాంతి, భద్రతలను స్థాపిస్తాడు. కావున ఆయన బైఅతు చెయ్యడం తప్పనిసరి. మరియు ఖచ్చితంగా హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సలాము అందించాలి. మహ ప్రవక్త (స) ఇంకా ఇలా తెల్పినారు;- "నా మరియు ఆయన మధ్య ఏ నబీ, రసూల్ (ప్రవక్త, సందేశపరుడు) లేదు. ఆయన అల్లాహ్ ఖలీఫా!."

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌఊద్ (అ.స) 23-మార్చి-1889న మొదటి బైఅతు తీసుకున్నారు. ఆ బైఅతు పెరిగి పెద్దదై అభివృద్ధి చెందుతూ 120సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా 200వందల కంటే ఎక్కువ దేశాల్లో వ్యాపించింది. ఇంతకు ముందు అహ్మదియ్య జమాతు ఖలీఫాల, ముబల్లిఘుల ద్వారా ప్రపంచ దేశాల్లో, ఖండాల్లో, పట్టణాల్లో మరియు నగరాల్లో ప్రారంభమైన ఈ బైఅతు ఇప్పుడు ఏకకాలంలో సెటిలైటు ద్వారా ఖలీఫా గారి మంగళ హస్తాలపై చెయ్యబడుతున్నది. దీని గురించి గత దైవమహాత్ముల భవిష్యవాణులు ఉన్నాయి. కావున ఢిల్లి వాస్తవ్యులు హజ్రత్ షాహ్ రఫీఉద్దీన్ సాహబ్ తన పుస్తకం **"ఖియామత్ నామా"** పుట; 4,లో ఇలా వ్రాస్తున్నారు;- అనువాదము;- "ఈ సంఘటనకు గుర్తు ఏమిటంటే, ఇమామ్ మహ్దీ కాలంలో రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణాలు సంభవించి ఉంటాయి. బైఅతు సమయంలో ఆకాశము నుండి ఇలా పిలుపు వస్తుంది.-

**"హాజా ఖలీఫతుల్ మహ్దీయ్యు ఫస్మఊ లహూ వ అతీఊ"**

అనగా! ఈయన అల్లాహ్ ఖలీఫా మహ్దీ, ఈయన పిలుపు వినండి మరియు విధేయత చూపండి.

(ఖియామత్ నామా పుట; 4)

అల్‌హ్మదులిల్లాహ్ ఈ ప్రపంచ బై అతు యూ.కే వార్షిక మహా సభలో ప్రతీ సంవత్సరం జరుగుతుంది. ఇది క్రీ॥శ॥1993 నుండి మొదలైంది. 30సంవత్సరాల కంటే ఎక్కువ సమయం గడిచిపోయింది. ప్రతీ సంవత్సరం వేలాది మంది అహ్మదియ్య జమాతులో చేరుతున్నారు. మరియు ప్రతీ సంవత్సరం ఈయన అల్లాహ్ ఖలీఫా మహ్దీ, ఈయన పిలుపు వినండి మరియు విధేయత చూపండి, అనే పిలుపు ఇవ్వబడుతుంది. ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌఊద్ అత్యున్నత ఘణత మరియు స్థాయి ఇది. ఈ ఘనత ఈ కాలంలో హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ (అ.స)కు లభించింది. వారిలా తెల్పినారు;- "సత్యాన్వేషకులు నిజమైన విశ్వాసం, స్వచ్ఛమైన విశ్వాస పవిత్రతా మరియు దైవ ప్రసన్నతా మార్గలను నేర్చుకునేందుకై, చెడు శిక్షణ, సోమరితన మరియు తిరుగుబాటు జీవితాన్ని విసర్జించేందుకై నా బైఅతు చెయ్యండి."

(ఇష్తిర్ 1-డిసెంబరు-1888, మజ్మూఅ ఇష్తిహారాత్, సం॥ 1, పేజీ; 188)

రాబోయే ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌఊద్ గురించి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ద్వారా వారి కాలంలో ఇస్లాంకు విశ్వవ్యాప్త ఆధ్యాత్మిక విజయం లభిస్తుందనే భవిష్యవాణి కలదు. ఖుర్‌ఆన్‌లో ఇలా కలదు;-

هُوَ الَّذِي أَرْسَلَ رَسُولَهُ بِالْهُدَى وَدِينِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّينِ كُلِّهِ وَلَوْ كَرِهَ الْمُشْرِكُونَ (الصّف 10)

**"హువల్లజీ అర్‌సల రసూలహూ బిల్‌హుదీ వదీనిల్ హక్కి లియుజ్‌హిరహు అలద్దీని కుల్లిహీ వలౌకరిహల్ ముష్రికీన్"**

(సూరహ్ సఫ్; 61; 10)

అనువాదము;- ఆయనే తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్నీ, సత్యధర్మాన్నీ ఇచ్చి పంపాడు. దానిని సర్వ ధర్మాల పై ఆధిక్యం వహించేది చేయ్యటానికి, ఇది బహుదైవారాధకులకు ఎంత అయిష్టమైనాసరే!.

ఈ ఆయతును వివరిస్తూ బుజుర్గానె సలఫ్ (దివ్య మహాత్ములు)ఇలా తెల్పినారు;- ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌఊద్ కాలంలో సర్వ ధర్మాల పై ఇస్లాంకు ఆధిక్యం కలుగుతుంది. "తఫ్సీర్ ఇబ్నే జరీర్"లో ఇలా ఉంది;-

**"హాజా ఇన్‌ద ఖురూజిల్ మహ్దీ"**

పై ఆయతులో ప్రస్థావన గల ఇస్లాం విజయం ఇమామ్ మహ్దీ కాలంలో లభిస్తుంది.

"తఫ్సీర్ జామిఅల్ బయాన్" ఇలా కలదు;-

**"వజాలిక ఇంద నుజూల ఈసబ్ను మర్‌యమ"**

ఈ విజయం ఇమామ్ మహ్దీ కాలంలో లభిస్తుంది.

గౌ॥ షియాల ప్రఖ్యాత గ్రంథం బహారుల్ అన్వార్‌లో ఇలా వ్రాసి ఉంది;-

**"నజ్జలత్ ఫిల్‌ఖాయిమి మిన్ ఆలి ముహమ్మద్"**

(బహారుల్ అన్వార్, సం॥ 13, పుట;13)

అనువాదము! ఈ ఆయతు అల్ ఖాయిమ్ అనగా! ఇమామ్ మహ్దీ గురించి అవతరించింది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా తెల్పినారు;- "సుమారు 20సంవత్సరాల రాహస్యము ఇది ఈ ఖుర్‌ఆను ఆయతు నాకు దైవవాణిగా అవతరించింది. అదీ..

**."హువల్లజీ అర్‌సల రసూలహూ బిల్‌హుదీ వదీనిల్ హక్కి లియుజ్‌హిరహు అలద్దీని కుల్లిహీ"**

(ఆ అల్లాహ్‌యే తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్నీ, సత్యధర్మాన్నీ ఇచ్చి పంపాడు. దానిని సర్వ ధర్మాల పై ఆధిక్యం వహించేది చేయ్యటానికి!) ఈ దైవవాణి గురించి నాకు అవగతం చెయ్యబడిన అర్థం, అల్లాహ్ నా చేతితో సర్వ ధర్మాలపై ఇస్లాంకు విజయాన్ని ఇచ్చేందు కై నన్ను పంపాడు. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి! ఇది ఖుర్‌ఆన్ షరీఫ్‌లోని ఒక అద్భుతమైన భవిష్యవాణి. ఇది హజ్రత్ మసీహ్ మౌఊద్ చేతిలో పూర్తి అవుతుందని ఉలమాల (ధర్మపండితుల) ఆధ్యాత్మిక వేత్తలు ఏకాభిప్రాయంతో ఉన్నారు. నా కంటే ముందు గతించిన ఔలియాలు, దైవభక్తులు ఈ భవిష్యవాణి తామ కొరకేనని, ఈ ఆయతు తమ పై దైవవాణిగా అవతరించిందని ఏవరు ప్రకటించుకోలేదు. కానీ నా సమయంరాగానే ఇది దైవవాణిగా అందింది. ఈ ఆయతు నా గురించేనని, నీ కాలంలోనే ఇస్లాం ధస్లాం ప్రపంచ సర్వ ధర్మాలపై ఆధిక్యమవతుతుందని తెల్పబడింది."

(తర్యాఖుల్ ఖులూబు, పేజీ; 47)

గౌరవ శ్రోతలారా! హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ యొక్క ఘనమైన స్థాయి, స్థానం ఇది. వారు అల్లాహ్ ఖలీఫా మరియు ఖలీఫాగా ఆయన అల్లాహ్ ప్రవక్త!. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)

**"లైస బైనీ వ బైనహు నబియ్యున్"**

అనగా! నా మరియు ఇమామ్ మహ్దీ మధ్యలో ఏ ప్రవక్త లేదు.

**"అబూబకర్ ఖైరన్నాసి బఅది అల్లా అయ్యకూన నబియ్యున్"**

(కన్‌జుల్ అమాల్, 62, పేజీ; 137-138)

అనగా! ఇక ముందు ఎవరైన ప్రవక్త జన్మిస్తే తప్ప ప్రజలందరిలో అబూబకర్ (రజి) ఉత్తములు. వారి (ఇమామ్ మహ్దీ, మసిహ్ మౌఊద్) తర్వాత, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స.) ప్రళయం వరకు కొనసాగే ఖిలాఫతు శుభవార్తనందించారు. హజ్రత్ హుజైఫా రజిఅల్లాహు అనుహు ఉల్లేఖనం ప్రకారం, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా ఉపదేశించారు:-

"అల్లాహ్ కోరినంత కాలము మీలో నబువ్వత్ (ప్రవక్త) ఉంటారు. ఆ తర్వాత అల్లాహ్ దానిని లేపుకుంటాడు. (ప్రవక్త మరణము తర్వాత) మళ్లీ ప్రవక్తృత్వ పునాదులపై ఖిలాఫత్ స్థాపించబడుతుంది. అల్లాహ్ కోరుకున్నంత వరకు ఈ ఖిలాఫత్ ఉంటుంది............ఆ తర్వాత బలవంతపు ప్రభుత్వాల సమయము వస్తుంది (అనగా! ప్రజస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించే) ప్రభుత్వాలు వస్తాయి. కొంత కాలానికి అవి కూడా అంతరిస్తాయి. ఆ తర్వాత ప్రారంభ కాలములో మాదిరిగానే ప్రవక్తృత్వ విధానము పై మరల ఖిలాఫత్ స్థాపించబడే కాలము వస్తుంది. ఉల్లేఖింవారి కథనం ప్రకారము: **"సుమ్మ సకత"** ఆ తర్వాత హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మౌనంగా ఉండిపోయారు.

(మిష్కాత్; బాబ్: అన్‌జార్ వల్ తన్జీర్, ముస్నద్ అహ్మద్ -5, పేజీ: 404)

ఇంకా ఇలా తెల్పినారు;- "భూమిలో అల్లాహ్ ఖలీఫాను చూస్తే, మీ శరీరం పీక్కుతిన్నా, మీ ధనాన్ని లాక్కొన్నా అతన్ని గట్టిగా పట్టుకోండి."

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, హదీసు హుజైఫా బనిల్ యమాన్, హదీసు నెం॥ 22916)

శ్రోతలారా! ఈ రోజు అల్లాహ్ ఖలీఫా ప్రత్యక్షమయ్యారు. ఆయన స్థానం, స్థాయి ఈ సంక్షిప్త ప్రసంగంలో ప్రస్తావించబడింది. నేడు, అల్లాహ్ ఖలీఫా వారసుని ద్వారా ఇస్లాం ప్రకాశము ప్రపంచంలోని 220దేశాల్లో వ్యాపించింది మరియు అల్లాహ్ దయవల్ల రోజు రోజుకు వ్యాపిస్తోంది.

గౌ॥ హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాల బినస్రిహిల్ అజీజ్ జమాతును ఉద్దేశించి ఇలా తెల్పినారు;-

"మీరు అభివృద్ధి చెంది, ప్రపంచాన్ని జయించాలంటే, మీకు నా సలహ, సందేశం ఏమిటంటే మీరు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండండి. ఈ అల్లాహ్ త్రాడును గట్టిగా పట్టుకోవాలి. మన అభివృద్ధి అంతా ఖిలాఫతుతో ముడిపడి ఉండడము పైనే ఆధారపడి ఉంది."

(బహావాల్హ, బదర్, 18-25 డిసెంబరు 2008, ఖిలాఫతు జూబ్లీ నెంబరు)

ఇంకా వారిలా తెల్పినారు;- ప్రపంచం నేడు తీవ్ర అశాంతితో ఉంది. ముస్లింలు, ముస్లింలకు దూరంగా ఉన్నారు. అనేక వర్గాలుగా విడిపోయి పరస్పరం ద్వేశించుకుంటున్నారు. ఒకే కల్మాను పఠించేవారై, ఒకే ప్రవక్తకు చెందిన వారమని చెప్పుకుంటున్నప్పటికీ, ఒకరిపై మరోకరు యుద్ధానికి దిగుతున్నారు. ఖుర్‌ఆన్ కరీమ్, హదీసు సంపద ఉన్నప్పటికీ, దేవుడు వారిని ఒకే చేతిలో ఏకం చేసేందుకు ఏర్పాటు చేసిన నాయకత్వాన్ని గుర్తించలేకపోతున్నారు. మీకు హజ్రత్ ఇమాముజ్జమాన్ జమాతులో చేరడంతో పాటు, దేవుని దయవల్ల శాశ్వతమైన ఖిలాఫతు వ్యవస్థతో ముడిపడి ఉండే అవకాశం లభించడం మీ అదృష్టము. వర్తమాన ఖలీఫాతో మీకు వ్యక్తిగత సంబంధం ఎంత ఎక్కువగా ఉంటే, మీరు ధార్మిక మరియు ప్రాపంచిక ఆశీర్వాదాలను అంత ఎక్కువగా పొందుతారు. మీ పరస్పర సంబంధాలు మెరుగవుతాయి. సమాజంలోనూ శాంతి వాతావరణం ఏర్పడుతుంది. కబట్టి, ఈ శ్రేయే రక్షణ వలయంతో ప్రయోజనాన్ని పొందాలంటే, మీరందరూ వర్తమాన ఖలీఫాతో మీ సంబంధాన్ని బలోపేతం చేసుకోవాలి. ఇస్లాం విజయం మరియు ప్రపంచ శాంతి కోసం మీరు దుఆలు చెయ్యాలి. తమ స్థాయిని మెరుగుపర్చుకోవాలి. మరియు మీరు పదవిదారులకు పూర్తిగా సహకరిస్తూ, ఖిలాఫతు యొక్క చేతులు, కాళ్ళుగా మారి, వర్తమాన ఖలీఫా కోసం సహాయ, సహాకారులు కావాలి."

(బహావాల్హ 18-25 డిసెంబరు 2008, ఖిలాఫతు జూబ్లీ నెంబరు)

సమాప్తం.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

**(2వ పేజి తరువాత)**

ఈ విషయమే బుఖారికి చెందిన హదీస్‌లో మసీహ్ మౌవూద్ అవతరించినచో యజఉల్ హరబ్ (బుఖారి కితాబుద్దునియా బాబ్ నుజూలే ఈసా బిన్ మరియం ) అనగా యుద్ధాలను అంతమొందిచును. మరొక హదీస్‌లో వలయజ అన్నల్ జిజ్‌యత అనగా జిజయాను రద్దు చేయుదురు అని పేర్కొనడం జరిగింది.

(ముస్లిం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలాయే నన్ను ఈ కాలంలో ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ గా అవతరింపజేశాడు. ఆపై నా కాలంలో నేడు ఖడ్గపు జిహాద్‌ను రద్దు చేశాడు.

మరల ఇలా తెలిపారు:

"ఓ ఇస్లాం పండితులారా! మౌల్వీలారా! నా మాటను శ్రద్ధగా ఆలకించండి! నేను నిజం చెబుతున్నాను. ఇది జిహాద్ సమయం కాదు. అల్లాహ్ యొక్క పవిత్ర ప్రవక్త పట్ల అవిధేయత చూపకండి. రావలసిన మసీహ్ మౌవూద్ అవతరించాడు. కావున ఇకపై ఖడ్గము మరియు రక్తపాతమును సృష్టించునట్టి మతపరమైన యుద్ధాలను వీడండి అని అతడు ఆదేశిస్తున్నాడు. అయినా కూడ రక్తపాతంను వీడకపోవడం, ఇలాంటి ఉపదేశాల నుండి ముఖము త్రిప్పుకోవడం వంటివి ఇస్లాం విధానాలు కావు. నన్ను స్వీకరించినవారు ఈ ఉపదేశాల ద్వారా ఇతరుల నోటిని కట్టడి చేయడమే కాకుండా, ఇట్టి విధానాన్ని ఎంతో చెడ్డదిగా, దైవాగ్రహానికి కారణంగా భావించెదరు. "

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్)

మరల ఇలా తెలిపారు:

నేడు మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాత ఒక జిహాద్‌ను వీడడం ప్రతి ముసల్మానుడి ప్రథమ కర్తవ్యం. ఒకవేళ నేను అవతరించక పోయినచో బహుశా ఈ తప్పుడు సిద్ధాంతాన్ని ఒక సాకుగా చూపేఅవకాశం ఉండేది. కాని ఇప్పుడు నేను అవతరించాను. మీరు వాగ్దానపు రోజును చూశారు. అందువలన ఇకపై మత పరమైన యుద్ధాల కొరకు ఖడ్గాన్ని చేత పట్టేవారికి అల్లాహ్ తాలా ముందు ఎలాంటి సాకు ఉండదు. కన్నులు కల్గియున్న వ్యక్తి, హదీస్‌లను చదువునట్టి వ్యక్తి, ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయునట్టి వ్యక్తి నేటి కాలంలో చేయుచున్న క్రూరత్వపు జిహాద్ విధానంను ఇస్లామీయ జిహాద్‌గానే అంగీకరించదు. నిజం చెప్పదలచినచో ఇది విశృంకలత్వపు మనో వాంచయని, ముసల్మానులలో వ్యాప్తి చెందిన స్వర్గపు ఆకాంక్షతో చేపట్టునట్టి అసాంఘీక చర్యయని అర్థం చేసుకొనును.

మరల ఇలా తెలిపారు:

" చూడండి! నేను ఒక ఆదేశాన్ని తీసుకోని మీ వద్దకు వచ్చాను. అదేమనగా ఇకపై ఖడ్గపు జిహాద్ అంతమైపోయింది. కాని తమ మనస్సును పవిత్రం చేసుకొను జిహాద్ మాత్రం కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని నేను నా వైపు నుండి తెల్పడం లేదు. నిజానికి అల్లాహ్ తాలా ఆకాంక్ష కూడ ఇదే. "

**(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్)**

వారు (అ) తమ ఒక పద్యం ద్వారా ఇలా తెలిపారు:

اب چھوڑ دو جہاد کا اے دوستو خیال
دیں کیلئے حرام ہے اب جنگ اور قتال
فرما چکا ہے سید کونین مصطفیٰ
عیسیٰ مسیح جنگوں کا کر دے گا التوا
یہ حکم سن کے بھی جو لڑائی کو جائے گا
وہ کافروں سے سخت ہزیمت اٹھائے گا

**(తోహఫ గోల్డవియా పేజి 40)**

1900ల సం॥ తరువాత సత్య ఇమాం మహ్దీ, మసీహ్ మౌవూద్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఖడ్గపు జిహాద్ రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించిన తరువాత, జిహాద్ పేరుతో చేసిన ఏ ఒక్క యుద్ధంలోనైన ముసల్మానులు అవిశ్వాసులపై విజయాన్ని సాధించారా? లేకా జిహాద్ పేరుతో ఈ యుద్ధాలన్ని ముసల్మానులు ముసల్మానులకు వ్యతిరేకముగా చేశారా? అని విషయాన్ని ఇకపై పాఠకులే తీర్మానించుకోవాలని మేము వారికి వదిలి వేస్తున్నాము. ఒకరు మరొకరి తలలు నరికారు, జిహాద్ పేరుతో ఇస్లాంకు చెడ్డపేరు తీసుకవచ్చారు, ముసల్మానులను బలహీన పర్చారు.

ఈ ముసల్మానులు అల్లాహ్ తాలా వైపు నుండి వచ్చి ఈ మసీహ్ మౌవూద్ గారి బాధతప్త ప్రకటనను విన్నచో నేడు ఈ ప్రపంచంలో ముసల్మానులు ముసల్మానుల రక్తాన్ని చిందింపజేసేవారు కాదు, పైగా వారి శక్తిని సరైన మార్గంలో ఖర్చుచేసేవారు.

కావున న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడి తీర్మాణం వైపు రండి!

❀ ❀ ❀

# ప్రవక్తల విజయాల వెలుగులో సజీవ దైవ ఆధారం.

**(మౌలాన హమీద్ ఖౌసర్ సాహెబ్, నాజిర్ దావత్ ఇలల్లాహ్ ఖాదియాన్)**

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్

**ఖతబల్లాహు ల అగ్లిబన్న అనా వరసూలి ఇన్నల్లాహా ఖవియ్యున్ అజీజ్.**

(ముజాదలహ్;- 22)

అనువాదం;- నిశ్చయంగా నేను మరియు నా ప్రవక్తలు విజయాన్ని సాధిస్తారని అల్లాహుతాల రాసి పెట్టాడు. వాస్తవానికి అల్లాహ్ శక్తివంతుడు, సర్వాధిక్యుడు. అతడు దేవుడు తన శక్తి ద్వారా తన ఉనికికి సంబంధించిన స్పష్టమైన రుజువును ఇస్తాడు. ఆ కనిపించని శక్తి స్పష్టమైన ముఖము ఇదే!.

అల్లాహుతాలా ప్రపంచంలో ప్రవక్తలను పంపే ప్రక్రియను ప్రారంభించి, మొదటి ప్రవక్త హజ్రత్ ఆదం అలైహి స్సలామును పంపిస్తూ దైవదూతలకు ఆదం అలైహి స్సలాం కు విధేయత చూపమని ఆదేశించాడని పవిత్ర ఖురాన్ లో ప్రస్తావించబడింది.

అనువాదం: మేము దూతలకు "మీరు అందరూ ఆదమ్ ముందు తలవంచండి" అని ఆదేశించినప్పుడు, వారందరూ తలవంచారు. కాని ఇబ్లీసు ధిక్కరించాడు. దురహంకారానికి గురిఅయ్యాడు. అవిధేయులలో కలసిపోయాడు. అరబీ భాషలో సాష్టాంగం చేయడం అంటే కేవలం భౌతిక సాష్టాంగం తలవంచడం మాత్రమే కాదు అతనికి విధేయత చూపడం అనే అర్థం కూడా వస్తుంది. దైవదూతలు అందరూ విధేయత చూపారు, కానీ ఇబ్లీసు విధేయత చూపడానికి నిరాకరించి, అహంకారాన్ని ప్రదర్శించాడు. ఇబ్లీసు, షైతాను ప్రవక్తలకు విధేయత చూపడాన్ని మరియు వారి లక్ష్యాలను విజయవంతం చెయ్యడానికి నిరాకరించడమే కాకుండా, ప్రతికాలములోనూ ప్రజలు ఆయా ప్రవక్తలను విశ్వసించకుండా వ్యతిరేకిస్తానని వారి మార్గంలో అన్ని రకాల అడ్డంకులు సృష్టిస్తానని సవాలు విసిరాడు. కావున ప్రతి ప్రవక్త అవతరించినప్పుడు దైవదూత స్వభావము గల మానవులు అతని విశ్వసించి, ఆయన బోధనలు అనుసరించి దైవ ప్రసన్నతను పొందారని ప్రవక్తల చరిత్ర మనకు చెబుతోంది. ఇందుకు విరుద్ధంగా ఇబ్లీసు స్వభావము గల వ్యక్తులు ప్రవక్తలను వ్యతిరేకించి వారిని ప్రజలు విశ్వసించకుండా ఉండేందుకు ఎన్ని ఆటంకాలు సృష్టించగలరో అన్ని పద్ధతులను అవలంబించారు. ప్రతి ప్రవక్త కాలములోనూ ఏ వ్యక్తి తన వివేకాన్ని ఉపయోగించి ప్రవక్తను విశ్వసిస్తాడో మరియు ఎవరు ఇబ్లీసు మిత్రునిగా మారి ప్రవక్తను వ్యతిరేకిస్తారో అనే పరీక్ష జరుగుతూ వస్తుంది. ఇబ్లీసు శక్తులు వ్యతిరేకించినప్పటికీ అల్లాహ్ ప్రవక్తలను తమ అవతరణ యొక్క లక్ష్యాల్లో విజయవంతం చేస్తూ తన ఉనికికి నిదర్శనాలను ఇస్తూ వస్తున్నాడు. ఇలా ప్రత్యక్షంగా ఈ ప్రవక్తను నేనే పంపినాను కనుక అతన్ని విజయున్ని చేసి తన ఉనికిని చాటుతానంటున్నాడు.

ఇబ్లీసు శక్తుల శత్రుత్వము, వ్యతిరేకత ఉన్నప్పటికీ, అల్లాహుతాలా ఏ విధంగా ప్రవక్తలకు విజయాన్ని చేకూరుస్తూ తన ఉనికిని చాటుకుంటున్నాడో తెలిపేందుకు ఇక్కడ కొన్ని ఉదాహరణలను ప్రవేశపెడుతున్నాను.

హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జాతి ప్రజలు విగ్రహాలను మరియు ప్రతిమలను తయారు చేసి వాటిని తమ పద్ధతిలో ఆరాధించేవారు. వారిని ఈ షిర్క్ (బహు దైవారాధన) నుండి ఆపడానికి అల్లాహుతాలా హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలామ్ గారిని అవతరింపజేశాడు. హజ్రత్ ఇబ్రాహీం (అ.స) ఈ జీవంలేని విగ్రహాలను పూజించడం వల్ల మీకు ఎలాంటి ప్రయోజనం కలగదని వారికి వివరించాడు. వారికి, మీరు చెక్కిన విగ్రహాలను మీరే పూజించడం ప్రారంభించడం చాలా ఆశ్చర్యకరమని, అవి మీకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవని వాటి ఆరాధనను వదిలి ఒకే ఒక్క దైవమైన అల్లాహ్ నుమాత్రమే ఆరాధించాలని హజ్రత్ ఇబ్రాహీం (అ.స) తన జాతికి ఉపదేశించారు. హజ్రత్ ఇబ్రాహీం(అ.స) ఉపదేశాన్ని వారి జాతి వినకుండా, ఆయన తండ్రి, జాతి వారు వ్యతిరేకించడం ప్రారంభించారు. తన జాతి ప్రజలు తన మాటలు ఏ విధంగానూ అర్థం చేసుకోవడం లేదని గ్రహించి వారికి గుణపాఠం నేర్పాలని ఇబ్రాహీం (అ.స) విగ్రహా గృహంలోని పెద్ద విగ్రహం తప్ప మిగతా విగ్రహాలన్నింటినీ పగులగొట్టారు. హజ్రత్ ఇబ్రాహీం (అ.స) గారి ఈ చర్యతో వారి జాతి అసహనానికి లోనయ్యింది. తమను తాము రక్షించుకోలేని మరియు తమను ఎవరు విరగ్గొట్టారో చెప్పలేని విగ్రహాల పూజించడం వల్ల మీకు ఎలాంటి ప్రయోజనం చేకూరదనీ ఆయన వారికి వివరించాడు. కానీ ఇబ్రహీం (అ.స) జాతి నాయకులు ఆయన మాట వినకుండా ఇలా అన్నారు;-

అనువాదం;- వారు ఇలా అన్నారు, "మీరేదైనా చేయదలిస్తే, ఇతనిని ఇబ్రహీం (అ.స)రి సజీవ దహనం చేయండి, మీ దేవుళ్లకు అండగా నిలవండి." (అంబియా; 69)

హజ్రత్ ఇబ్రహీం(అ.స) జాతి ప్రజలు అతన్ని అగ్నిలో కాల్చాలని నిర్ణయించు కున్నప్పుడు, అల్లాహుతాలా అగ్నిని ఇలా ఆదేశించాడు;-

అనువాదం: "ఓ అగ్నీ! నువ్వు ఇబ్రాహీం కొరకు చల్లగాను, సురక్షితంగా మారిపో అని మేము ఆదేశించము." (అంబియా: 70)

అధికారంలో ఉన్న జాతి వారు హజ్రత్ ఇబ్రహీం (అ.స)ను కాల్చి, నామ రూపాలు లేకుండా చేయాలనుకున్నప్పుడు, అల్లాహుతాలా వారిని రక్షించి, సురక్షితంగా ఉంచి ప్రపంచవాసులకు అల్లాహుతాలా ఉన్నాడనేందుకు బలమైన నిదర్శనాన్ని ఇచ్చినాడు. మరియు ఒక బలహీనమైన వ్యక్తికి సహాయం చేయడం ద్వారా తాను సర్వశక్తివంతుడినని, సర్వాధికారినని చెప్పాలనుకున్నాడు. ఎవరైతే ఆయనతో అనుబంధాన్ని కలిగి ఉంటారో వారు ఆయన రక్షణ మరియు ఆశ్రయంలోకి వస్తారు. ఆయన ఎవరినైతే తన ఆశ్రయము లోకి తీసుకుంటాడో ఆయనను తన ప్రత్యర్థులు ఏమీ చేయలేరు.

హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) కాలంలోఒక ఇస్లాం వ్యతిరేకి హజ్రత్ ఇబ్రహీం పై అగ్ని ఏ విధంగా చల్లబడిందని, అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ జరిగిన సంఘటన వాస్తవికతపై సందేహాన్ని వెలిబుచ్చారు. దీనికి సమాధానంగా హజ్రత్ మౌలానా నురుద్దీన్ సాహెబ్ (ర.జి) అగ్ని అంటే శత్రుత్వపు అగ్ని అని బదులిచ్చారు. ఈ సమాధానం గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స)తెలిసినప్పుడు, "ఇలా వివరించవలసిన అవసరం లేదని ఈ కాలములో నేనున్నాను, ఎవరైనా వ్యతిరేకి శత్రుత్వంతో నన్ను అగ్నిలో పడవేసినచో, అల్లాహ్ తలాఅ అగ్నిని చల్లబరుస్తాడో లేదో చూడవచ్చు" అన్నారు. వారి (అ.స)ఒక పద్యంలో ఇలా వ్రాశారు;-

ఓ అజ్ఞాని! మీ పన్నాగాలు నాకు ఎలాంటి నష్టాన్ని కలిగించలేవు. అగ్నిలో పడి కూడా ఈ ప్రాణము సురక్షితముగా తిరిగి వస్తుంది.

(సీరతుల్ మహిది, భాగము 1, ఉల్లేఖనం సంఖ్య 147, పేజీ; 137)

అల్లాహు తాలా హజ్రత్ ఇబ్రహీం (అ.స) ను శత్రువులు రాజేసిన అగ్ని నుండి రక్షించి, శత్రువులపై తన ప్రవక్తలకే విజయాన్ని అందిస్తానని నిరూపించాడు. అదే విధంగా హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.) విసిరిన సవాలును స్వీకరించేందుకు ఏ శత్రువు ముందుకు రాకపోవడంతోనే వారి హృదయాల్లో, మనసుల్లో అల్లాహ్ భయం ప్రభలంగా ఉందని రుజువు చేస్తుంది.

ఇబ్రహీం ప్రవక్త కోసం అగ్ని చల్లబడడం అనే సంఘటన చాలా పురాతన కాలానికి సంబంధించినది దాన్ని నమ్మలేమని ఇస్లాం వ్యతిరేకులు అనవచ్చు. ప్రతి యుగములోనూ తాను సజీవంగా శాశ్వతంగా ఉన్నానని రుజువు చేసే అల్లాహుతాలా పంపిన ఇబ్రహీం ఛాయా రూపం హజ్రత్ మీర్జా గులామ్ అహ్మద్ సాహెబ్ ద్వారా ఈ నిర్ణయాత్మక ప్రకటన చేపించాడు;- "ఈ కాలములో నేను ఉన్నాను, ఎవరైనా వ్యతిరేకి శత్రుత్వంతో మమ్మల్ని అగ్నిలో పడవేసి, అల్లాహ్ తలాఅ అగ్నిని చల్లబరుస్తాడో లేదో చూడవచ్చు"

చారిత్రక కథనాల ప్రకారం హజ్రత్ మూసా (అ.స) జననానికి ముందు ఈజిప్టును ఫిరౌను (ఫారో) అనేరాజు పరిపాలిస్తుండేవాడు. అతను ఒక కలలో "అగ్ని వచ్చి ఈజిప్టులోని ఫిరోన్లందరినీ, ఖిబ్తీయ్యులు మిసర్ లోని పూర్వీకులందరినీ కాల్చి బూడిద చేసింది కానీ ఇశ్రాయేలీయులకు ఎలాంటి నష్టాన్ని కలిగించలేదు" అని చూశాడు. అతను మేల్కొన్న తర్వాత ఈ కల కారణంగా చాలా భయపడి, పూజారులను, మాంత్రికులను పిలిపించి తన కలకు అర్థం చెప్పమని అన్నాడు. ఇశ్రాయేలీయుల లో ఒక అబ్బాయి పుడతాడని, అతడు మీరాజ్యాన్ని నాశనం చేస్తాడని వారు వివరించారు. ఈ వివరణ విన్న వెంటనే ఫిరౌను, ఇస్రాయిలీయ్యుల ఇండ్లలో తన రాజ్య వినాశనానికి కారణమయ్యే యువకుడు ఎవరు పెరగడకూడదని, వారి ఇండ్లలో జన్మించే మగ పిల్లలందరినీ చంపమని ఆజ్ఞాపించాడు. ఈ సంఘటనను అల్లాహు తాలా ఇలా ప్రస్తావించాడు;-

అనువాదం;- వారి మగ పిల్లలను హతమార్చి, వారి ఆడపిల్లల్ని మాత్రం బ్రతుకనిచ్చేవాడు. నిశ్చయంగా అతడు దుష్టులలోని వాడు.(అల్ఖసస్; 5)

అబ్బాయిలను చంపడం వెనుక ఉన్న రహస్యం ఏమిటంటే ఇశ్రాయేలీయుల సంతతిలో యువత సంఖ్య పెరగకూడదు. ఆ కాలంలోనే హజ్రత్ మూసా అలైహిస్సలాం జన్మిస్తారు. అతని తల్లి ఫిరౌను ఆదేశానికి భయపడుతుంది. అప్పుడు అల్లాహ్ తఅలా ఆమెకు ఇలాదైవ వాణీ అందించాడు;- "నువ్వు అతనికి కొంత కాలం పాలివ్వు, అయితే అతనికి ప్రాణభయం ఉంటే, నీవు

అనువాదం;- ఈ బాలుణ్ణి మూసాను పెట్టెలో పెట్టి నదిలోకి వదలిపెట్టు. ఆ తర్వాత నది ఆ పెట్టెను ఒడ్డుకు చేరుస్తుంది. నాకూ, ఈ బాలుడికి శత్రువు అయిన వాడు దానిని పట్టుకువెళతాడు." నేను నా తరపు నుండి నీపై ప్రేమను ఆవరింపజేశాను, నీవు నా పర్యవేక్షణలో పెంచబడే ఏర్పాటు చేశాను.

కావున దైవవాణి ప్రకారం హజ్రత్ మూసా అ.సరి తల్లి ఆ శిశువును ఒక పెట్టెలో పెట్టి నదిలో పడవేసింది. మరియు ఒడ్డు నుండి పెట్టెను గమనిస్తుండమని మూసా సోదరికి చెప్పింది. ఆ పెట్టె చివరికి నీటి అలలతో ఫిరౌను రాజభవనానికి చేరుకుంది. ఫిరోన్ కుటుంబం దాన్ని తీసుకుంది. అతని కుటుంబంలోని ఒక స్త్రీ "ఆ బాలుని చంపవద్దని, అతడు నీకు, నా కంటికి చలువ కావచ్చు" అన్నది. రహస్యంగా పెట్టెను గమనిస్తున్న మూసా సోదరి రాజ భవనంలోకి వెళ్లి "ఇతన్ని పెంచే, ఇతని యోగక్షేమాలు చూసుకునే కుటుంబం గురించి నేను మీకు తెలియజేయనా" అని అడిగింది.ఈ విధంగా అతని తల్లే, అతన్ని పెంచడం ప్రారంభించింది. ఫిరౌను కుటుంబంవారికి, ఇతడు ఇస్రాయేలీయుల బాలుడు కావచ్చు అనే అనుమానం రాకుండా అల్లాహ్ తలా విధి మరిపించింది. హజ్రత్ మూసా అ.స సంఘటన ద్వారా అల్లాహ్ తాల తనసజీవ శక్తికి నిదర్శనాన్ని చూపాడు. అదే విధంగా హజ్రత్ మూసా అ.స మరియు ఇస్రాలీయుల సంతతి వారు సముద్రం దాటుతున్నప్పుడు అల్లాహుతాలా ఈనాడు వారిని ముంచవద్దని, వారిని సురక్షితంగా అవతలి ఒడ్డుకు చేర్చమని స్వయంగా నీటికి ఆజ్ఞాపించాడు. కావున ఆ సముద్రము అలాగే చేసింది. మరియు ఆ సముద్రపు నీటికే నేడు ఫిరౌను, అతని సైన్యాన్ని ముంచివేయమనీ ఆజ్ఞాపించాడు. కావున సముద్రము తన ప్రభువు ఆజ్ఞను అనుసరిస్తూ ఫిరౌను, అతని సైన్యాన్ని ముంచివేసి హజ్రత్ మూసా అలైహిస్సలాం కు విజయాన్ని కట్టబెట్టింది. ఇది అల్లాహ్ తఆలా సజీవంగా ఉన్నాడనడానికి రుజువుగా ప్రళయ దినము వరకు ఉంటుంది.

ఈ కాలంలో ప్రపంచంలోని అధిక సంఖ్యకులు తాము ఏసుక్రీస్తును విశ్వసించే వారమని చెప్పుకుంటారు. మరియు చెక్కతో చెయ్యబడిన సిలువపై ఏసుక్రీస్తు రూపాన్ని వేలాడదీసిన సిలువ ముందు నిలబెట్టడం గర్వంగా భావిస్తారు. ఈ ఏసుక్రీస్తునే యూదులు మరియు రోమన్ ప్రభుత్వము సిలువ వేసి నామరూపాలు లేకుండ చేయాలనుకున్నది. మరియు ఆయనను నాశనం చేయాలని వారి ప్రణాళికలను అమలు చేయడానికి ప్రభుత్వ ఏజెంట్లు ఏసుక్రీస్తును బంధించడానికి వచ్చినప్పుడు, ఆయన శిష్యులందరూ ఆయనను విడిచిపెట్టి పారిపోయారు. ఆయనను బంధించిన తర్వాతవారు ఆయనను సిలువ వేశారు. (మత్తయి 26;36) ఆయన సిలువపై వేలాడుతుండగా అక్కడ ఉన్నవారు ప్రధాన యాజకులు మరియు శాస్త్రుడు ఆయనను అవహేళన చేస్తూ, "ఈయన తనను తాను రక్షించుకోలేడు, కానీ ఇతరులను రక్షిస్తాడంటా, ఈయన ఇశ్రాయేలీయుల చక్రవర్తి కదా, ఆయన సిలువ నుండి దిగితే ఆయనను విశ్వసిస్తాము" అన్నారు. (మత్తయి 26;40) కానీ ఏసుక్రీస్తు ఇలా అన్నాడు;- "ఏలీ ఎలీలిమాసబక్తానీ " అనగా! ఓ దేవా! ఓ దేవా!! నన్ను ఎందుకు విడిచి పెట్టావు.

సర్వశక్తిమంతుడైన దేవుడు ఆయన విన్నపాన్ని విని ఆయనను శిలువ నుండి సజీవంగా మరియు సురక్షితంగా కిందికి దించి, తన సజీవ, శాశ్విత ఉనికికి నిదర్శనాన్ని ఇచ్చాడు. ఆయనను సిలువ నుండి కిందికి దించినప్పుడు, ఒక సైనికుడు ఈటెతో ఆయన ప్రక్కలో పొడవగా వెంటనే నీరు రక్తము బయటకు వచ్చాయి. (యోహాను 19;35) రక్తము, నీరు కారడం ఆయన సజీవంగా ఉన్నాడు అనడానికి సంకేతం. ఆయనను సిలువ నుండి క్రిందికి దించి, "మర్హమేఈసా" అనే మందుతో ఆయన గాయాలకుచికిత్స చేయడం జరిగింది. ఆ తర్వాత కొంతకాలానికి ఆయనకు ప్రయాణించ గలశక్తి వచ్చినప్పుడు, ఆయన జెరూసలేం నుండి సిరియా, సిరియా నుండి ఇరాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ మరియు హిందుస్థాన్ మీదుగా కాశ్మీర్ చేరుకొని, శ్రీనగర్ లో తన జీవితపు చివరి రోజులను గడిపాడు ఆయన సమాధి కూడా అక్కడే ఉంది. ఒక క్రూరమైన, శక్తివంతమైన ప్రభుత్వ ఆధీనం నుండి విముక్తి కల్పించి అల్లాహ్ తఆలా ప్రతి కాలమందు ప్రతి ప్రాంతంలోనూ సజీవంగా ఉన్నాడని, కేవలం సజీవంగా ఉండడం మాత్రమే కాకుండా ఇతరులకు జీవితాన్ని ఇస్తాడని మరియు ఆలకిస్తాడని నిరూపించాడు.

ఒక చారిత్రక అధ్యయనం ప్రకారం మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా స.అ.వ 19 ఏప్రిల్ 571 వ సంవత్సరంలో పవిత్ర మక్కాలో జన్మించారు. ఈ పవిత్ర నగరంలోనే వారి బాల్యం గడిచింది. యవ్వనదశలో మక్కా నుండి మూడు మైళ్ళ దూరంలోఉన్న గారేహిరాకు కొండ గుహకు వెళ్లి అక్కడ అల్లాహ్ తలాను స్మరిస్తూ అనేక రోజులు గడిపేవారు. ఒక అంచనా ప్రకారం రంజాన్ 24వ తేదీన, అనగా! 20 ఆగస్టు 610వ సం!లో వారికి (స.అ.స)కు40 సంవత్సరాలు వచ్చినప్పుడు వారిపై ఖురాన్ అవతరణ ప్రారంభమైంది. మరియు ఈ క్రింది వచనం అవతరించింది;-

అనువాదం;-ముందుగా నీవు, నీ దగ్గరి బంధువులను భయపెట్టు.ఈ దైవాజ్ఞ అవతరించిన తర్వాత వారు ఒక పర్వతం పైకి ఎక్కి తమ బంధువులందరినీ పోగుచేసి ,వారిని ఉద్దేశించి "ఓ ఖురేశులారా! ఈ పర్వతం వెనుక ఒక పెద్ద సైన్యం మీపై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని నేను మీకు చెబితే మీరు నన్ను నమ్ముతారా.?" అని అడిగుతారు. వాస్తవానికి అది అసాధ్యం అయినప్పటికీ మక్కా అవిశ్వాసులకు వారి (స.అ.స) సత్య శీలి, విశ్వసనీయత వల్ల వారు (స.అ.స) ఏమి చెప్పినా నిజమే చెబుతారనే గట్టి నమ్మకం ఉండేది, అందుకే వారంతా ""మేము నీవు ఎల్లప్పుడూ సత్యాన్ని పలుకుతుండగానే చూశాము" అని అన్నారు.

ఆ తర్వాత మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వారితో "వినండి, అల్లాహ్ తఅలా శిక్షను తీసుకొచ్చే సైన్యంనీ దగ్గరకు వచ్చింది. కాబట్టి అల్లాహ్ ను విశ్వసించండి ఆయన్ని ఆరాధించండి అప్పుడే మీరు శిక్ష నుండి రక్షించబడతారు" అన్నారు. వారి (స.అ.స) పెద్దలు మరియు ఖురైశియులుఈ మాటలు విన్నప్పుడు వారు నవ్వారు. మరియు వారి పినతండ్రి " ఈ ఉద్దేశం కొరకే నీవు మమ్మల్ని ఇక్కడకు పిలిచావా" అన్నాడు. ఇలా అందరూ పరిహాసమాడుతూ వెళ్ళిపోయారు. ఆ తర్వాత ప్రవక్త (స.అ.స) అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరు లేరు, మహమ్మద్ (స.అ.స) ఆయన ప్రవక్త! అనీ ప్రకటించినందుకు వారు (స.అ.స)13 సంవత్సరాల మక్కాలో ప్రజల దౌర్జన్యాలను భరించారు. కానీ మక్కా ప్రజలకు వ్యతిరేకత మరియు శత్రుత్వం కూడా రోజురోజుకు పెరుగుతూ పోయి, చివరకు ప్రవక్త (స.అ.స) ను హతమార్చేందుకు కూడా ప్రణాళికలు రచించబడ్డాయి. అప్పుడు అల్లాహుతాలా వారికి (స.అ.స) మక్కా నుండి వలస వెళ్లడానికి అనుమతించాడు;-

– (తిర్మజీ, కితాబుల్మనాఖిబ్, బాబ్ఫజ్లెమక్కా, హదీసు: 3925)

ఓ మక్కా నగరమా! నీవు, నాకు అన్ని ప్రదేశాలకంటేప్రియము. నీ ప్రజలు నన్ను ఇక్కడ ఉండనివ్వడం లేదు అని దుఖం తో తమరు మక్కాకు వీడ్కోలు పలికి యత్రీబ్ (మదీనా మునవ్వరా) వైపు తన ప్రయాణాన్ని ప్రారంభించాడు.

ఒక అంచనా ప్రకారం, తమరు స.అ.వ సెప్టెంబర్ 20, 622న మదీనా చేరుకున్నారు. వలస వచ్చిన తరువాత, ముస్లింలు మాతృభూమిలో శాంతి మరియు ప్రశాంతతతో జీవిస్తారని, మరియు మత ప్రచార విధిని నిర్వర్తిస్తారని ఆశబడ్డారు. కానీ మక్కాలోని అవిశ్వాసులు మార్చి 14, 624న బదర్ యుద్ధభూమికి చేరుకుని, ముస్లింలను నామ రూపాలు లేకుండా తుడిచిపెట్టాలని నిర్ణయించుకుని ముస్లింలకు వ్యతిరేకంగా 1,000 మంది యోధులతో పోరాడమని పిలిచినప్పుడు ఈ ఆశ నిరాశగా మారింది. తప్పనిసరి పరిస్థితులలో ముస్లింలు కూడా తమను తాము రక్షించుకోవడానికి బదర్ యుద్ధ భూమికి వెళ్ళవలసి వచ్చింది. ముస్లింల సంఖ్య కేవలం 313 మంది మాత్రమే వారిలో ఎక్కువ మంది మదీనా నుండి వచ్చిన అన్సార్‌లు వారికి యుద్ధం చేసిన అనుభవం కూడా లేదు. వారితో వలస వచ్చిన ముస్లిం వలసదారులు గందరగోళ స్థితిలో వలస వచ్చిన వారే, వారి వద్ద పోరాడటానికి ఆయుధాలు కూడా లేవు. వారు యుద్ధ భూమిలో ప్రత్యక్షంగా పాల్గొనవలసి వచ్చింది. ప్రాపంచిక దృక్కోణంలో చూసినట్లయితే ఇది అసమతుల్య పోరాటమే.

పవిత్ర ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ అత్యవసర పరిస్థితిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రార్థించారు.

ఓ అల్లాహ్!, ఈ ముస్లింల సమూహం నాశనం చేయబడితే, మీరు భూమిపై ఆరాధించబడరు

(సహీహ్ ముస్లిం, అల్-మఘాజీ పుస్తకం, బదర్ యుద్ధంలో దేవదూతలతో మద్దతుపై అధ్యాయం - హదీస్ నం. 4563, వాల్యూమ్ 12, పేజీ 305)

అంటే, ఈ ముస్లింల సమూహం ఈ రోజు ఈ యుద్ధభూమిలో నాశనం చేయబడితే, మీరు భూమిపై ఆరాధించబడరు.

మరోవైపు, అబూజహల్ కూడా ఇలా ప్రార్థించాడు: "ఓ దైవమా!, ఇది మీతో నిజం అయితే, మాపై ఆకాశం నుండి రాళ్ల వర్షం కురిపించండి లేదా మాపై బాధాకరమైన శిక్షను తీసుకురండి." (సూరా అల్-అన్ఫాల్, 8:33)

అంటే, ఓ మా ప్రభూ, ముహమ్మద్ వారి నిజమైన మతం అయితే, మాపై ఆకాశం నుండి రాళ్ల వర్షం కురిపించండి లేదా మాపై బాధాకరమైన శిక్షను తీసుకురండి. యుద్ధం ప్రారంభమైంది. వారి కంటే మూడు రెట్లు పెద్ద సైన్యం ముస్లింలపై దాడి చేసింది, ఈ రోజు ఈ మైదానంలో ఇస్లాం మరియు ముస్లింల పేరు మరియు ఖ్యాతిని తుడిచిపెట్టాలనే దృఢ సంకల్పంతో. రెండు వైపుల నుండి దాడులు కొనసాగుతున్నాయి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గుడారంలో ప్రార్థనలో బిజీగా ఉన్నారు. కొంత సమయం తర్వాత, వారు గుడారం నుండి బయటకు వచ్చి, గుప్పెడు ఇసుకను అవిశ్వాసుల సైన్యం వైపు విసిరారు. వారు ఇసుకను విసిరేయబోతుండగా, గాలి వీచింది మరియు గుప్పెడు ఇసుక అవిశ్వాసుల కళ్ళు, నోరు మరియు ముక్కులలో పడిపోయింది. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా అన్నారు,

"ఇది మనకు సహాయం చేయడానికి వచ్చిన దేవుని దూతల సైన్యం." అదే సమయంలో, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) బిగ్గరగా, "కలిసి దాడి చేయండి" అని అన్నారు. గురువు స్వరం వినగానే, ముస్లింలు ఒకేసారి దాడి చేశారు. దీని ప్రభావం శత్రువుల పాదాలు తెగిపోయాయి. వారి సైన్యంలో తొక్కిసలాట జరిగింది మరియు వారు యుద్ధభూమి నుండి పారిపోవడమే తమ భద్రతగా భావించారు. కొంత సమయం తరువాత, యుద్ధభూమి శత్రువులతో ఖాళీగా ఉంది మరియు శత్రువుల హతులైన 30 మందికి పైగా మృతదేహాలు యుద్ధ భూమిలో పడి ఉన్నాయి. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక గుంట తవ్వి వారందరినీ అందులో ఖననం చేయాలని ఆదేశించారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారిని ఖననం చేయడానికి వచ్చి అమరులైన ప్రతి ఒక్కరికీ పేర్లు పెట్టారు.

కాబట్టి మా ప్రభువు వాగ్దానం చేసిన దానిని మేము నిజంగా పొందాము. కాబట్టి మీ ప్రభువు వాగ్దానం చేసిన దానిని మీరు నిజంగా పొందారు. "

(సహీహ్ బుఖారీ, అల్-మఘాజీ పుస్తకం, హదీస్ నం. 3976, వాల్యూమ్ 15, పేజీ 161)

బదర్ యుద్ధభూమిలో అనాథలుగా మరియు బలహీనంగా కనిపించే ముస్లింలను విజయం సాధించేలా చేయడం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తాను సజీవంగా మరియు క్షేమంగా ఉన్నానని మరియు తన ప్రవక్తలకు వారి శత్రువులపై విజయం ఇచ్చేవాడని చూపించాడు.

స్థిర వలస తర్వాత, ప్రవక్త (స) దాదాపు పది సంవత్సరాలు మదీనాలో ఉన్నాడు. ఈ సమయంలో, మక్కాలోని అవిశ్వాసులు, కొన్నిసార్లు బదర్‌లో మరియు కొన్నిసార్లు ఉహుద్‌లో, మరియు కొన్నిసార్లు వర్గాల యుద్ధాల ద్వారా, దైవ ప్రవక్త మరియు అతని సహచరులను నాశనం చేయడానికి ప్రయత్నించారు. కానీ సర్వశక్తిమంతుడైన దేవుడు వారి ప్రతి కుట్రను భగ్నం చేశాడు. చివరకు, వారు ముస్లింల ఘన విజయం కోసం మక్కాకు బయలుదేరిన రోజు వచ్చింది. మక్కా నుండి, వారు తీవ్ర పేదరికంలో వలస వచ్చారు. కాని నేడు పదివేల మంది పవిత్ర యోధులతో వారు గొప్ప విజేతగా మక్కాలోకి ప్రవేశించవలసిన రోజు వచ్చింది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఇస్లాం మతాన్ని ప్రకటించడం ప్రారంభించినప్పుడు, మక్కాలోని అవిశ్వాసులు ఆయనను బలహీనుడు మరియు అల్పమైన వ్యక్తిగా భావించారు. వారి దృష్టిలో శాంతి మతానికి ప్రాముఖ్యత లేదు. ఆ కాలంలోని శక్తివంతమైన మరియు అణచివేసే శత్రువులపై ప్రవక్తకు విజయం ఇవ్వడం ద్వారా, అల్లాహ్ తన సజీవత్వాన్ని నిరూపించాడు.

ఖతబల్లాహు ల అగ్లిబన్నా అనా వ రసూలీ ఇన్నల్లాహా ఖవియ్యున్ అజీజ్.

అనగా, నేను మరియు నా దూతలు ఖచ్చితంగా విజయం సాధిస్తామని అల్లాహ్ వ్రాశాడు. వాస్తవానికి, అల్లాహ్ సర్వశక్తి మంతుడు మరియు సర్వాధికారి. శత్రువులపై హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వ సల్లం) విజయం ఒకవైపు, సర్వశక్తిమంతుడు మరియు శాశ్వతుడు అయిన అల్లాహ్ ఉనికికి రుజువు, మరియు మరోవైపు, లాత్ మరణం మరియు అవాస్తవికతకు ప్రకటన, అజ్జీ మరియు మనత్.

ప్రస్తుత యుగంలో, అల్లాహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ ఖాదియానిని ఉమ్మతి ప్రవక్త మరియు దూతగా, మసీహ్ మౌఊద్ మరియు మహదీగా పంపాడు. సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయుడిగా మరియు శిష్యుడిగా, పంపాడు. వారు తన లక్ష్యం యొక్క ఉద్దేశ్యాన్ని ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

దేవుడు నన్ను నియమించిన పని దేవుడు మరియు అతని సృష్టి మధ్య సంబంధంలో సంభవించిన దూరాన్ని తొలగించడం మరియు ప్రేమ మరియు నిజాయితీ సంబంధాన్ని తిరిగి స్థాపించడం.

(లెక్చర్ లాహోర్,రూహాని ఖజాయిన్ వాల్యూమ్ 20 పేజీ 180 ప్రచురించబడింది 2021)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో మనిషి సంబంధాన్ని స్థాపించడానికి, వారు పవిత్ర ఖురాన్ మరియు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనలను 80 పుస్తకాలు, ప్రసంగాలు మరియు లేఖల ద్వారా ప్రచరించారు. ఖురాన్ బోధనలపై పని చేయడం అల్లాహ్‌కు సాన్నిహిత్యాన్ని పొందడానికి ఏకైక మార్గమని వారు తమ వ్యక్తిగత అనుభవాలు మరియు వాదనల ద్వారా నిరూపించారు మరియు అల్లాహ్ అతనికి తప్పుడు మతాలను వాదనల ద్వారా అధిగమించే గొప్ప ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని ఇచ్చాడు. కాబట్టి వారు ఇలా ప్రకటించారు:

నేను నా ప్రభువును, దైవాన్ని ప్రార్థిస్తున్నాను నేను ఆయన నుండి వచ్చానని ఆయనకు సాక్ష్యంగా ఉండటానికి, మరియు ఆయన తన సంకేతాలతో నాకు సాక్ష్యం ఇస్తున్నాడు. స్వర్గపు సంకేతాలలో ఎవరైనా నాతో పోటీ పడగలిగితే, నేను అబద్ధీకుడిని. ప్రార్థనల అంగీకారంలో ఎవరైనా నాతో సమానం అయితే నేను దిగిరాగలిగితే, నేను అబద్ధికుడిని. ఖురాన్ యొక్క అంశాలు మరియు బోధనలను వివరించడంలో ఎవరైనా నాతో సమానంగా ఉండగలిగితే, నేను కూడా అబద్ధికుడిని. కనిపించని రహస్య విషయాలలో మరియు దేవుని శక్తితో నాకు ముందుగానే వెల్లడి చేయబడిన రహస్యాలలో ఎవరైనా నాతో సమానంగా ఉండగలిగితే, నేను దేవుని నుండి వచ్చిన వాడిని కాదు.

(అర్బయీన్ నం. 1 రూహాని ఖజాయిన్ వాల్యూమ్ 17 పేజీ 346 ప్రచురించబడింది (2021)

మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం యొక్క ఈ ప్రకటన తర్వాత ఏ ప్రత్యర్థి కూడా వారిని ఎదుర్కోలేదు మరియు ప్రత్యర్థులందరూ మౌనంగా ఉండి తమ ఓటమిని అంగీకరించారు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తాను ప్రవక్తగా పంపిన వారికి కూడా ఆధిపత్యాన్ని ఇస్తాడని నిరూపించాడు.

పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

మరియు వారి వద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారు ఆయనను ఎగతాళి చేసేవారు.

(సూరా అల్-హజ్జర్, వచనం (12)

ప్రత్యర్థులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ ( అలైహిస్సలాం)తో వ్యవహరించినట్లే ఇది. మొదట, సాతాను మరియు సాతాను అనుచరులు భారతదేశ మతాధికారుల ద్వారా అవిశ్వాసం యొక్క ఫత్వాలను జారీ చేశారు, తరువాత సంస్థలు మరియు ఫిర్కాలు మరియు కొన్ని ప్రభుత్వాలు మరియు సంబంధాలు కూడా అదే చేశాయి. కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ ఖాదియానీ ( అలైహిస్సలాం) వారందరి వ్యతిరేకత ఉన్నప్పటికీ తన లక్ష్యాలలో విజయం సాధించేలా చేశాడు.

ప్రత్యర్థులను ఉద్దేశించి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ ఖాదియానీ ( అలైహిస్సలాం) ఇలా అన్నారు:

ఇది మానవుడైతే, ఎంత అవమానకరం!
అలాంటి అబద్ధాలకోరునికి దేవుడు సరిపోతాడు
కొందరు నీకు నీ కుతంత్రం అవసరం లేదు
ఓ ప్రపంచ నగరమా, నా స్నేహితుడా, అతను నన్ను నాశనం చేసేవాడు

(రూహాని ఖజాయిన్ వాల్యూమ్ 21, బరాహిన్ అహ్మదియ్య భాగం 5, పేజీ 134)

అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అలైహిస్సలాం) కు తన శత్రువులపై విజయం అందించడం ద్వారా అందించిన ఆయన ఉనికి మరియు మనుగడకు సంబంధించిన ఆధారాలు వందల సంఖ్యలో, వేల సంఖ్యలో ఉన్నాయి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అలైహిస్సలాం) 1889 మార్చి 23న అల్లాహ్ ఆదేశం మేరకు అహ్మదియ్య సంఘాన్ని స్థాపించారు. ఈ సంఘాన్ని స్థాపించి దాదాపు 136 సంవత్సరాలు గడిచాయి. ఈ సంవత్సరాల్లో, అహ్మదియ్య వ్యతిరేకులు అహ్మదియ్య సంఘాన్ని ఉనికి నుండి తుడిచిపెట్టడానికి తమ వంతు ప్రయత్నం చేశారు. పైశాచిక మరియు సాతాను శక్తులు వారికి మద్దతు ఇచ్చాయి మరియు అలా చేస్తున్నాయి. మరోవైపు, అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అలైహిస్సలాం) కు చెబుతున్నాడు.

ఒక హెచ్చరికదారుడు ప్రపంచానికి వచ్చాడు, కానీ ప్రపంచం అతన్ని అంగీకరించలేదు. కానీ దేవుడు అతన్ని అంగీకరిస్తాడు మరియు శక్తివంతమైన దాడుల ద్వారా అతని సత్యాన్ని వెల్లడిస్తాడు.

(తజ్కిరా పేజీ 148 ఇల్హామ్ 1891 )

చరిత్ర ఒక ప్రత్యర్థులు అవమానాల లోతుల్లోకి పడిపోతూనే ఉన్నారని మరియు వారిని వ్యతిరేకించిన ప్రత్యర్థుల పేర్లు మరియు జాడలు కూడా నేడు లేవని సాక్ష్యంగా చెప్పాలి. వారిలో కొందరి పేర్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి. సనావుల్లా అమృత్సరి. మార్టిన్ క్లార్క్. డిప్యూటీ అబ్దుల్లా అథమ్. ఇమామ్ దిన్. నిజాం దిన్. డాక్టర్ అబ్దుల్-అల్-హకీమ్ చిరాగ్ దిన్ జమునీ. జాన్ అలెగ్జాండర్ దోయి. రషీద్ అహ్మద్ గంగూయ్. బాబు ఎలాహి బఖ్ష్, అకౌంటెంట్. షోహ్ చిత్రక్ వార్తాపత్రిక సంపాదకుడు సోమ్ రాజ్ ఇచార్ చంద్. భగత్ రామ్.

అహ్మదీయత్ వ్యతిరేకి అయిన రిసాలా అల్-మునీర్ లాయల్పూర్ 1956లో తమ వైఫల్యాలను అంగీకరిస్తూనే, మన గౌరవనీయ పెద్దలలో కొందరు తమ శక్తినంతా ఉపయోగించి ఖాదియనిజంతో పోరాడారని రాశారు. కానీ వాస్తవం ఏమిటంటే ఖాదియానీ సమాజం మునుపటి కంటే బలంగా మరియు విస్తృతంగా మారింది. మిర్జా సాహిబ్‌కు వ్యతిరేకంగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది భక్తి, నిజాయితీ, నీతి, జ్ఞానం మరియు ప్రభావం పరంగా పర్వతాల వంటివారు. సయ్యద్ నజీర్ హుస్సేన్ సాహిబ్ డెహ్లవీ, మౌలానా అన్వర్ షా సాహిబ్ దేవబందీ, మౌలానా

ఖాజీ సయ్యద్ లుక్మాన్ మన్సూర్ పూరి, మౌలానా ముహమ్మద్ హుస్సేన్ బటల్వీ, మౌలానా అబ్దుల్ జబ్బర్ ఘజ్నవి, మౌలానా సనావుల్లా అమృత్‌సర్ గురించి మా మంచి అభిప్రాయం ఏమిటంటే, వారు ఖాదియనిజాన్ని వ్యతిరేకించడంలో నిజాయితీ పరులు. మరియు వారి ప్రభావం చాలా ఎక్కువగా ఉంది, ముస్లింలలో వారితో సమానమైన వ్యక్తులు చాలా తక్కువ మంది ఉన్నారు. ఈ మాటలు వినే మరియు చదివే వారికి బాధాకరంగా ఉంటాయి. మరియు ఖాదియానీలు వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్‌లలో తమ మద్దతును ప్రదర్శించడం ద్వారా కొన్ని రోజులు సంతోషంగా ఉంటారు. కానీ ఈ గొప్ప వ్యక్తుల అన్ని ప్రయత్నాలు ఉన్నప్పటికీ, ఖాదియానీ సమాజం పెరిగిందని మేము ఇప్పటికీ ఈ చేదు ఫిర్యాదును భరించవలసి వస్తుంది. ఐక్య భారతదేశంలో ఖాదియానీలు పెరుగుతూనే ఉన్నారు. విభజన తర్వాత, ఈ సమూహం పాకిస్తాన్‌లో స్థిరపడటమే కాకుండా సంఖ్యలో కూడా పెరిగింది.

(అల్-మునీర్ లియాల్పూర్ 22 / ఫిబ్రవరి 1956)

అహ్మదీయత్ శత్రువుల వైఫల్యాలు మరియు మసీహ్ మౌఊద్ (అలైహిస్సలాం) విజయాలు అల్లాహ్ ఉనికి ఉందని మరియు ఆయన తన గ్రంథంలో "నేను మరియు నా దూతలు ఖచ్చితంగా విజయం సాధిస్తారు" అని వ్రాసారని ప్రకటిస్తున్నాయి. (మసీహ్ మౌఊద్ ( అలైహిస్సలాం) పవిత్ర ఖురాన్ వాగ్దానాన్ని నెరవేర్చాడు

మసీహ్ మౌఊద్ (అలైహిస్సలాం) తన కవితలలో ఈ విషయాన్ని ఇలా వివరించాడు:

నీవు శత్రువులందరినీ గోతిలో పడేశావు.
నా ప్రజలు కష్టాల ముందు ఓడిపోయారు.
వారి నిప్పురవ్వలు దుష్టుల మీద పడ్డాయి.
వారు మా ఇళ్లలో వారి కోసం విలపించారు.
వారు మమ్మల్ని ఎత్తైన టవర్లుగా మార్చారు.
వారు చనిపోయే చోట, మీరు వారిని చంపారు.
మా లక్ష్యాన్ని వారు ఆపలేకపోయారు.
కాబట్టి శత్రువులను ఓడించిన ఆయనకు మహిమ కలుగుగాకా!

పవిత్ర ఆత్మలైన మానవులకు వారి ప్రభువుతో సంబంధాన్ని స్థాపించే ఉద్దేశ్యంతో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ ఖాదియాని ( అలైహిస్సలాం) ను పంపాడు. అందువలన, జమాఅత్ అహ్మదీయ 212 కంటే ఎక్కువ దేశాలలో స్థాపించబడింది మరియు అక్కడ అహ్మదీ ముస్లింలు అనే దృఢ విశ్వాసం ఉన్న వ్యక్తులు ఉన్నారు మరియు వారికి వారి ప్రభువుతో లోతైన సంబంధం ఉంది మరియు దీనికి రుజువు ఏమిటంటే ప్రార్థనలు వినే దేవుడు వారి ప్రార్థనలను అంగీకరిస్తాడు. ఆయన వారికి దర్శనాలు మరియు నిజమైన కలలను ఇస్తాడు. ఆయన వారికి మద్దతు ఇస్తాడు మరియు సహాయం చేస్తాడు. మరోవైపు, ప్రత్యర్థులు, వారు మౌల్వీలు లేదా ముల్లాలు, పరిచయస్తులు లేదా ప్రభుత్వాలు అయినా, గత 136 సంవత్సరాలుగా ఓటమి తర్వాత ఓటమిని చూస్తున్నారు. వారి వైఫల్యం మరియు నిష్క్రియాత్మకత అనేది మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ ఖాదియాని (అలైహిస్సలాం) మరియు అతని వారసులను వ్యతిరేకత ఉన్నప్పటికీ వారి లక్ష్యాలలో విజయవంతం చేసిన సర్వశక్తిమంతుడైన దేవుడు ఉన్నాడని ఒక ప్రకటన. మరియు ఒక సందర్భంలో, హజ్రత్ మసీహ్ మౌఊద్ ( అలైహిస్సలాం) ఈ ప్రకటన చేశారు మరియు ఇది హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ నస్రా అల్లాహ్ నస్రన్ అజీజా, చేసిన ప్రకటన.

ఇలా తెలిపారు:

"ఒక స్వర్గపు ఆత్మ నాలో మాట్లాడుతోంది. ఇది నా మాటలు, వచనములు మరియు అక్షరాలకు ప్రాణం పోస్తుంది మరియు ఆకాశంలో ఒక ఉత్సాహం తలెత్తింది, ఇది ఈ దుమ్ము ముద్దను ఒక తోలుబొమ్మలా నిలబెట్టింది. పశ్చాత్తాపం యొక్క తలుపు మూసివేయబడని ప్రతి వ్యక్తి త్వరలోనే నేను నా వైపు నుండి లేదని చూస్తాడు. సత్యవంతుడిని గుర్తించలేని ఆ కళ్ళు చూస్తున్నాయా? ఈ స్వర్గపు పిలుపును అనుభవించని అతను జీవించి ఉన్నాడా?"

ముగింపుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి మంచి స్వభావం గల వ్యక్తికి వాగ్దత్త మసీహ్ (అలైహిస్సలాం) ను విశ్వసించే సామర్థ్యాన్ని మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో తన నిజమైన సంబంధాన్ని ఏర్పరచుకునే సామర్థ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించబడింది. ఆమీన్.

ఓ ముసల్మానులారా! మీకు వారి ఆగమనంను గూర్చి తెలిసిన వెంటనే మీరు అతని బైఅత్ చేయండి. అందుకె ఒకవేళ మీరు మంచు పర్వతాలను మీ మోకాళ్ళతో దాటి వెళ్లవలసి వచ్చినను వెళ్ళుము. ఎందుకనగా అతడు దేవుని ఖలీఫా మరియు మహ్దీగా అవతరించును.

(24వ పేజీ తరువాత)ఈ వాస్తవాన్ని తెల్పుచూ హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు హజ్రత్ ముహమ్మద్ (స) తో ఉన్న ప్రేమ కేవలం వ్రాత పూర్వకమైనది, ప్రదర్శించుట వరకే పరిమితమైన ప్రేమ కాదు, వారి (అ) సంభాషణలు, ఆచరణ, కదలికలు, నిశ్చల స్థితిలోను ఆ ప్రేమ సజీవమైనదిగా, బలమైనదిగా, మనకు దర్శనమిచ్చును. ఒకసారి వారు ఏకాంతములో ఉన్న సమయంలో హజ్రత్ ముహమ్మద్ (స) ఆస్థానంలో హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి పద్య పంక్తిని పదే పదే పఠిస్తుండిరి. అంతేగాక వెను వెంటనే వారి కన్నులలో నుండి కన్నీరు ధారలు కారుచుండెను,"

(తారీకే అహ్మదియ్యత్ సంపుటి2, పుట 577-578)

ప్రియ పాఠకులారా! ఇచట ఒక నిమిషం నిలబడి ఆలోచించండి. ఒకరి మిత్రుడు లేదా బంధువు మరణించినచో ఆ బాధను సమయం అనే ఔషధం నెమ్మది నెమ్మదిగా మాయం చేస్తుంది. కాని ఈ అభిమానిని ఒక్కసారి చూడండి, తమ ప్రియుడు పరమపదించి 1300సం॥ లైనను, వారి మరణపు స్మరణ గుర్తుకు రాగానే ఆ ఉద్వేకములో ఒక తూఫాన్ అల వచ్చినట్లు వారిలో ఉద్వేగం నిండుతుంది. అంతేగాక ఒక అనుచరుడు 1400సం॥ పూర్వం వ్రాసిన ఒక పంక్తిని నేటికి పఠించుచూ ఈ పంక్తి నా నోటి నుండి వచ్చినచో ఎంత బాగుండునో! అని ఆవేదనతో రోధించడం జరుగుతుంది. వాస్తవ మేమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం కోసం మరణించుటకు కూడ వెనుకడాని తత్వం వారిది.

పాఠకులారా! ప్రేమాభిమానపు అర్ధమును పదాలలోకి తీసుకరాలేము, వర్ణించలేము. ఇది ఎంత సున్నితమైన అంశమనగా, దానిని అర్ధం చేయించలేము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి.

నా ఈ విరహ వేదనను, విరహ వేదనను అనుభవించు వారె అర్ధం చేసుకొందురు. నా ప్రపంచమును వారు తెలుసుకొందురు. ప్రేమను ఎవరు అంచన వేయలేరు.

హుజూర్ (అ)గారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పై గల అభిమానమును, ప్రేమను ఎవరు అంచన వెయలేరు, హజ్రత్ మున్ని జఫర్ అహ్మద్ కపుర్తల గారి ప్రత్యక్ష సాక్ష్యమేమనగా, ఒకసారి అనుకోకుండా హుజూర్ (అ) గారికి విపరీతమైన తలనొప్పి వచ్చెను ఫలితముగా వారి చేతులు, కాళ్ళు మంచువలే చల్లగా మారిపోయెను, నేను తలపై చేయి వేసీ చూడగా వారి నరాలు బలహీనతగా కనిపించెను, అప్పుడు హుజూర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఇస్లాం పై చేయబడిన ఆరోపణలలో నీకు గుర్తున్నా ఏదైన ఆరోపణను తెలుపుము. ఆ ఆరోపణకు సమాధానం వ్రాసినచో నాలో ఉత్సాహం పెరుగును, ఆ ఉత్సాహం వలన నా శరీరం సాధారణ స్థాయికి చేరుకొనునని వారు (అ) తెల్పిరి. అందుకు నేను హుజూర్ నాకు ఈ సమయంలో ఏ ఆరోపణ కూడ గుర్తుకు రావటం లేదని సమాధానం ఇచ్చాను. ఆ తదుపరి వారి (అ) ఒకవేళ నీకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పొగుడ్తూ వ్రాసిన పద్యాలలో ఏదైన పద్యము గుర్తున్నచో చదివి వినిపించమని అడిగిరి. అందుకు నేను బరాహీనే అహ్మదియ్యలో గల " ఏ ఖుదా, ఏ చారయే ఆజర్‌మా" పద్యమును మధుర స్వరంతో చదివి వినిపించగా, వారు (అ) పడుకొని ఆ పద్యమును ఆలకించ సాగిరి. కొంత సమయంలోనే వారి (అ) శరీరంలో ఉష్ణోగ్రత హెచ్చించడం ప్రారంభమయ్యెను. ఇంతలోనే నాకు ఒక ఆరోపణ గుర్తుకొచ్చినది. నేను ఆ ఆరోపణను వినిపించగానే హుజూర్ (అ) ఉద్రేకముతో లేచి కూర్చొనిరి. ఉపన్యాస రూపంలో వారు (అ) ఆ ఆరోపణలను ఖండిస్తూ సమాధానం నిచ్చిరి. ఆ ఉపన్యాసం వినుటకు అనేకులు వారి వద్దకు చేరిరి. ఇలా హుజూర్ (అ) గారి తల నొప్పి మాయమయ్యేను.

( అస్ హాబే అహ్మద్, సంపుటి 4, పుట 95-96)

అదే విధముగా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇట్లు తెల్పిరి:

" ఒకసారి మోహర్రము మాసములో హుజూర్ (అ) గారు తమ తోటలో మంచంపై విశ్రాంతి తీసుకొనుచూ, మా సోదరి ముబారకా బేగం, మా సోదరుడు కీ॥శే॥ ముబారక్ అహ్మద్ వారివురు మా అందరిలో చిన్నవారైనందున మోహర్రము కథను వినిపించెదను రండి అని, హుజూర్ (అ) గారు వారిద్దరిని తమ వద్దకు పిలుచుకొనిరి. వారు సమీపంనకు చేరగానే హుజూర్ (అ) గారు ఎంతో విషాదకరముగా హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) గారి అమర గాథను వినిపించిరి. వారు (అ) ఆ గాథను వినిపిస్తూ, కన్నీరు మున్నీరైనారు. ఆ విషాధ కథనాన్ని వినిపించిన తరువాత హుజూర్ (అ) ఎంతో బాధతో

"ఆ దుష్ట యజీద్‌లు మన మహా ప్రవక్త (స) మనువడిపై ఈ విధముగా దౌర్జన్యము చేసిరి. కాని అల్లాహ్ తాలా ఆ దుర్మార్గులను అతి తొందరలో శిక్షించును"

అని శపించిరి. ఆ సమయంలో వారు చాలా ఆవేదనకు లోనైనారు. తమ ప్రియతమ నాయకుడి సహృదయుడి వీరమరణ గాథ వారి(అ) మదిలో అశాంతిని నెలకొల్పెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గల అభిమానం వలనే వారి (అ)కి ఇంతగా బాధ కల్గినది.

(జల్సా సాలానా ఉపన్యాసము రబ్వా 1960, హజ్రత్ సయ్యిదా నవాబ్ ముబారకా బేగం)

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.

*(హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)*

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః-

అనగాః- ఓ రసూలుల్లాహ్ః- నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది. (ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, సృష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై వారు జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్ది సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః-

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూసాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కోసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశించితిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమ, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి.

(ఆయినా కమాలితే ఇస్లాం, 546)

పాఠకులారా!. ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్-ఎ-అరబీ (స) తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజుర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేథస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శుభములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః-

" అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్‌హక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసూఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనామగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే.

మరల ఇట్లనిరిః-

"నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను - ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విద్యను అభ్యసించాను."

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః-

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైపోయారు. ప్రపంచము నాగూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలువి విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్ఛమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః-**

ప్రియ పాఠకులారా! ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయాన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్ తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః-

"ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దానికర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్ధరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పోతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు "హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు. (బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లఖ్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సంIIలో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బదామల్, లేదా బహుశా లాలా మలామల్‌ను కలిసిరి, వీరిరువురి పేర్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను బాల్యం నుండి చూసినారు కావున వారి వ్యవహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా,

"నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు" (సీరతుల్ మహ్ది భాగం 3, పుట 19)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదూర్ అనే బిరుదును పొందిన క్రీ॥శ॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిని విశ్వసించకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషిర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరిః- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవాలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానమిచ్చిరిః-

"నేను ప్రత్యేకించి నాన్న గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట అనినను వారి (అ) ముఖం ఎరుపుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వెళ్లిపోయె వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరొకరిలో చూడలేదు. ఇలా మిర్జా సల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్చరించేవారు"

(సీరాత్-ఎ- తయ్యబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరిః- "నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్పూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునదేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు ధారలుగా కారక పోవడంను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేథస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పొయినది."

పాఠకులారా! హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజికి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదీయ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వీ ఇమామొద్దిన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సల్లల్లాహు (అ) రచనలలో ఒకటైన ఆయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరి.ః-

"నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది."

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి ధారలు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుండునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రీకరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

"అవిశ్వాసుడు, మోసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు.

సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు."

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామొద్దిన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్దీ నని కూడ వాగ్దనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమాధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,"

"ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేకపోవచ్చును." (హయాతె ఖుదూసి పుట 16-18)

ప్రియ పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్పూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని కోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజూర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టె వాడినని సమాధాన మిచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకూడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

పాఠకులారా! ఆచార్యుల వారు ఇక్కడ దురసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

పాఠకులారా! హజ్రత్ ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధాన మివ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసెను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

"మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,"

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధాన మిచ్చిరి.

గౌరవనీయులైన పాఠకులారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

"రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచావలి లాహోర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరొద్దిన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి."

(సీరతుల్ మహ్దీ, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 05 - 12 MAR 2026, Issue No 10-11.

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రియ పాఠకులారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామారుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.ః-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును." (చష్మా-ఎ-మారుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టిన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తెల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.ః-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి.

సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ పాద్రీలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ అంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్‌ఖుహు ఖుర్‌ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్‌ఖుహు హుబ్బు ముహమ్మదిన్ వ ఇత్తబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను"

(సీరతుల్ మహ్దీ, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్‌పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సుముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి. (సీరతే తయ్యబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి. (సీరతే తయ్యబా, పుట 110)

గౌరవ నీయులైనా పాఠకులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడిని ఆదర్శముగా తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమును గడిపిరి. అంతేగాకా తమ అనుచర వర్గమును కూడ వారి (స) అడుగుజాడలోనే నడువ వలెనని ఆదేశించిరి. ప్రత్యేకించి పురుషుల నుద్దేశించి వారు (అ) ఇలా హితోపదేశం చేసిరి.

"పురుషులు తమ స్త్రీలకు గృహ పనులలో సహాయమును అందించవలెను. ఇది కూడ ఒక సత్కార్యమె. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ స్త్రీలకు ఇంటి పనులలో సహాయము అందించేవారు. " ( సీరతుల్ మహ్దీ, సంపుటి5, పుట318)

వారి అనుచరులలో ఒకరు మిర్జా దీన్ ముహమ్మద్ గారు ఇలా తెల్పిరి: హుజూర్ (అ) గారు నన్ను ఫజర్ నమాజ్ కోసం మేల్కొల్పుటకై తమ చేతి వ్రేళ్లను నీటిలో ముంచి ఆ నీటి బిందువులను నా ముఖంపై చల్లేవారు. ఒకరోజు నేను హుజూర్ మీరు నన్ను పిలిచినచో నేను మేల్కొంటాను కదా? అని విన్నవించగా,

" మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధానాన్నే అనుసరించేవారు"

అని ఆ సత్య దాసుడు సమాధాన మిచ్చిరి.

(సీరతుల్ మహ్దీ సంపుటి3, పుట 20)

సంఘటనలన్నియు ప్రజల మధ్యనే జరిగినవి కాని, మానవుని అసలైన రూపం అతని ఏకాంత సమయంలో బహిర్గత మవుతుందని కొందరు భావిస్తుంటారు. ఏకాంతములో ఎలాంటి నాటకములు ప్రదర్శించలేరు, (21వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz